


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 152

శనివారం | 21 మార్చి 2026 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ పరాభవ నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత రుతువు, చైత్ర మాసం శుక్ల పక్షం, తదియ రా.2.16, అశ్విని రా.2.58 వర్జ్యం రా.11.09 నుంచి 12.41 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.08 నుంచి 7.43 వరకు

## భక్తుల విశ్వాసం నమ్మకానికి

# భరోసా

● తిరుమలలోనే ప్రసాదాల కల్తీని గుర్తించే అత్యాధునిక స్టేట్ ఫుడ్ ల్యాబ్ సిద్ధం! ● దేశంలోని పుణ్యక్షేత్రాల్లో ఏర్పాటు కావడం ఇదే తొలిసారి ● నేడు సీఎం చంద్రబాబుచే ప్రారంభం ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి



2 లో

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో సిద్ధమైన స్టేట్ ఫుడ్ ల్యాబరేటరీని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ప్రారంభించనున్నారు. శ్రీవారి లడ్డూ, అన్న ప్రసాదాల్లో నాణ్యత, స్వచ్ఛత, నెయ్యి, నూనె, పాలు, ఇతర ముడిసరకుల్లో సూక్ష్మ స్థాయిలో కల్తీ జరిగినా పసిగట్టే పరీక్షలు ఈ అత్యాధునిక ల్యాబ్ లో జరుగుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు.

## అకాల వర్షాలతో

# తీవ్ర పంట నష్టం

● కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష ● అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్న సీఎం ● 12 జిల్లాల్లో మొక్కజొన్న, వరి, మినపకు నష్టం ● 9 జిల్లాల్లో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, బత్తాయి, నిమ్మ పంటలకు నష్టం

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు ఎంత మేర నష్టపోయామనే అంశం గురించి సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గాలివానలు, వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతన్నలను ఆదుకునేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సహా జిల్లా కలెక్టర్లమను ఆదేశించారు. కోట్లలో నష్టం: అకాల వర్షాలతో పంట నష్టంపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.





3 లో

## గ్యాస్ కోసం భయాందోళన

# అవసరం లేదు



2 లో

● గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పట్టకుండా చర్యలు ● వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యతల ప్రకారం సరఫరా ● ఏజెన్సీల పెండింగ్ సరఫరాలు, అనుమానిత లావాదేవీలపై నిఘా ● ఆయిల్ కంపెనీల్లో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయి ● 6 నుంచి 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నాం ● ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

రాష్ట్రంలో ఎక్కడా గృహ అవసరాలకు సంబంధించిన వంట గ్యాస్ కొరత లేదని, ప్రజల్లో అపోహలు, భయాందోళనలు కలిగించే వారిపై అప్రమత్తంగా ఉండాలని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలకు సూచించారు.



# రెండు రోజుల్లో పంట నష్టంపై

## పూర్తి నివేదిక సమర్పించండి

● ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
● అకాల వర్షాలు, గ్యాస్ సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష ● జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
● ఇప్పటివరకు పంట నష్టాన్ని రూ.63 కోట్లుగా లెక్కించిన అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో రాష్ట్రంలో సంభవించిన పంట నష్టంపై రెండు రోజుల్లో పూర్తి స్థాయి అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీనిపై శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా లెక్కగట్టారు. అలాగే 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో ఉద్యాన పంటలపైనా వర్షాలు ప్రభావం చూపాయన్నారు. అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినగా... నష్టం విలువ రూ.23 కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు వేసిన అంచనాల ప్రకారం అన్ని పంటలకు కలిపి మొత్తం నష్టం రూ.63 కోట్లుగా అధికారులు లెక్క తేల్చారు. మరోవైపు ఎల్పీజీ సరఫరాపైనా సీఎం సమీక్షించారు. ఇరాన్ -- ఇజ్రాయిల్, అమెరికా మధ్య మరి కొన్నాళ్లు యుద్ధం కొనసాగితే... ఎల్పీజీ గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేలా రాష్ట్రంలో సమర్ధవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. ఎక్కడా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వకుండా చూడాలన్నారు. గ్రామీణ - గిరిజన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, అన్న క్యాంటీన్లు, అంగన్వాడీలకు గ్యాస్ డెలివరీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇండక్షన్ స్టవ్లు, పీఎన్జీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్కు లోటు రానివ్వకుండా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

## ఏబీఎన్ పూర్ణ మృతి జర్నలిజానికి తీరని లోటు

### మంత్రి కొలుసు పార్థసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతిని ధిజర్నలిస్టు అనే పదానికి పరిపూర్ణమైన అర్థానికి నిలువెత్తు నిదర్శనం ఏబీఎన్ ఛానల్ ఏపీ బ్యూరో రిపోర్టర్ కేశంనేని పూర్ణ చంద్రరావు అని మంత్రి సారథి పేర్కొన్నారు. ఆయన అనారోగ్య సమస్యలతో ఆకస్మికంగా మృతి చెందడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. అంకితభావం, సమాజం పట్ల ఎనలేని గౌరవం, బాధ్యత, సమస్యలపై అధ్యయం చేసే విధానం చూస్తే జర్నలిజం అంటే ఆయనకు ఎంత ప్రత్యేక అభిమానమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగుదేశంపార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా రిపోర్టింగ్ చేసే పూర్ణచంద్రరావు....తాను పనిచేసే ఛానల్ పేరునే ఇంటిపేరుగా పిలిపించుకునేంతలా సమాజంలో కీర్తిప్రతిష్టలు గడించారు. ఏబీఎన్ పూర్ణ అంటే యావత్ రాష్ట్రం మొత్తం ఒక ప్రత్యేక గౌరవం. ఇలాంటి మంచి జర్నలిస్టును కోల్పోవడం రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ తీరని లోటు. మంచి, చెడులను నిర్మొహమాటంగా చెప్పే తత్వం ఉన్న మంచి జర్నలిస్టు ఇకలేరు అనే వార్త వినడం బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...ఆయన మృతికి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు, జర్నలిస్టు మిత్రులందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు.

## భక్తుల విశ్వాసం..నమ్మకానికి భరోసా

●తిరుమలలోనే ప్రసాదాల కల్తీని గుర్తించే అత్యాధునిక స్టేట్ ఫుడ్ ల్యాబ్ సిద్ధం!
● దేశంలోని పుణ్యక్షేత్రాల్లో ఏర్పాటు కావడం ఇదే తొలిసారి
●నేడు సీఎం చంద్రబాబుచే ప్రారంభం
● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో సిద్దమైన స్టేట్ ఫుడ్ ల్యాబరేటరీని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ప్రారంభించనున్నారు. శ్రీవారి లడ్డూ, అన్న ప్రసాదాల్లో నాణ్యత, స్వచ్ఛత, నెయ్యి, నూనె, పాలు, ఇతర ముడిసరకుల్లో సూక్ష్మ స్థాయిలో కల్తీ జరిగినా పసిగట్టే పరీక్షలు ఈ అత్యాధునిక ల్యాబ్ లో జరుగుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు. పుణ్య క్షేత్రాల్లో ఈ తరహా ఫుడ్ లేబరేటరీ ఏర్పాటు కావడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. నూనె, పాలు, నెయ్యిలో ఫెస్టిసైడ్స్, ప్రిజర్వేటివ్స్ వంటి అవశేషాలను కూడా ఈ ల్యాబ్ లో గుర్తిస్తారని తెలిపారు. కెమికల్ ఎనాలిసిస్, మైక్రోబయాలజీ ఎనాలిసిస్ పరీక్షలకు అనుగుణంగా పరికరాలు/యంత్రాలను ల్యాబ్ లో సమకూర్చామని పేర్కొన్నారు.

**మంత్రి సత్యకుమార్ చొరవతో కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి..!**

మంత్రి సత్యకుమార్ సమక్షంలో అక్టోబర్ 8, 2024న ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ)తో న్యూఢిల్లీలో రాష్ట్ర అధికారులు చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి తిరుమలలో 12వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రత్యేకంగా ఫుడ్ ల్యాబరేటరీ ఏర్పాటైంది. పలు పుణ్యక్షేత్రాల్లో ల్యాబ్స్ ఏర్పాటుపై ఎఫ్ఎస్ఎస్ఏఐతో సదరు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చర్చలు జరిగినా కార్యాచరణ మాత్రం తిరుమలతోనే సాధ్యమైంది.కిందటేడాది జూన్ 1 నుంచి ప్రారంభమైన ల్యాబ్ ఏర్పాటు పనులు ఇటీవలే పూర్తయ్యాయి. రాష్ట్రంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ల భాగస్వామ్యంతో తితిదే సహకారంతో ఈ ల్యాబరేటరీ ఏర్పాటుకు ఒడిఒడిగా అడుగులుపడ్డాయి. గతంలో చోటుచేసుకున్న కల్తీ ఘటనలు దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా తిరుమలలో ల్యాబ్ కు సుమారు రూ.25 కోట్ల వరకు వ్యయమవుతోశీది. టీటీడీ స్థలానివ్వగా.. కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చింది ఇందులో సుమారు రూ.10 కోట్లతో అత్యాధునిక పరికరాలను ల్యాబ్ లో సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు. ల్యాబ్ కూ ట్రాన్స్ఫార్మర్, జనరేటర్ సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. త్వరలో రూ.3 కోట్లతో ఫ్రాన్స్ నుంచి ఈ-నోస్, ఈ-టంగ్ యంత్రాలు రాబోతున్నాయని తెలిపారు. ఇవి వాసన, రుచి లో తేడాలను గుర్తిస్థాయన్నారు. చిన్న పెద్దా కలిపి 50 పరికరాలు/యంత్రాలు ఉన్నాయి. ఆహార పదార్థాల్లో సేకరించిన ఒక్కో నమూనాను పదుల సంఖ్యలో పరీక్షించే సామర్థ్యం ల్యాబ్ కు ఉంది. ముడి సరుకులు, ఇతర నమూనాల విషయాల్లోనూ ఇలాగే పరీక్షలు జరుగుతాయి. గరిష్టంగా ఒక నమూనా ద్వారా 50 రకాల పరీక్షలు చేయడానికి వీలుశీది. కొత్తగా ఏర్పాటైన ల్యాబ్లో ప్రసాదాలు, వాటికి వినియోగించే ముడిసరకుల్లో పురుగు మందుల అవశేషాలు, భారలోహాలు, క్రిమికీటకాలు వంటి వాటి గురించి నమూనాలు పరీక్షించడం ద్వారా తెలుసుకుంటారు. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, జీడిపప్పు, క్రిస్మిస్, బాదంపప్పు, శనగలు, చక్కెర, యాలకులు, పసుపు కారం వంటి నమూనాలను ఈ ల్యాబ్లో పరీక్షిస్తారు. జలప్రసాదాల నమూనాలను సైతం ఇక్కడ పరీక్షిస్తారు. నెయ్యి, నూనెలో ఉండాల్సిన కొవ్వుల శాతం, వెజిటబుల్ ఆయిల్, జంతువుల కొవ్వు వంటివాటిని సులువుగా గుర్తిస్తారు లడ్డూల్లో ఎనర్జీ లెవల్స్, వాడిన నెయ్యిని, ఆహారంలో బ్యాక్టీరియా ఉందా? లేదా? కూడా ఈ ల్యాబ్లో పరీక్షిస్తారు. ఇప్పటివరకు...తిరుమలలో 1981లో వాటర్ క్వాలిటీ టెస్టింగ్ ల్యాబరేటరీ ఏర్పడింది. 1988లో దీనిని ఉన్నతీకరించి, ఆహార పదార్థాల నమూనాలు పరీక్షించడం ప్రారంభించారు. 2018లో దీనికి ఎన్బీఎల్ అక్రిడిటేషన్ లభించింది.

# చిరస్థాయిగా నిలిచేలా.. అభివృద్ధి

### కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం/ హరిశ్చంద్ర పురం, మార్చి 20: ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచేలా శాశ్వత పనుల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కోటబొమ్మలి మండలం హరిశ్చంద్ర పురం రైల్వే స్టేషన్ వద్ద విశాఖ గుణుపూర్ ఫాస్ట్ పాసింజర్ ప్రయోగాత్మక రైల్ హాల్టును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలసి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ హరిశ్చంద్ర పురం రైల్వే స్టేషన్ లో రైల్ నిలుపుదల వలన ఈ ప్రాంత ప్రజలకు మరింత ప్రయాణ సౌకర్యం కల్పించడమైనదన్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం రైల్వే స్టేషన్ అనుసంధాన రోడ్లను విశాలంగా అభివృద్ధి చేసి, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో రైల్వే కనెక్టివిటీ, రైల్వే హాల్ట్ లు ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. రాజకీయాల అతీతంగా ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. ఇంజంపాడు గ్రామ రహదారులు అభివృద్ధి తో పాటు గరీబుల గడ్డ వద్ద వంతెన నిర్మాణం చేపట్టి తీర ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం తీరేలా చిరకాల వాంఛను నెరవేర్చినట్లు గుర్తు చేశారు. కోటబొమ్మాలి రైల్వే స్టేషన్లో ప్రశాంతి ఎక్స్ప్రెస్ ట్రైన్ నిలుపుదలకు కృషిచేయాలని కేంద్ర మంత్రిని కోరారు. గంగరాం నుండి కోటబొమ్మాలి వరకు వెళ్ళే రోడ్డు, నందిగామ మండలం రౌతు పురం రోడ్డు అభివృద్ధికి రైల్వే అధికారులు సహకరించేటట్లు చూడాలని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహర ను కోరారు. అదేవిధంగా టెక్కలి పట్టణంలోని పాత జాతీయ రహదారి రైల్వే గేటు వద్ద ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చే విధంగా డబుల్ రైల్వే గేటుగా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. హరిశ్చంద్ర పురం రైల్వే హాల్ట్ కల్పించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహర, సీనియర్ డివిజన్ ఇంజనీర్ ఏ.కె. మహారనా, సీనియర్ సెక్యూరిటీ కమిషనర్ ఎ.పి.దూభే, ఆర్డీఓ ఎమ్ .కృష్ణ మూర్తి, కోటబొమ్మాలి పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, కళింగ వైశ్య కాపరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రజలు గ్యాస్ కోసం భయాందోళన చెందాల్సిన అవసరం లేదు

● గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పట్టకుండా చర్యలు
● వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యతల ప్రకారం సరఫరా
● ఏజెన్సీల పెండింగ్ సరఫరాలు, అనుమానిత లావాదేవీలపై నిఘా ● ఆయిల్ కంపెనీల్లో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయి ● 6 నుంచి 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నాం
● ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో ఎక్కడా గృహ అవసరాలకు సంబంధించిన వంట గ్యాస్ కొరత లేదని, ప్రజల్లో అపోహలు, భయాందోళనలు కలిగించే వారిపై అప్రమత్తంగా ఉండాలని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలకు సూచించారు. శుక్రవారం కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గ్యాస్ సరఫరా వాస్తవ పరిస్థితిని అంచనావేస్తున్నామని రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను మూడు ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హెచ్పీసీఎల్ వంటి ప్రధాన ఆయిల్ కంపెనీలు సప్లై చేస్తున్నాయన్నారు. ప్రజల్లో నెలకొన్న అనవసర అపోహలు, భయాలను పారదోలేలా అధికారులు పని చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో కొందరు కావాలని గ్యాస్ సరఫరా విషయంలో ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా మాట్లాడుతున్నారు. దీనివల్ల ప్రజలు ఆందోళనకు గురై ఎక్కువ బుకింగ్స్ జరుపుతున్నారన్నారు. గత వారం రోజుల్లో ఇలాంటి అపోహల వల్లనే అధికంగా బుకింగ్స్ జరిగాయన్నారు. సెప్టెంబర్ 14 న 5.04 లక్షల బుకింగ్స్ ఉండగా, ప్రస్తుతం అవి 2.96 లక్షలకు తగ్గాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని, ముఖ్యంగా గృహ అవసరాలకు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సాఫీగా గ్యాస్ సరఫరా చేస్తున్నామన్నారు. వాణిజ్య అవసరాలకు కూడా ప్రస్తుతానికి పెద్ద ఇబ్బందులేవీ లేవని, ఆస్పత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, అత్యవసర సర్వీసులకు మొదటి ప్రాధాన్యం ఇస్తూ వాణిజ్య అవసరాల గ్యాస్ ను సరఫరా చేస్తున్నామన్నారు. క్రమంగా గ్యాస్ సరఫరా మరింత మెరుగయ్యేలా ప్రణాళికాబద్ధంగా సమష్టిగా పనిచేస్తున్నామన్నారు.యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న గ్యాస్ పరిస్థితులను చూస్తూ రాష్ట్రంలో గ్యాస్ ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సమీక్షలు జరపడమేకాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా వెతుకుతుందన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యం చెందవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ నెల 9 న ఎసెన్షియల్ కమర్షియల్ యాక్ట్ ను కేంద్రం ప్రకటించిన దగ్గర నుండి రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త పడుతుందన్నారు. పౌర సరఫరాలు శాఖ ఆధ్వర్యంలో అన్ని వివరాలు తెప్పించుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో గతం లో రోజుకు 1 లక్ష 80 వేల వరకు, రద్దీ సమయాల్లో ఎక్కువగా దాదాపు 1,96,000 వరకు గ్యాస్ బుకింగ్స్ జరిగాయన్నారు. 21 న మనకి రావాల్సిన నౌక 25 న రాబోతుంది అని కేంద్రం తెలియపరచిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల నుండి పైప్డ్ నేచురల్ గ్యాస్ (గ్రాచీ+) కి మారేలా కొత్త పాలసీని సోమవారం సాయంత్రానికి సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.. హోటల్స్ తో, రెస్టారెంట్ ప్రతినిధులతో త్వరలో సమావేశం పెడుతున్నామన్నారు. ముందుగా పాఠశాలల్లోని హాస్టల్స్, హాస్పిటల్స్ లో గ్యాస్ అందిస్తున్నామన్నారు. దాని తరువాత తదితర రంగాలకు వాటి ప్రాధాన్యత ఆధారంగా ఇవ్వబోతున్నామన్నారు. ఆన్లైన్ ద్వారానే బుకింగ్స్ చేసుకోవాలి అని ఓటీపీ ద్వారా 100 శాతం గ్యాస్ అందేలా చేస్తున్నామన్నారు. ఓటీపీ వస్తేనే బుక్ అయినట్లు గా నిర్ధారణ చెందుతుందన్నారు.బ్లాక్ మార్కెట్ పై మీడియా లో వచ్చిన కథనాల ప్రకారం ఉక్కుపాదం మోపుతామన్నారు. రాష్ట్రం లో డొమెస్టిక్ వినియోగదారులకు అందరికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మీరు అపోహలు నమ్మి ఎక్కువ బుకింగ్స్ చేస్తే మిగతా వారికి ఇబ్బంది ఎదురవుతుందన్నారు. గ్యాస్ ఏజెన్సీస్ అన్నిటికి విజ్ఞప్తి చేస్తున్నాం, ప్రతి ఒక్కర లిస్ట్ మా దగ్గర వున్నాయి, ఎక్కడైనా గ్యాస్ పక్కదారిపడితే చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని హెచ్చరిస్తున్నామన్నారు. ఇప్పటికే అలాంటి చర్యలకు పాల్పడిన 6 నుంచి 9 ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం కిరోసిన్ కూడా అందించమని ప్రకటించిందని, త్వరలోనే కిరోసిన్ సరఫరా చేస్తామన్నారు. ఏపీ ని గతంలోనే కిరోసిన్ రహితం గా చేసామని,కానీ పరిస్థితుల దృష్ట్యా వాడకం మళ్ళీ మొదలు పెట్టాలని, ముందుగా ఏజెన్సీస్ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాల్లో ఇవ్వబోతున్నామన్నారు. జిల్లా స్థాయిలోనూ జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని గ్యాస్ సరఫరా వాస్తవ పరిస్థితిని అందిస్తున్నారన్నారు.

# డిజిటల్ డోర్స్‌తో ప్రజలకు సేవలు




● ఇంటి వద్దకే సేవలు
● అమరావతి బాటలోనే పట్టణాలు, మున్సిపాల్టీల్లో సేవలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిఆంధ్రప్రదేశ్లో పట్టణ పాలనను పూర్తిగా డిజిటల్ దిశగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "డిజిటల్ డోర్స్" కార్యక్రమం కీలక దశకు చేరుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రజలకు అందే మునిసిపల్ సేవలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, పారదర్శకత, వేగం, సమర్థతను పెంచడమే ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో ఈ వ్యవస్థను దశలవారీగా అమలు చేస్తూ, భవిష్యత్తులో పూర్తిస్థాయి డిజిటల్ పట్టణ పాలనను నెలకొల్పే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది."డిజిటల్ డోర్స్" ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రస్తుతం 40–50కి పైగా కీలక సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ ట్యాక్స్ చెల్లింపులు, ట్రేడ్ లైసెన్సుల జారీ, బిల్డింగ్ ప్లాన్ అనుమతులు, జనన-మరణ ధృవపత్రాలు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజ్ సమస్యలు, చెత్త సేకరణ వంటి పౌర సేవలు ఒకే పోర్టల్‌లో లభిస్తున్నాయి. భవిష్యత్తులో సేవల సంఖ్యను 100కు పైగా పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ మాడ్యూల్‌ను రూపొందించారు. ప్రతి ఫిర్యాదుకు యూనిక్ ట్రాకింగ్ నెంబర్ ఇవ్వడం ద్వారా పౌరులు తమ సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలు కల్పించారు. నిర్ణీత కాలవ్యవధిలో సమస్యలు పరిష్కరించకపోతే సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ధారించే విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు.

మొబైల్ యాప్‌తో సేవలు ఇంటి వద్దకే :సేవలను మరింత సులభతరం చేసేందుకు మొబైల్ యాప్ అభివృద్ధి దశలో ఉంది. ఈ యాప్ ద్వారా పన్నుల చెల్లింపులు, సర్టిఫికెట్ల డౌన్‌లోడ్, ఫిర్యాదుల నమోదు, సేవల అప్లికేషన్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. పట్టణ యువతతో పాటు ఉద్యోగులు, వ్యాపార వర్గాలు ఈ యాప్‌ను విస్తృతంగా వినియోగించుకునే అవకాశం ఉంది. డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ల ద్వారా ప్రతి మునిసిపాలిటీలో సేవల అమలు స్థితిని ఉన్నతాధికారులు రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తున్నారు. ఏ సేవలోనైనా ఆలస్యం లేదా లోపం కనిపిస్తే వెంటనే గుర్తించి సరిచేసేలా సిస్టమ్‌ను రూపొందించారు. దీని ద్వారా బాధ్యతాయుత పాలనకు మార్గం సుగమమవుతోంది.

డేటా అనలిటిక్స్‌తో ముందస్తు ప్రణాళిక : డేటా అనలిటిక్స్ సాయంతో పన్నుల వసూళ్ల అంచనా, పట్టణ అవసరాల విశ్లేషణ, ఫిర్యాదుల నమూనాల గుర్తింపు వంటి అంశాలను ముందుగానే అంచనా వేయగలుగుతున్నారు. దీని ద్వారా పట్టణ ప్రణాళిక మరింత శాస్త్రీయంగా మారి, నిర్ణయాలు వేగంగా తీసుకునే అవకాశం ఏర్పడుతోంది.


అవినీతి నియంత్రణ – మధ్యవర్తుల పాత్ర తగ్గింపు:సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకురావడం వల్ల మానవ జోక్యం తగ్గి, మధ్యవర్తుల వ్యవస్థ దాదాపు అంతరించిపోతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో అవినీతి అవకాశాలు తగ్గడంతో పాటు సేవల ప్రాసెసింగ్ వేగవంతమవుతోంది. అమరావతిలో అమలు చేస్తున్న డిజిటల్ అర్బన్ గవర్నెన్స్ మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ మోడల్‌కు ఇప్పటికే జాతీయ స్థాయిలో గుర్తింపు లభించగా, ఇతర రాష్ట్రాలు కూడా దీనిపై ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

సిబ్బందికి శిక్షణ -- వ్యవస్థ బలోపేతం : మునిసిపల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, డిజిటల్ సేవల నిర్వహణలో నైపుణ్యాలను పెంచుతున్నారు. టెక్నాలజీ వినియోగంపై అవగాహన పెంచుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. మొత్తంగా "డిజిటల్ డోర్స్" కార్యక్రమం ద్వారా పట్టణ పాలనలో నూతన దశ ప్రారంభమవుతుండగా, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

## షోకాజ్ నోటీసుకి ఎంపీ పుట్టా మహేష్..సమాధానం

### టీడీపీ అధిష్టానం చర్యలపై ఉత్కంఠ..!

అమరావతి : తెలుగుదేశం పార్టీ అధిష్టానం జారీ చేసిన షోకాజ్ నోటీసుపై లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చాడు ఏలూరు లోక్సభ సభ్యులు పుట్టా మహేష్ కుమార్.. అయితే, ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. డ్రగ్స్ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని టీడీపీ అధిష్టానం ఐదు రోజుల గడువుతో నోటీసు జారీ చేసింది. గడువు ముగియడంతో, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ నిన్న రాత్రి తన సమాధానాన్ని సమర్పించినట్లు సమాచారం.కాగా, షోకాజ్ నోటీసులో ఉన్న అంశాలను గోప్యంగా ఉంచినట్టు తెలుస్తోంది. అయితే, తన వివరణలో తాను ఎలాంటి డ్రగ్స్ తీసుకోలేదని పుట్టా మహేష్ పేర్కొన్నట్టు సమాచారం. ముందుగా నెగెటివ్ వచ్చిన పరీక్ష ఫలితం, తరువాత పాజిటివ్గా ఎలా మారిందని ఆయన ప్రశ్నించినట్లు తెలుస్తోంది.



అలాగే, ఈ వ్యవహారంలో తనను అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని, తెలంగాణ రాజకీయాలకు సంబంధించి తనను బలిపశువుగా మార్చారని కూడా వివరణలో పేర్కొన్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం పుట్టా మహేష్ ఇచ్చిన వివరణను టీడీపీ అధిష్టానం పరిశీలిస్తోంది. పూర్తిస్థాయిలో విశ్లేషించిన అనంతరం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ పరిణామం పార్టీ వర్గాల్లోనే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది.




### గోదావరిలో విద్యార్థుల

## గల్లంతుపై సీఎం చంద్రబాబు ఆరా

### ఘటనపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిపోలవరం జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం రేవు వద్ద గోదావరిలో విద్యార్థుల గల్లంతుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. ఘటనపై అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. స్నానం చేసేందుకు ఏడుగురు విద్యార్థులు గోదావరిలోకి దిగారని, వారిలో ఐదుగురు గల్లంతయ్యారని అధికారులు వివరించారు. గల్లంతైన వారిలో అభిరామ్, శ్రీకర్, నవదీప్ అనే విద్యార్థులు ముగ్గురు మృతి చెందారని, మిగిలి ఇద్దరు విద్యార్థులైన సతీష్ కుమార్, తేజ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీపక్, హర్ష ప్రాణాలతో బయటపడ్డారని వివరించారు. విద్యార్థులంతా అమరావతిలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీకి చెందిన వారని తెలిపారు. ఆచూకీ లభ్యం కాని ఇద్దరు విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు.

### వైఎస్ కుటుంబ ఆస్తుల

## వివాదం మళ్లీ ముదురుతోంది

● జగన్ మోసం చేశారు. ● నేను చెప్పినవన్నీ నిజాలే
● విజయలక్ష్మి సంచలన వ్యాఖ్యలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం మరోసారి రాజకీయ, కుటుంబ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆయన సతీమణి వైఎస్ విజయలక్ష్మి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. దేవుడి సాక్షిగా తాను చెప్పిన ప్రతీ మాట నిజమని విజయలక్ష్మి స్పష్టం చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకు ఉన్న అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులేనని, వాటి పంపకం ఇప్పటివరకు అధికారికంగా జరగలేదని ఆమె తెలిపారు. కుటుంబ ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, అదే ఆయన ఆదేశమని వెల్లడించారు. కుటుంబ సభ్యుల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ)లో వైఎస్ షర్మిలకు కేటాయించిన ఆస్తులు న్యాయబద్ధంగా ఆమె వాటాగా వస్తాయని విజయలక్ష్మి పేర్కొన్నారు. అదే నేపథ్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రూపొందించినట్లు తెలిపారు. సరస్వతి సిమెంట్స్‌లోని వాటా, యెలహంక ప్రాంత భూములు, ఇతర పెట్టుబడులు కూడా షర్మిలకు చెందాల్సినవేనని ఆమె అభిప్రాయపడ్డారు. జగన్ ఇచ్చినట్లు చెప్పబడుతున్న నగదు, షర్మిల వాటాకు సంబంధించిన డివిడెండ్ మాత్రమేనని విజయలక్ష్మి స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో తన మనుమలు-మనుమరాళ్లకు న్యాయం జరగలేదని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే, తన కుమారుడు జగన్ ఎప్పటికైనా న్యాయం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్య ఆస్తులపై విభేదాలు బహిర్గతమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విజయలక్ష్మి వ్యాఖ్యలు ఆ వివాదానికి మరింత ఊతమిచ్చేలా మారాయి. కుటుంబ ఆస్తులపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేసిన విజయలక్ష్మి, "గోబెల్స్ ప్రచారం"ను నమ్మవద్దని ప్రజలను కోరారు. దేవుడే చివరకు న్యాయం చేస్తాడని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని మళ్లీ మళ్లీ ప్రస్తావించవద్దని మీడియాను వేడుకుంటూ, కుటుంబ గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మొత్తంగా, విజయలక్ష్మి వ్యాఖ్యలతో వైఎస్ఆర్ కుటుంబ ఆస్తుల వివాదం మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో ఈ వ్యవహారం రాజకీయంగా ఎలా మారుతుందో చూడాల్సి ఉంది.


### సహనం, ప్రేమ, దయ, సోదరభావం, పరోపకారం

## సంతోషంల కలయికే రంజాన్

### శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ ఎండి ఫరూక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సహనం, ప్రేమ, దయ, సోదరభావం, పరోపకారం, సంతోషం ల కలయికే రంజాన్ అని ఈ సుగుణాలన్నీ ప్రజలకు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ ప్రజలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం, నెలవంక అగుపించడంతో శనివారం దేశవ్యాప్తంగా రంజాన్ నిర్వహించుకుంటున్న సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి ఫరూక్ అమరావతిలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముస్లింల పవిత్ర గ్రంథం అయిన 'ఖురాన్' ఆవిర్భవించిన నెల రంజాన్ అని,ఈ నెలలో ఉపవాసాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నెలవంక కనిపించడంతో ప్రారంభమయ్యే రంజాన్ మాసం మళ్లీ నెలవంక వచ్చిన తర్వాతే ముగుస్తుందన్నారు.అల్లా ప్రజలందరి జీవితంలో ఆనందం నింపాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకుంటూ,జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్నీ అధిగమించే శక్తిని అల్లా ప్రసాదించాలని, సమానత్వాన్ని, సోదరభావాన్ని పెంపొందించి మానవత్వాన్ని మూర్తిభవింపచేయాలని ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలను మంత్రి ఫరూక్ తెలియజేశారు.






# అకాల వర్షాలతో తీవ్ర పంట నష్టం

● కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష ● అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్న సీఎం

● 12 జిల్లాల్లో మొక్కజొన్న, వరి, మినపకు నష్టం ● 9 జిల్లాల్లో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, బత్తాయి, నిమ్మ పంటలకు నష్టం



అమరావతి : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు ఎంత మేర నష్టపోయామనే అంశం గురించి సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గాలివానలు, వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతన్నలను ఆదుకునేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు సహా జిల్లా కలెక్టర్లమను ఆదేశించారు.

కోట్లలో నష్టం: అకాల వర్షాలతో పంట నష్టంపై జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్ష చేసారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు.వీటి విలువ రూ. 40 కోట్లుగా తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్టు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ. 23 కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు వేసిన అంచనాల ప్రకారం అన్ని పంటలకు కలిపి మొత్తం నష్టం రూ.63 కోట్లుగా అధికారులు లెక్క తేల్చారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను సోమవారంకల్లా సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఉద్యాన పంటలకు నష్టం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంగళ, బుధవారాల్లో కురిసిన వడగండ్ల వర్షానికి గాలి తోడవడంతో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అనంతపురం జిల్లాలో 63 ఎకరాల్లో, శ్రీసత్యసాయి జిల్లాలో 405 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పలుచోట్ల అరటి నేలకొరిగింది. శ్రీసత్యసాయి జిల్లాలో 245 ఎకరాల్లో మామిడి పిందె రాలింది. చీనీ 75 ఎకరాలు, అరటి 94, మునగ 32 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు అధికారుల ప్రాథమికంగా అంచనా వేశారు.వేల ఎకరాల్లో పంట నష్టం: నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలో కురిసిన వడగండ్ల వాన రైతులను నిలువునా ముంచింది. వరి, పత్తి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో కురిసిన ఆకాల వర్షానికి సుమారు 2300 ఎకరాల్లో వరి, 350 ఎకరాల్లో పత్తి పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పంట చేతికి వచ్చే సమయానికి ఆకాల వర్షం రావడంతో పూర్తిగా నష్టపోయామని అన్నదాతలు కంటతడి పెట్టుకున్నారు. ప్రభుత్వమే తమకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల చేరుకున్న సీఎం

● సీఎం చంద్రబాబు తిరుమలలో కు ఘన స్వాగతం

● నేటి ఉదయం శ్రీవారిని దర్శించుకొనున్న సీఎం కుటుంబ సభ్యులు



తిరుమల, సూర్యప్రతినిధి :రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈఓ రవి చంద్ర, ఎమ్మెల్యే పిలివర్త నాని, ఎంపీ ప్రసాద్ రావు తదితరులు ఆయనకు ఆత్మీయ స్వాగతం అందించారు.శుక్రవారం రాత్రి తిరుమలలోనే బస చేసిన ముఖ్యమంత్రి, మనుమడు నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా శనివారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ)లో శ్రీవారిని దర్శించుకోనున్నారు.అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసం ఒక్కరోజు ఖర్చయ్యే రూ.44 లక్షలను ముఖ్యమంత్రి కుటుంబం విరాళంగా అందించనుంది. ఇప్పటివరకు 12 సార్లు శ్రీవేంకటేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు విరాళం అందించినట్లు సమాచారం.కాంప్లెక్సులో స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించనున్న ముఖ్యమంత్రి కుటుంబం, అనంతరం భక్తులతో ముచ్చటించనుంది.శనివారం ఉదయం 10 గంటలకు తిరుమలలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ను సందర్శించనున్న ముఖ్యమంత్రి, అనంతరం స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ మరియు ఎఫ్ఎస్ఎస్ఏఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల విశ్లేషణా ల్యాబ్ను ప్రారంభించనున్నారు.

# తిరుపతికి సీఎం చంద్రబాబు రాక

తిరుమలలో సేవా కార్యక్రమాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి చేరుకున్నారు. ఆయనకు విమానాశ్రయంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా ఇన్ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈఓ ఎం. రవిచంద్ర, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎంపీ డి. ప్రసాదరావు తదితరులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఈ రాత్రి తిరుమలలోనే బస చేయనున్నారు. మనుమడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా రేపు ఉదయం కుటుంబ సమేతంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కాంప్లెక్స్లో భక్తులకు అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఒక్కరోజు అన్నప్రసాదానికి అయ్యే సుమారు రూ.44 లక్షలను చంద్రబాబు కుటుంబం విరాళంగా అందించనుంది. ఇప్పటికే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాద ట్రస్టుకు ఆయన 12 సార్లు విరాళాలు అందించారు.అన్నప్రసాద వితరణలో ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా భక్తులకు వడ్డించనున్నారు. అనంతరం భక్తులతో మాట్లాడనున్నారు. ఇదిలా ఉండగా, రేపు ఉదయం 10 గంటలకు తిరుమలలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ను సీఎం సందర్శించనున్నారు. అనంతరం స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, ఎఫ్ఎస్-ఎస్ఏఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల విశ్లేషణా ప్రయోగశాలను ప్రారంభించనున్నారు.

వర్షపు నీటి ప్రవాహాల

# నిర్వహణ సమర్థవంతంగా జరగాలి

● అమరావతి పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

● నిర్ణత కాల వ్యవధిలో అధికారుల నివాసాల నిర్మాణాలు పూర్తి

కమిషనర్ కె.కన్నబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు శుక్రవారం అమరావతిలో పలు ప్రాజెక్టులను పర్యవేక్షించారు. కొండవీటి వాగు, అనుబంధ కాల్వలు, కృష్ణాయపాలెం రిజర్వాయర్ తదితర ప్రాంతాలను ఇంజినీర్-ఇన్-చీఫ్ ఆర్.గోపాలకృష్ణారెడ్డి, ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఇటీవల కురిసిన ఆకస్మిక వర్షం కారణంగా ఏర్పడిన నీటి ప్రవాహాలను కమిషనర్ పరిశీలించారు. ఆయా నిర్మాణ పనులు జరిగే ప్రాంతాలలో, వర్షపు నీటి ప్రవాహాల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని కమిషనర్ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా నీరు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన అడ్డుకట్టలను, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమరావతిలోని 3 రిజర్వాయర్ల పనులు, గ్రావిటీ కెనాల్ వెళ్లే ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్ గారు సూచించారు. వర్షపు నీటి నిల్వల కారణంగా వాహనాల రాకపోకలకు, సమీప గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధానిలో నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా వర్షం నీరు ప్రవహించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో రాజధాని పనులు వేగంగా జరుగుతున్నాయని.. రాజధానిలోని రహదారులు, రాజధానికి భూములిచ్చిన రైతుల ప్లాట్లు ఉన్న జోన్లలో మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికాయుతంగా పని చేస్తున్నామన్నారు.

# ఏపీ, తెలంగాణ రూట్లలో నడిచే పలు ప్యాసింజర్ రైళ్లు రద్దు..!

పలు మరమ్మతు పనుల కారణంగా ఎంఎంటీఎస్ రైళ్లను కూడా రద్దు చేసిన రైల్వే.



అమరావతిః ఏపీ, తెలంగాణ ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే అలర్ట్ ఇచ్చింది. పలు మరమ్మత్తు పనులతో పాటు ఇతర కార్యక్రమాల కారణంగా... పలు ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసింది. మార్చి 20,21 తేదీల్లో ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని ప్రకటించింది.

పలు రైళ్లు రద్దు

ప్యాసింజర్ రైళ్లు రద్దు - వివరాలు

ట్రైన్ నెంబర్ 67759 - సికింద్రాబాద్ - చిత్తాపూర్.
ట్రైన్ నెంబర్ 67760 చిత్తాపూర్ - సికింద్రాబాద్.
ట్రైన్ నెంబర్ 67765 కాజీపేట - డోర్నకల్.
ట్రైన్ నెంబర్ 67767 డోర్నకల్ - విజయవాడ.
ట్రైన్ నెంబర్ 67768 విజయవాడ - డోర్నకల్.
ట్రైన్ నెంబర్ 67766 డోర్నకల్ - కాజీపేట.
ట్రైన్ నెంబర్ 67769 విజయవాడ - గుంటూరు.
ట్రైన్ నెంబర్ 67770 గుంటూరు - విజయవాడ.
ట్రైన్ నెంబర్ 67761 సికింద్రాబాద్ - వరంగల్.
ట్రైన్ నెంబర్ 67762 వరంగల్ - సికింద్రాబాద్.

ఎంఎంటిఎస్ రైళ్లు రద్దు :

మరోవైపు హైదరాబాద్ నగర పరిధిలో నడిచే పలు ఎంఎంటిఎస్ రైళ్లు కూడా రద్దు అయ్యాయి. మరమ్మత్తు పనుల కారణంగా... ఇవాళ, రేపు పలు రూట్లలో నడిచే ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే మరో ప్రకటన ద్వారా పేర్కొంది. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరింది.

రద్దు చేసిన ట్రైన్స్ - తేదీలు....

47191 లింగంపల్లి - ఫలక్ నుమా : 20.03.2026.
47170 ఫలక్ నుమా - లింగంపల్లి : 20.03.2026.
47207 ఫలక్ నుమా - తెల్లాపూర్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47159 తెల్లాపూర్ - ఉందానగర్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47187 లింగంపల్లి - ఫలక్ నుమా : 20.03.2026.
47166 ఫలక్ నుమా - లింగంపల్లి 20.03.2026.
47192 లింగంపల్లి - ఫలక్ నుమా : 20.03.2026 నుంచి 21.03.2026.
47167 ఫలక్ నుమా - లింగంపల్లి : 20.03.2026 నుంచి 21.03.2026.
47220 ఫలక్ నుమా - లింగంపల్లి : 20.03.2026 నుంచి 21.03.2026.
47228 మేడ్చల్ - సికింద్రాబాద్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47229 సికింద్రాబాద్ - మేడ్చల్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47237 మేడ్చల్ - సికింద్రాబాద్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47238 సికింద్రాబాద్ - మేడ్చల్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47242 మేడ్చల్ - సికింద్రాబాద్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47245 సికింద్రాబాద్ - మేడ్చల్ : 20.03.2026 నుంచి 21.03.2026.
47235 ఘటకేసర్ - సనత్నగర్ :20.03.2026 నుంచి 21.03.2026.
47236 సనత్నగర్ - ఘట్ కేసర్ : 20.03.2026 నుంచి 21.03.2026.

# శ్రీశైలం ఆలయంలో భద్రతా వైఫల్యం



శ్రీశైలం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో భద్రతా వైఫల్యం వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. ఉగాది మహోత్సవాల సందర్భంగా గర్భగుడిలో శ్రీస్వామివారిని ఓ భక్తుడు సెల్ఫోన్లో వీడియో తీయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దేవాలయంలో మొబైల్ ఫోన్లు, వీడియో కెమెరాలకు అనుమతి లేకపోయినప్పటికీ, ఒక సామాన్య భక్తుడు వాటిని లోనికి తీసుకెళ్లడం భద్రతా లోపాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. వీడియో తీసిన వ్యక్తి కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తుడిగా గుర్తించినట్లు సమాచారం. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన దేవస్థానం అధికారులు, సంబంధిత భక్తుడిపై కేసు నమోదు చేసే యోచనలో ఉన్నారు. ఈ ఘటనపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నియమాలను ఉల్లంఘించడం పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు, శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. భ్రమరాంబ దేవి నిజరూప అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అశ్వవాహనంపై శ్రీస్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిదంపతుల ఆలయ ప్రదక్షిణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ రోజుతో శ్రీశైలం ఉగాది మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. మొత్తం మీద, ఒకవైపు వైభవంగా జరిగిన ఉత్సవాలు, మరోవైపు భద్రతా లోపం.. ఈ రెండు అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

# ఆస్తుల విషయంలో

## జగన్ అన్యాయం చేశాడు

● విజయమ్మ సంచలన ఆరోపణలు

● వైఎస్సార్ ఆస్తులు కుటుంబానివే... నలుగురు మనుమలకు సమానంగా పంచాలనేది ఆయన ఆదేశం"



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబంలో ఆస్తుల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. ఆయన సతీమణి వైఎస్ విజయమ్మ తాజాగా విడుదల చేసిన నోటరీ ప్రకటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ మరణం వరకు ఉన్న అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఇప్పటివరకు జరగలేదని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల విషయంలో తన మేనల్లుడు, మేనకోడలికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఎప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నానని తెలిపారు. వైఎస్సార్ ఆస్తులను నలుగురు మనుమలకు సమానంగా పంచాలనేది ఆయన ఉద్దేశమని, ఇది కుటుంబ సభ్యులందరికీ తెలిసిన విషయమని చెప్పారు.అలాగే వైఎస్ షర్మిలకు ఎంవోయూ ద్వారా రాసిన ఆస్తులన్నీ ఆమెకు న్యాయంగా చెందాల్సినవేనని విజయమ్మ పేర్కొన్నారు. ఇచ్చిన డబ్బులు కూడా ఆమె వాటాకు సంబంధించిన డివిడెండ్లేనని స్పష్టం చేశారు. సరస్వతి సిమెంట్తో పాటు ఎంవోయూలో లేని యెలహంక భూమి కూడా షర్మిలదేనని తెలిపారు.ఆస్తుల విషయంలో జరుగుతున్న ప్రచారంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన విజయమ్మ, అసత్యాలను ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. "నిజం దేవుడికి, నా కొడుకుకి కూడా తెలుసు" అని పేర్కొంటూ, దేవుని సాక్షిగా తాను చెప్పిన ప్రతీ మాట వాస్తవమని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించవద్దని కూడా వేడుకున్నారు.ఈ ప్రకటనతో వైఎస్సార్ కుటుంబ ఆస్తుల వివాదం మళ్లీ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# నాడు పాదయాత్రలో మాట

● నేడు జాబ్ క్యాలెండర్తో బాట ● వైసీపీ పాలనలో హిందూ మనోభావాలు దెబ్బతిన్నాయి ● మంత్రి కొలుసు పార్థసారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధివైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మతం అన్నా, పండుగ అన్నా కేవలం ఒక రాజకీయ ప్రకటన మాత్రమేనని గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తీవ్రంగా విమర్శించారు. సాక్షి పత్రికలో వారు ఇచ్చే ప్రకటనలు చూస్తుంటే, వారికి ప్రజల క్షేమం కంటే జగన్మోహన్ రెడ్డి క్షేమమే ముఖ్యమని స్పష్టమవుతోందని ఆయన మండిపడ్డారు.

శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లోకమంతా బాగుండాలని కోరుకోవడం హిందూ ధర్మం. కానీ, వైసీపీ నాయకులకు మాత్రం జగన్మోహన్ రెడ్డి బాగుంటే చాలు, ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత ఐదేళ్లలో హిందూ మనోభావాలు దెబ్బతిన్నట్లుగా ఎప్పుడూ జరగలేదని ఆయన గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోకి చెప్పులతో వెళ్లడం నుంచి మొదలుకొని, తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడకం వరకు వైసీపీ చేసిన పాపాలు ప్రపంచవ్యాప్త హిందువుల మనోభావాలను గాయపరిచాయి. ఇంటి పక్కనే ఆలయాలు ఉన్నా వెళ్లని జగన్ గారు, పండుగ వస్తే మాత్రం ఇంట్లోనే 'డ్రామా సెట్టింగ్లు' వేసి ఫోటోలకు పోజులిస్తారు. సంక్రాంతి, ఉగాది పండుగలను కేవలం ప్రచారం కోసం వాడుకుంటున్నారు తప్ప, సంప్రదాయం పట్ల గౌరవం లేదు. అబ్దుల్ కలాం వంటి మహనీయులే హిందూ ధర్మ నియమాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చి దర్శనం చేసుకుంటే, జగన్ మోహన్ రెడ్డికి ఆ నిబంధనలు పాటించే సంస్కారం ఎందుకు లేదని మంత్రి ప్రశ్నించారు.

అమ్మ ఒడి, విద్యా దీవెన అని పేర్లు చెప్పుకున్న వైసీపీ, చదువు పూర్తి చేసుకున్న లక్షలాది మంది ఇంజనీర్లకు, గ్రాడ్యుయేట్లకు ఒక్కటంటే ఒక్క ఉద్యోగ అవకాశం కల్పించలేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారు. వైసీపీ పాలనలో నిరుద్యోగంతో అల్లాడిన యువతకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే కొండంత అండగా నిలిచిందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత లోకేష్ నేతృత్వంలో నిరుద్యోగ నిర్మూలన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. కేవలం ఈ 20 నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో 6,28,347 ఉద్యోగాలు కల్పించాం. దేశంలో మరే రాష్ట్రం ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. ఇప్పటికే 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. తాజాగా మరో 10,060 ఉద్యోగాలతో కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. చిన్న పరిశ్రమల ద్వారా 2.5 లక్షల మందికి, జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1,46,620 మందికి, ఐటీ, పర్యాటక రంగాల్లో లక్షలాది మందికి ఉపాధి కల్పించాం. రాష్ట్ర యువతకు ఎలాంటి బెంగ అవసరం లేదు. మా లోకేష్ గారు ఇచ్చిన భరోసా ప్రకారం, ప్రతి ఏటా ఉగాది నాటికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం. కేవలం ప్రభుత్వ రంగమే కాకుండా, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చంద్రబాబు గారి ప్రభుత్వం పనిచేస్తోంది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వర్గానికి న్యాయం జరుగుతోందని, మాటల ప్రభుత్వం కాదు.. ఇది చేతల ప్రభుత్వం అని మంత్రి స్పష్టం చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు అండగా నిలవడంలో ప్రభుత్వం ముందుందని తెలిపారు. రంజాన్ సందర్భంగా మెజాన్ల కోసం కేవలం 24 గంటల్లోనే రూ. 45 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసిన ఘనత చంద్రబాబు గారి ప్రభుత్వానిదే. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లా దయతో అందరి జీవితాల్లో సంతోషం నిండాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేయడమే కాకుండా, నిర్వాసితులను గాలికొదిలేసిందని మండిపడ్డారు. పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం అత్యంత వేగంగా పరిహారం చెల్లిస్తోంది. ఇప్పటివరకు మూడు విడతల్లో 26,149 మందికి రూ. 1,943 కోట్లు చెల్లించాం. 2025 సంక్రాంతికి మొదటి విడతగా రూ. 800 కోట్లు, దీపావళికి రెండో విడతగా రూ. 916 కోట్లు, ఇప్పుడు మూడో విడతగా రూ. 226 కోట్లు విడుదల చేశాం. మీసాలు తిప్పి, తొడలు కొట్టినంత మాత్రాన పనులు అవ్వవు.. పని చేయాలంటే చిత్తశుద్ధి, సరైన కార్యాచరణ ఉండాలి" అని వైసీపీ నాయకులకు చురకలు అంటించారు. వైసీపీ హయాంలో టీచర్లు లేని పాఠశాలలు, ప్రొఫెసర్లు లేని యూనివర్సిటీలుగా మారిన విద్యా వ్యవస్థను తాము చక్కదిద్దుతున్నామని తెలిపారు. గత ఏడాది 16,000 మంది టీచర్లను భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేశాం. ప్రస్తుత జాబ్ క్యాలెండర్లో భాగంగా యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయబోతున్నాం. గత ఏడాది జాబ్ క్యాలెండర్ ఇచ్చాం, ఇప్పుడు ఇచ్చాం.. రాబోయే ఏడాది కూడా కచ్చితంగా ఇస్తాం. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ అనేది మా ప్రభుత్వ నిశ్చయం. వైసీపీకి అసలు పరిపాలన మీద అవగాహన లేదని ప్రజలు ముందే నమ్మారని, అందుకే వారిని సాగనంపారని మంత్రి విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని నిలువునా వంచించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఈరోజు సాక్షి పేపర్లో 'హిందూ ధర్మ పరిరక్షకుడు' అని పేజీల కొద్దీ అడ్వర్టైజ్మెంట్లు ఇచ్చుకోవడం హాస్యాస్పదమని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు దేవాలయాల మీద దాడులు చేయించి, ఇప్పుడు భక్తుడిగా నటిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన హెచ్చరించారు.

పులివెందులలో యజ్ఞంలో పాల్గొన్నప్పుడు జగన్ ప్రవర్తన ఆయన అహంకారానికి నిదర్శనం. పూజారి హవిషులు వేయమంటే అయిష్టంగా వేయడం, తీర్థం ఇస్తే కింద పోయడం, ప్రదక్షిణలు చేయమంటే వినకపోవడం ద్వారా ఆయన హిందూ సంప్రదాయాలను తుంగలో తొక్కారు. ప్రదక్షిణ అంటే అహంకారాన్ని వదిలేయడం, కానీ జగన్ తన అహంకారాన్ని దేవుడి ముందు కూడా వదులుకోలేదు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో సుమారు 300 దేవాలయాలపై దాడులు జరిగాయి. రామతీర్థంలో రాముడి విగ్రహానికి జరిగిన అపచారం, అంతర్వేదిలో వంద ఏళ్ల చరిత్ర కలిగిన రథం దహనం, బిట్రగుంట ఆలయంపై దాడి, అమ్మవారి గుడిలో వెండి సింహాల మాయం.. ఇవన్నీ మీ పాలనలో జరిగిన ఘోరాలు కావా? వీటి ఫోటోలు సాక్షిలో వేసే ధైర్యం ఉందా? ఇరవై కోట్ల తిరుమల లడ్డూల తయారీలో ఆవు నెయ్యికి బదులు కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన పాపం మీది కాదా? పిల్లిని చంపితే వంద గుళ్లు కట్టినా పాపం పోదు అంటారు, మరి ఇంతమంది భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన మీ పాపం ఎన్ని జన్మలెత్తినా పోదని విమర్శించారు. మీ అరాచక పాలనకు విసిగిపోయిన ప్రజలే మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. చేసిన తప్పును ఒప్పుకొని క్షమాపణ అడగాల్సింది పోయి, ఇంకా అబద్ధపు ప్రచారాలతో ఎదురుదాడి చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. హిందువులు ఎవరూ కూడా జగన్మోహన్ రెడ్డిని ధర్మ పరిరక్షకుడిగా నమ్మరు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని, భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సిబిఐ ఎంక్వైరీ సమయంలో తాను క్రిస్టియన్ అని అఫిడవిట్ ఇచ్చిన జగన్ రెడ్డి, ఇప్పుడు ఓట్ల కోసం హిందూ కార్డు వాడుకోవడం సిగ్గుచేటు. తిరుమల వెళ్ళినప్పుడు అన్యమతస్థులు ఇచ్చే డిక్లరేషన్పై ఏనాడైనా సంతకం పెట్టారా? ధర్మం మీద గౌరవం లేని వ్యక్తికి ధర్మ రక్షకుడనే బిరుదు ఎలా సరిపోతుంది? హిందూ ధర్మం ప్రకారం పవిత్ర కార్యాలకు దంపతులు కలిసి వెళ్లాలి. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ సతీసమేతంగానే వెళ్తారు. కానీ జగన్ రెడ్డి 2020 నుంచి 2023 వరకు టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి దంపతులు సాక్షిగా ఒంటరిగానే ఎందుకు వచ్చారు? భార్యతో కలిసి స్వామివారిని దర్శించుకునే సంస్కారం కూడా లేదా? ఇంటి చుట్టూ ఆలయాలు ఉన్నా, ఆరు కోట్లు ఖర్చు పెట్టి ఇంట్లోనే సెట్టింగులు వేసుకుంటే దేవుడు వస్తాడా? దేవుడిని ప్రతిష్టించడానికి ఒక క్రతువు ఉంటుంది, నియమాలు ఉంటాయి. తీర్థం ఇస్తే కింద పోసే వ్యక్తికి, ప్రసాదాన్ని కాగితంలో పెట్టి పక్కన పడేసే వ్యక్తికి దేవుడిపై భక్తి ఉందంటే నమ్మడానికి ప్రజలు పిచ్చివాళ్లు కాదు. గతంలో దేవాలయాల మీద దాడులు చేసినందుకే దేవుడు స్క్రిప్ట్ రాసి మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇప్పుడు కూడా తప్పు ఒప్పుకోకుండా ఎదురుదాడి చేస్తే, ఆ 11 కాస్తా 1 కి లేదా సున్నా (0) కి పడిపోవడం ఖాయం. అప్పట్లో విగ్రహాల మీద దాడి చేశారు, ఇప్పుడు దేవుడి ప్రసాదం (లడ్డూ) మీద, భక్తుల నమ్మకం మీద దాడి చేస్తున్నారు. హిందూ ప్రజలు క్షమాగుణం ఉన్నవారే, కానీ చేసిన తప్పును పద్ధతిగా ఒప్పుకుంటేనే క్షమిస్తారు. ఇలాంటి అబద్ధపు ప్రచారాలు కొనసాగిస్తే జగన్ రెడ్డి రాజకీయ పతనం అథఃపాతాళానికి చేరుతుందని హెచ్చరించారు.

# నేడు ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు

విశాఖపట్నం: పశ్చిమ బంగాళాఖాతం, సమీప ఉత్తరాంధ్ర సహా గంగాపరివాహక, బంగాల్, ఛత్తీస్గఢ్, ఒడిశా ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో కొనసాగుతుందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. దీని ప్రభావంతో 24 గంటల్లో ఉత్తరాంధ్రలోని చాలా ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశం ఉన్నట్లు సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమలో కొన్ని జిల్లాల్లో జల్లులు, కృష్ణా, గుంటూరు , బాపట్ల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉండగా 30 కి.మీ. నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి శ్రీనివాస్ సూచించారు. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజులు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు వెల్లడించారు.రైతులకు బాసటగా నిలుస్తాం: తిరుపతి జిల్లా చంద్రగిరి గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులు వరి, మామిడి పంటలు నష్టపోయారు. అకాల వర్షంతో రైతులు ఇబ్బంది పడ్డారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం సంబంధిత అధికారులు, రైతులు, నాయకులతో కలిసి పంటలను పరిశీలించారు. బందార్లపల్లి, రంగంపేట, కూచివారిపల్లి గ్రామాలలో అత్యధికంగా వరి పంట సుమారు డెబ్బై నుంచి ఎనభై ఎకరాల మేర నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుల నుంచి వివరాలు సేకరించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు రైతులకు బాసటగా నిలుస్తున్నాయన్నారు.దెబ్బతిన్న పంటపొలాలు: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో ఈదురు గాలులకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. భారీ గాలులు, వర్షాల కారణంగా జగ్గయ్యపేట మండలంలోని మొక్కజొన్న, వివరాలను తెలుసుకున్నారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

**`E' Procurement Notice**

**No.52/VMC/CDB/2025-26 Dt. 20-03-2026**

Roads, Drain, Culvert, Water supply. repairs, Maintenance Works, Summer Action plan Works (Total 88 works)-Est. Amount Rs.1429.40 Lakhs.

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

Sd/- for **Commissioner**






## సంస్కృతికి రక్షణ కవచం!

ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ తాజాగా ప్రవేశపెట్టిన నూతన మతమార్పిడి నిరోధక బిల్లు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం ప్రలోభాలు, భయం, బలవంతపు పద్ధతుల ద్వారా జరిగే మతమార్పిడులను అరికట్టడం, గిరిజన ప్రాంతాల్లో ఉన్న సాంప్రదాయక సంస్కృతిని కాపాడటం. ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మార్పిడుల వల్ల సామాజిక సమతుల్యత దెబ్బతింటోందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చట్టం ప్రకారం ఎవరైనా తమ మతాన్ని మార్చుకోవాలనుకుంటే ముందుగా జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలి, తద్వారా ఆ మార్పిడి స్వచ్ఛందంగా జరుగుతుందో లేదో అధికారులు నిర్ధారిస్తారు. నిబంధనలను ఉల్లంఘించే వారికి కఠినమైన జైలు శిక్షలు, భారీ జరిమా నాలు విధించేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. గతంలోనే ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ వంటి రాష్ట్రాలు ఇటువంటి కఠినమైన మతమార్పిడి నిరోధక చట్టాలను అమలులోకి తీసుకువచ్చాయి. ఆయా రాష్ట్రాల్లో ఈ చట్టాల అమలు వల్ల సామాజిక భద్రత పెరిగిందని, ముఖ్యంగా మహిళలు, వెనుకబడిన వర్గాల ప్రజలను మోసపూరిత వివాహాల పేరుతో మతం మార్చే ధోరణి తగ్గిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. బలవంతపు మార్పిడుల వల్ల తలెత్తే అశాంతిని తగ్గించడంలో, మత సామరస్యాన్ని కాపాడటంలో ఈ చట్టాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఈ బిల్లును మరింత పటిష్టంగా రూపొందించింది. ఇది కేవలం మత స్వేచ్ఛను అడ్డుకో వడం కాదని, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను దుర్వినియోగం కాకుండా చూడటమే దీని లక్ష్యమని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ కొత్త చట్టం వల్ల గిరిజన తెగల ప్రత్యేక ఆచారాలు, వారి వారసత్వ సంపద రక్షించబడతాయి. మతమార్పిడి జరిగినప్పుడు తరచుగా ఆస్తి హక్కులు, స్థానిక రిజర్వేషన్ల విషయంలో తలెత్తే వివాదాలకు ఈ చట్టం ద్వారా ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. విదేశీ నిధుల అండతో జరిగే వ్యవస్థీకృత మార్పిడులను అడ్డుకోవడం ద్వారా దేశ భద్రతకు కూడా ఇది మేలు చేస్తుందని భావిస్తున్నారు. ఈ సంస్కరణలు సమాజంలోని బలహీన వర్గాలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి, తప్పుడు మార్గాల్లో ప్రజలను తప్పుదోవ పట్టించే శక్తు లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పోలీసు వ్యవస్థకు అధికారాన్ని ఇస్తాయి. మొత్తం మీద ఈ బిల్లు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు, ప్రజల మధ్య నమ్మ కాన్ని పెంచే దిశగా ఒక అడుగుగా కనిపిస్తోంది. ఛత్తీస్‌గఢ్ నూతన మతమార్పిడి నిరోధక బిల్లు అమలులోకి ావడం వల్ల గిరిజన ప్రాంతాల్లోని సామాజిక ముఖచిత్రం గణనీయంగా మారే అవకాశం ఉంది. ఈ బిల్లు కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా, ఆదివాసీల ప్రత్యేక అస్తిత్వాన్ని, వారి పూర్వీకు ల నుండి వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడే ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. గతంలో మతమార్పిడి జరిగినప్పుడు గిరిజన తెగల మధ్య అంతర్గత కలహాలు పెరగడం, సామాజిక బహిష్కరణలు వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నూతన నిబంధనల వల్ల అటువంటి అశాంతి తగ్గుతుందని, ప్రతి ఒక్కరూ తమ మూ లాలను గౌరవించుకునే వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. జిల్లా కలెక్టర్లకు మరియు పోలీసు యంత్రాంగానికి ఈ విషయంలో స్పష్టమైన అధికారాలు ఇవ్వడం ద్వారా, ఎక్కడైనా బలవంతపు మార్పిడులు జరుగుతున్నట్లు ఫిర్యాదు వస్తే తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేసే వీలు కలుగు తుంది. ఈ చట్టం వల్ల లభించే మరో ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు రిజర్వేషన్ల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చు. మతం మారిన తర్వాత కూడా పాత సామాజిక హోదాను వాడుకుంటూ లబ్ధి పొందుతున్న వారిపై నియంత్రణ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల నిజమైన అర్హులైన గిరిజనులకు దక్కాల్సిన ఫలాలు సక్రమంగా అందుతాయి. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి చట్టాలు వచ్చినప్పుడు ప్రారంభంలో కొంత వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, కాలక్రమేణా అవి సామాజిక భద్రతను పటిష్టం చేశాయని గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా విదేశీ సంస్థల నుండి వచ్చే నిధులను మతమార్పిడి కోసం వాడటంపై నిఘా పెరగడం వల్ల దేశ అంతర్గత భద్రతకు ముప్పు తగ్గుతుంది. పారదర్శకమైన నిబంధనలు ఉండటం వల్ల అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించే మధ్యవర్తుల ఆగడాలకు అడ్డు కట్ట పడుతుంది. ఛత్తీస్‌గఢ్ నూతన మతమార్పిడి నిరోధక బిల్లులో పొందుపరిచిన శిక్షా స్మృతి మరియు నిబంధనలు ఇతర రాష్ట్రాల కంటే అత్యంత కఠినంగా ఉన్నాయి. ముఖ్యంగా మైనర్లు, మహిళలు, షెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందిన వ్యక్తులను బలవంతంగా మతం మార్చాలని చూస్తే అపరాధులకు కనీసం రెండు సంవత్సరాల నుండి గరిష్టంగా పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. దీనికి తోడు భారీగా జరి మానాలు కూడా విధించడం ద్వారా అక్రమ మార్పిడులకు పాల్పడే సంస్థలకు లేదా వ్యక్తులకు గట్టి హెచ్చరిక పంపినట్లయింది. ఒకేసారి పెద్ద ఎత్తున సమూహ మతమార్పిడులు చేసే వారిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది, అటువంటి సందర్భాల్లో శిక్షల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ కఠిన చర్యల వల్ల మారుమూల గ్రామాల్లో సామాన్యులను భయపెట్టి లేదా ఆశ చూపి మతం మార్చే శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుంది. ఈ బిల్లులోని మరో కీలక అంశం ఏమిటంటే బాధితులకు లభించే ఆర్థిక ఊరట. మతమార్పిడి వల్ల నష్టపోయిన లేదా మోసపోయిన బాధితులకు నిందితుల నుండి పరిహారం ఇప్పించే నిబంధనలు కూడా ఇందులో ఉన్నాయి. కోర్టులు నిందితులకు శిక్ష విధించడమే కాకుండా, బాధితులకు గరిష్టంగా ఐదు లక్షల రూపాయల వరకు పరిహారం చెల్లించాలని ఆదేశించే అధికారం కలిగి ఉన్నాయి. ఇది కేవలం శిక్షిం చడమే కాకుండా బాధితులకు పునరావాసం కల్పించడంలో కూడా సహాయప డుతుంది. చట్టం పట్ల ప్రజల్లో నమ్మకం పెరగడానికి ఇటువంటి పారదర్శకమైన నిబంధనలు ఎంతో అవసరం, ఇవి సామాజిక న్యాయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ చట్టాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిఘా విభాగాలను మరియు జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనుంది. మతమా ర్పిడి కోసం విదేశాల నుండి అందుతున్న నిధుల మూలాలను వెలికితీయడానికి కేంద్ర దర్యాప్తు సంస్థల సహకారం కూడా తీసుకోబడుతుంది. దీనివల్ల దేశ వ్యతిరేక శక్తులు మతాన్ని అడ్డం పెట్టుకుని చేసే కుట్రలను ముందే పసిగట్టవచ్చు. ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజల మధ్య సమన్వయం పెరిగినప్పుడు మాత్రమే ఇటువంటి చట్టాలు ఆశించిన ఫలితాలను ఇస్తాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయం భవిష్యత్తులో రాష్ట్రంలో శాంతిని, సంస్కృతిని కాపాడటంలో ఒక మైలురా యిగా నిలిచిపోతుంది. ఈ బిల్లు అమలు తీరులో పారదర్శకతను పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన నిఘా వ్యవస్థను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయనుంది. మత మార్పిడికి పాల్పడే ముందు ఇచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడానికి ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుంది, వీరు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సదరు వ్యక్తిపై ఎలాంటి ఒత్తిడి లేదని నిర్ధారించుకున్న తర్వాతే అనుమతి ఇస్తారు. ఒకవేళ ఎవరైనా తప్పుడు సమాచారంతో లేదా బలవంతంగా మార్పిడికి పాల్పడినట్లు తేలితే వారిపై నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. దీనివల్ల చట్టాన్ని అతిక్రమించే వారికి బెయిల్ రావడం కష్టమవుతుంది, తద్వారా నేరస్థుల్లో భయం పెరుగుతుంది. గతంలో ఉన్న లొసుగులను వాడుకుని తప్పించుకునే అవకాశం లేకుండా ఈ నూతన చట్టం ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తుంది. సామాజిక కోణంలో చూస్తే ఈ బిల్లు గిరిజన తెగల మధ్య ఉన్న ఐక్యతను తిరిగి పునరుద్ధరించడానికి దోహదపడుతుంది. మత మార్పిడి జరిగిన కుటుంబాల్లో తరచుగా తలెత్తే ఆస్తి తగాదాలు, వారసత్వ వివాదాలను పరిష్కరించడానికి ఈ చట్టం ఒక స్పష్టమైన మార్గదర్శిగా నిలుస్తుంది. గిరిజన ఆచారాల ప్రకారం జరిగే వివాహాలు, పండుగలు, సాంప్రదాయక ఉత్సవాల్లో ఇతర మతాల జోక్యం లేకుండా చూడటం ద్వారా వారి సంస్కృతిని సజీవంగా ఉంచవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని అమాయక ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోబడుతుంది. దీనివల్ల ప్రజలు తమ హక్కులను తెలుసుకోవడమే కాకుండా, ప్రలోభాలకు లొంగకుండా ఉండే ధైర్యాన్ని పొందుతారు. మొత్తం మీద, ఈ బిల్లు రాష్ట్రంలోని శాంతిభద్రతలను పటిష్టం చేయడమే కాకుండా, మత సామరస్యాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచుతుంది. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత మతపరమైన ఘర్షణలు తగ్గుముఖం పట్టాయని నివేదికలు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో కూడా ఇదే విధమైన సానుకూల మార్పు వస్తుందని మేధావులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఈ చట్టం ద్వారా వచ్చే ఫలితాలను బట్టి అవసరమైతే మరిన్ని సవరణలు చేసి, వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సంప్రదాయాలను గౌరవిస్తూనే, ఆధునిక చట్టాల ద్వారా సామాజిక రక్షణ కల్పించడం ఈ బిల్లు యొక్క అసలైన విజయం.

# ప్రపంచ ఆందోళనల మధ్య ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండాలి?



- భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల గ్లోబల్ మార్కెట్లకు కుదుపు
- భారత్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది
- ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలతో అభివృద్ధి పథంలో చైనా
- సంస్కరణల అమలే ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు దోహదం
- ఇందుకు చైనాలో తీసుకున్న చర్యల వేగవంతమే మనకు ప్రామాణికం కావాలి

తేజస్విని
హైదరాబాద్

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు భయాందోళనల్లో ఉన్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల గ్లోబల్ మార్కెట్లు కుదుపులకు లోనవుతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మనం ఆర్థికంగా సన్నద్ధం కావాలి. దీనికోసం కొన్ని కఠినమైన, సాహసోపేతమైన సంస్కరణలు చేపట్టడం అత్యవసరం.


**డెంగ్ జియావోపింగ్ సిద్ధాంతం – చైనా సాధించిన ప్రగతి**

చైనా మాజీ నాయకుడు డెంగ్ జియావోపింగ్ చెప్పిన ఒక ప్రసిద్ధ వాక్యం ఇక్కడ ప్రధానంగా గుర్తు చేసుకోవాలి. "పిల్లి నల్లగా ఉందా, తెల్లగా ఉందా అనేది ముఖ్యం కాదు, అది ఎలుకను పడుతుందా లేదా అనేది మాత్రమే ముఖ్యం". ఒక నాయకుడు ఫలితాల మీద దృష్టి పెట్టాలి తప్ప పాత సిద్ధాంతాల చుట్టూ తిరగకూడదని ఆయన నమ్మారు. ఈ ఆచరణాత్మక ఆలోచనా విధానంతో ఆయన చైనాలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. కమ్యూనిస్ట్ దేశం అయినప్పటికీ వాణిజ్యం కోసం పెట్టుబడిదారీ విధానాలను ఆహ్వానించి చైనాను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తుల్లో ఒకటిగా నిలబెట్టారు. ఈ సంస్కరణల వల్ల అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి, పారిశ్రామిక అభివృద్ధి అత్యంత వేగవంతం అయింది.



1991భారత సంస్కరణలు – ఆ తర్వాత స్తబ్దత

భారతదేశం విషయానికి వస్తే 1991లో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు, అప్పటి ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ లు దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కేవలం ఆ విధానాలనే పాటిస్తూ వస్తున్నాయి తప్ప పరిస్థితులకు తగ్గట్లుగా పెద్దగా చెప్పుకోదగ్గ కొత్త సంస్కరణలు తీసుకురాలేదు. కాలానుగుణంగా ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడానికి, ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి ఇప్పుడు సరికొత్త సంస్కరణలు అవసరం.



**క్రిప్టో సంస్కరణలు:**

ప్రపంచవ్యాప్తంగా బ్లాక్‌చెయిన్ సాంకేతికత, డిజిటల్ ఆస్తుల వినియోగం అత్యంత వేగంగా పెరుగుతోంది. ఈ తరుణంలో భారతదేశం ఈ రంగం పట్ల కొంత సంశయంతో ఉండటం వల్ల మనకు దక్కాల్సిన ఎన్నో భారీ అవకాశాలు చేజారిపోతున్నాయి. మన దేశంలో అత్యుత్తమ సాఫ్ట్‌వేర్ నిపుణులు ఉన్నారు, కానీ స్పష్టమైన విధానాలు లేకపోవడం వల్ల వారంతా విదేశాలకు తరలిపోతున్నారు. దీనివల్ల మన దేశానికి రావాల్సిన మేధోసంపత్తి, మూలధనం ఇతర దేశాలకు వెళ్ళిపోతోంది. ఈ పరిస్థితిని మార్చడానికి డిజిటల్ కరెన్సీలను పూర్తిగా నిషేధించాలనే ఆలోచనల నుంచి ప్రభుత్వం బయటకు రావాలి. వాటిని ఒక కొత్త తరహా ఆస్తిగా గుర్తించి స్పష్టమైన పన్ను విధానాలను తీసుకురావాలి. మోసాలను అరికట్టడానికి వినియోగదారుల గుర్తింపు నిబంధనలు, పారదర్శకమైన నియంత్రణలు ఏర్పాటు చేయాలి. ఇలా చేయడం వల్ల సామాన్య మదుపరులకు పూర్తి రక్షణ లభించడంతో పాటుగా సాంకేతిక ఆవిష్కరణలకు ఊతం ఇచ్చినట్లు అవుతుంది.

సరైన నియంత్రణలతో కూడిన క్రిప్టో పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో దేశంలోకి భారీ ఎత్తున విదేశీ పెట్టుబడులు వస్తాయి. ఇంటర్నెట్ తదుపరి దశగా భావించే వెబ్ త్రీ విప్లవంలో కొత్త స్టార్టప్‌లు పుట్టుకొస్తాయి, యువతకు అత్యుత్తమ వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభిస్తాయి. తద్వారా రాబోయే దశాబ్దాల్లో భారతదేశం డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రధాన గ్లోబల్ కేంద్రంగా మారే అవకాశం ఎంతైనా ఉంది.

**ప్రవాస భారతీయుల నిబంధనల మార్పు:**

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ప్రవాస భారతీయుడి హోదాను కాపాడుకోవాలంటే సంవత్సరంలో కనీసం 182 రోజులు దేశం వెలుపలే ఉండాల్సి వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తాము సంపాదించిన ఆదాయంపై ఇక్కడ పన్నుల భారం పడకూడదనే ఉద్దేశ్యంతో ఎంతోమంది సంపన్నులు, నైపుణ్యం గలవారు దేశానికి దూరంగా ఉండిపోతున్నారు. దీనివల్ల వారి అపారమైన ప్రతిభ, సంపద మన దేశ అభివృద్ధికి పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు. ఈ నిబంధనను సవరించి కనీస కాలాన్ని 90 లేదా 60 రోజులకు తగ్గించడం వల్ల వారు మన దేశంలో ఎక్కువ కాలం గడిపేందుకు అవకాశం కలుగుతుంది. విదేశాల్లో వారు గడించిన అపారమైన అనుభవం, ప్రపంచ స్థాయి పరిచయాలు మన స్థానిక వ్యాపారాలకు ఎంతగానో ఉపయోగపడతాయి. వారు ఇక్కడే మన మధ్య ఉంటూ కొత్త వ్యాపారాలను దగ్గరుండి పర్యవేక్షించగలుగుతారు, సరైన మార్గదర్శకత్వం చేయగలుగుతారు.

ప్రవాస భారతీయులు దేశంలో ఎక్కువ కాలం గడపడం వల్ల స్థానికంగా వారి ఖర్చులు భారీగా పెరుగుతాయి, రియల్ ఎస్టేట్ లాంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెడతారు. స్థానిక యువతకు దిశానిర్దేశం చేసి కొత్త స్టార్టప్‌లకు మూలధనం సమకూరుస్తారు. పరోక్షంగా ఎన్నో వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి, దేశీయ మార్కెట్లలో కొనుగోలు శక్తి పెరుగుతుంది.

సులభతర వాణిజ్యం:

కాగితాల మీద మన సులభతర వాణిజ్య ర్యాంకులు మెరుగుపడినప్పటికీ క్షేత్రస్థాయిలో కొత్త వ్యాపారం ప్రారంభించడం ఇప్పటికీ ఒక పెద్ద సవాలుగానే ఉంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేవారు ఎన్నో రకాల అనుమతుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏళ్ల తరబడి తిరగాల్సి వస్తోంది. అధికారుల జాప్యం, లంచగొండితనం వల్ల ఎంతోమంది ఉత్సాహవంతులైన వ్యవస్థాపకులు తమ వ్యాపార ఆలోచనలను మధ్యలోనే విరమించుకుంటున్నారు.

ఈ పరిస్థితిని సమూలంగా మార్చడానికి నిజమైన సింగిల్ విండో విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేయాలి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన అన్ని అనుమతులు ఆన్‌లైన్‌లో నిర్ణీత గడువులోగా వచ్చేలా సాంకేతికతను వాడుకోవాలి. ఆ గడువులోగా అనుమతి రాకపోతే దానంతట అదే అనుమతి వచ్చినట్లుగా భావించే కఠినమైన చట్టాలు తీసుకురావాలి. అప్పుడే పారిశ్రామికవేత్తలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుంది. దీనికి తోడుగా చిన్న చిన్న పొరపాట్లకు వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసే పాతకాలపు చట్టాలను వెంటనే రద్దు చేయాలి. పారిశ్రామికవేత్తల మీద ప్రభుత్వానికి నమ్మకం ఉండాలి, వారిని గౌరవించాలి. వారు కోర్టులు, కేసుల చుట్టూ తిరిగే బదులు తమ ఉత్పాదకత మీద, వ్యాపారాన్ని విస్తరించడం మీద దృష్టి పెడితే దేశ ఆర్థిక వ్యవస్థ వాటంతట అదే పెడుతుంది.



వ రు గు లు

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడులు:**

మన దేశ జనాభా అవసరాలకు, మౌలిక సదుపాయాల కల్పనకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు అవసరం. ఇదంతా కేవలం ప్రభుత్వ ఖజానా నుంచే రావడం అసాధ్యం. కాబట్టి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను భారీగా ఆకర్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విదేశీ నిధులతో పాటుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచస్థాయి నిర్వహణ పద్ధతులు కూడా మన దేశానికి వచ్చి చేరుతాయి. పెట్టుబడిదారులు ప్రధానంగా కోరుకునేది విధానపరమైన స్థిరత్వం. తరచుగా పన్నుల చట్టాలు మార్చడం, పాత తేదీల నుంచి పన్నులు వసూలు చేయడం లాంటి అస్థిరమైన చర్యల వల్ల పెట్టుబడిదారులు భయపడతారు. దీర్ఘకాలికమైన, పారదర్శకమైన విధానాలు ఉంటే పెట్టుబడులు ప్రవాహం లా వస్తాయి. అదే సమయంలో స్థానిక పరిశ్రమలు దెబ్బతినకుండా, విదేశీ కంపెనీల నుంచి మన యువతకు సాం కేతిక బదిలీ జరిగేలా జాగ్రత్తగా ఒప్పందాలు కుదుర్చుకోవాలి.

విదేశీ పెట్టుబడులతో పాటే స్థానిక ప్రైవేట్ సంస్థలు కూడా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం కల్పించాలి. బ్యాంకులు ఉత్పాదక రంగాలకు సులభంగా రుణాలు ఇచ్చేలా ఆర్థిక వ్యవస్థను సరళీకరిం చాలి. వ్యాపారంలో ప్రభుత్వ జోక్యం వీలైనంత తగ్గి, ప్రైవేట్ రంగం స్వేచ్ఛగా ఆవిష్కరణలు చేసే అవకాశం కల్పిస్తే భారతదేశం ఎవరికీ అందనంత ఎత్తులో ఒక మహా ఆర్థిక శక్తిగా నిలబడుతుంది.

**కుప్పకూలిన దేశాలు – మనం నేర్చుకోవాల్సిన పాఠాలు**

శ్రీలంక, వెనిజులా, జింబాబ్వే వంటి దేశాల ఆర్థిక పతనం ప్రపంచానికి ఒక బలమైన హెచ్చరిక. ఈ దేశాలన్నీ ఒకప్పుడు వనరులతో కళకళలాడినవే, కానీ దూరదృష్టి లేని ఆర్థిక నిర్ణయాల వల్ల చివరకు చేతులెత్తేయాల్సి వచ్చింది. శ్రీలంకలో సేంద్రీయ వ్యవసాయం పేరిట తీసుకున్న అనాలోచిత నిర్ణయం, వెనిజులాలో కేవలం చమురుపైనే ఆధారపడటం వారిని కోలుకోలేని దెబ్బ తీశాయి. దేశీయంగా ఉత్పత్తిని పెంచకుండా, కేవలం దిగుమతులపై ఆధారపడే దేశాలు ఎప్పుడైనా సంక్షోభంలో పడతాయని ఇక్కడ మనం గ్రహించాలి. ముఖ్యంగా "ఉచితాల సంస్కృతి" ఆర్థిక క్రమశిక్షణను ఎలా దెబ్బతీస్తుందో ఈ దేశాల పరిస్థితులు చెబుతున్నాయి. రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ ఖజానాను విచక్షణారహితంగా వాడటం వల్ల ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకుతుంది. సామాన్యుడు ఒక పూట భోజనం కోసం కూడా వేల రూపాయలు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. అప్పులు చేసి ఉచితాలు పంచడం వల్ల భావి తరాల మీద మోయలేని భారాన్ని వేయడమే కాకుండా, దేశ సార్వభౌమత్వాన్ని ఇతర దేశాల దగ్గర తాకట్టు పెట్టినట్లు అవుతుంది. భారతదేశం నేర్చుకోవాల్సిన పాఠం ఏమిటంటే, "సంపద పంపిణీ" కన్నా ముందు "సంపద సృష్టి" ముఖ్యం. సంపదను సృష్టించే పారిశ్రామికవేత్తలను, వ్యాపారస్తులను ప్రోత్సహించినప్పుడే ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. ఆ ఆదాయంతోనే సంక్షేమ పథకాలు అమలు చేయాలి తప్ప, అప్పులు తెచ్చి పంపిణీ చేయకూడదు. ఆర్థిక క్రమశిక్షణను కఠినంగా పాటిస్తూ, దేశీయ తయారీ రంగాన్ని (మాన్యుఫ్యాక్చరింగ్) బలోపేతం చేసినప్పుడే మనం ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించగలం.

**దేశభక్తి – జనాభా మనుగడ**



భారతీయులలో ఉండే అచంచలమైన దేశభక్తి మన దేశానికి అతిపెద్ద బలం. అయితే ఈ దేశభక్తిని కేవలం సరిహద్దుల వద్ద రక్షణకో, భావోద్వేగాలకో పరిమితం చేయకూడదు. ప్రతి పౌరుడు తాను చేసే పనిలో నిజాయితీగా ఉంటూ, దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటమే అసలైన దేశభక్తి అని గుర్తించాలి. భారతీయులు ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి కంపెనీలను నడుపుతున్నారు, అదే ప్రతిభను మన దేశ గడ్డపై వినియోగించేలా వారి ని ప్రోత్సహిం చాలి.



దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వడం అనేది ఒక సామాజిక బాధ్యతగా మారాలి. మన దేశ జనాభా ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధికం. దీనిని ఒక శాపంగా కాకుండా, ఒక అపారమైన మానవ వనరుగా మార్చుకోవాలి. ఇంత పెద్ద జనాభాకు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ఉపాధి కల్పించడం అసాధ్యం. కాబట్టి, భారీ ఎత్తున ఉత్పత్తి ఆధారిత పరిశ్రమలు (లేబర్ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్) స్థాపించాలి. టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ అసెంబ్లీ, ఆహార సంస్కరణల వంటి రంగాల్లో లక్షలాది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంది. చైనా తన జనాభాను ఒక శక్తిగా ఎలా మార్చుకుందో, మనం కూడా అదే బాటలో నడవాలి. మన విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావాలి. డిగ్రీలు పొంది ఉద్యోగాల కోసం వేచి చూసే యువత కంటే, సొంతంగా ఏదైనా సాధించగల నైపుణ్యం ఉన్న యువత మనకు అవసరం. "నైపుణ్యాభివృద్ధి" అనేది ఒక నిరంతర ప్రక్రియగా సాగాలి. యువతను ఉద్యోగార్థులుగా కాకుండా, పది మందికి పని ఇచ్చే "ఉద్యోగ సృష్టికర్తలుగా" (ఆంట్రప్రెన్యూర్స్) తీర్చిదిద్దాలి. స్టార్టప్ సంస్కృతిని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లినప్పుడే మన జనాభాకు నిజమైన భరోసా లభిస్తుంది,

దేశం ప్రపంచ పోటీని తట్టుకుని అగ్రరాజ్యంగా నిలబడగలదు. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన యుద్ధ వాతావరణం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉంది.


ఈ రెండు దేశాల మధ్య ఘర్షణలు కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాపై భారీ ప్రభావాన్ని చూపుతాయి. ఇంధన ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు రవాణా ఖర్చులు పెరిగి, ప్రతి వస్తువు ధర సామాన్యుడికి భారంగా మారుతుంది. ఇలాంటి అంతర్జాతీయ ఉద్రిక్తతల సమయంలో భారతదేశం తన వ్యూహాలను మరింత పదును పెట్టుకోవాలి.

పశ్చిమాసియాలో అస్థిరత ఏర్పడినప్పుడు ఎగుమతులు మరియు దిగుమతులకు అడ్డంకులు ఎదురవుతాయి. ముఖ్యంగా భారతీయ కంపెనీలు విదేశీ మార్కెట్లపై ఆధారపడటం తగ్గించి, స్వదేశీ అవసరాలను తీర్చే విధంగా తమ ఉత్పత్తిని పెంచుకోవాలి. ఈ యుద్ధ భయాల వల్ల గ్లోబల్ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునే అవకాశం ఉన్నందున, మన దేశీయ మార్కెట్లలో స్థిరత్వాన్ని కాపాడటానికి ప్రభుత్వం కఠినమైన ఆర్థిక చర్యలు చేపట్టాలి. విదేశీ చమురుపై ఆధారపడటం తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వేగంగా అభివృద్ధి చేయడం మన దేశానికి రక్షణ కవచంలా మారుతుంది.

అంతర్జాతీయ రాజకీయాల్లో ఏ దేశం ఎప్పుడు ఎవరితో యుద్ధానికి దిగుతుందో తెలియని అనిశ్చితి నెలకొన్నప్పుడు, భారతదేశం తన సొంత కాళ్లపై నిలబడటం అత్యంత ముఖ్యం. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణల వంటి పరిస్థితులు మనకు నేర్పే పాఠం ఏమిటంటే, ఆర్థిక స్వయంసమృద్ధి మాత్రమే దేశాన్ని కాపాడుతుంది. గతంలో చెప్పుకున్నట్లుగా, ఎన్ఆర్ఐ పెట్టుబడులను ఆకర్షించడం, సులభతర వాణిజ్యం ద్వారా దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం మరియు బలమైన రక్షణ, ఆర్థిక విధానాలను అమలు చేయడం ద్వారా మాత్రమే

# అట్రాసిటీ చట్టం బీసీలకు రక్ష

- బడుగులపై జరుగుతున్న దాడుల నుంచి రక్షన కవచం
- బీసీలపై గత సర్కారు హయాంలో కుల వివక్షతతో కూడిన దాడులు
- శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా కూటమి అడుగులు
- కులవివక్ష ఆధీపత్య పోరుకు అడ్డుకట్ట వేపేందుకే ఈ ప్రత్యేక చట్టం
- మూహిక బహిష్కరణలు ,వృత్తి పనుల హేళన లకు అడ్డు కట్ట



వాసంశెట్టి సుభాష్
కార్మికశాఖమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలపై జరిగే దాడులు బహిష్కరణలు, వేధింపుల్ని అరికట్టేం దుకు త్వరలో రక్షణ కవచం లాంటి చట్టం రానుంది. గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా కూటమిప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువస్తోంది. గత వైసీపీ పాలనలో బీసీలపై కుల వివక్షతతో కూడిన దాడులు ఎన్నో జరిగాయి. రేపల్లెలో అమర్నాథ్‌గౌడ్‌అనే పిల్లవాడి దగ్గర నుంచి ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే నేత వరకూ అనేక మందిని దారుణంగా చంపేశారు. అదే సమయంలో వందల కుటుంబాల ఆస్తులు లాక్కున్నారు.

కుమ్మరి,రజక, శెట్టిబలిజ, నాయి బ్రాహ్మణులు వంటి బీసీకులాల మీద ఆధీపత్యకులాల దాడులు జరిగినప్పటికీ వారికి ప్రత్యేకచట్టాలు లేక పోవడం వల్లే నిందితులు సులభంగా తప్పించుకోగలిగారు. కులవివక్ష ఆధీపత్య పోరుకు అడ్డుకట్ట వేయాలంటే ప్రత్యేకచట్టం అవసరమనే భావనబస్సు యాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, యువగళ పాదయాత్ర సమయంలో మంత్రి నారా లోకేష్‌లకు కలిగింది. బీసీలునేటికీ సామాజికంగా రాజకీయంగా అణచివేతకు గురవుతున్నారనే విషయాన్ని వారు పసిగట్టారు. 21 శతాబ్దంలోనుకులం పేరుతో దూషించడం సామూహిక బహిష్కరణలు చేయడం,వృత్తి పనులను హేళన చేయడంఆగకపోవడం చంద్రబాబు నాయు డు, లోకేష్ లనుతీవ్రంగా కలచివేసింది. ఎస్సీ,ఎస్టీలకు అట్రాసిటీచట్టం రక్షణ కవచంలా ఉన్నప్పటికీ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసిలకు రక్షణ చట్టం తీసుకురావాలన్న నిర్ణయానికి చంద్రబాబు,లోకేష్‌లు వచ్చారు. బీసీలను ఆదుకో వాలని నిర్ణయించి.. బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారు బీసీ డిక్లరేషన్ కనుగుణంగా ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అంతే అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి అటు చంద్రబాబు ఇటు లోకేష్ లుబీసిల రక్షణ కోసం చట్టం తీసుకువచ్చే దానిపైనే దృష్టి కేంద్రీకరిం చరన డానికి ఆత్మగౌరవ రక్షణ చట్టం ముసాయిదానే అందుకు నసాక్ష్యం. బీసీ వర్గాల పట్ల వారికున్న చిత్తశుద్ధి అంకితభావానికి ఇదే ప్రత్యేక నిదర్శనం.

ఈ చట్టం అమల్లోకి వస్తే, బీసీలపై జరిగే అన్యాయాలకు అడ్డుకట్ట పడుతుంది. ఈ చట్టం ప్రకారం, బీసీలపై ఎవరైనా సామాజిక బహిష్కరణ, దూషణలు, దాడులు, వేధింపులు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే, వారికి కఠిన శిక్షలు తప్పవు. మొదటిసారి నేరం చేస్తే 6 నెలల నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా పడుతుంది. మళ్లీ అదే నేరం చేస్తే, శిక్ష మరింత పెరుగుతుంది. కనీసం ఏడాది నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. న్యాయస్థానం ఈ శిక్షను ఇంకా పెంచవచ్చు. ముఖ్యంగా బీసీలపై వేధింపులకు సంబంధించిన కేసుల్లో ముందస్తు బెయిల్ పొందే అవకాశం ఉండదు.

ఈ కొత్త చట్టం ప్రకారం, బీసీలపై జరిగే అత్యాచార కేసుల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయను న్నారు. అవసరమైతే, సెషన్స్ కోర్టులనే ప్రత్యేక న్యాయస్థానా లుగా నియమించే అవకాశం ఉంది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం కేసుల పరిష్కార సమయాన్ని తగ్గించడం. ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటి నుండి రెండు నెలల్లోనే కేసును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రత్యేక కోర్టులో తీర్పు సంతృప్తికరంగా లేదని ఎవరైనా భావిస్తే, వారికి హైకోర్టును ఆశ్రయించే అవకాశం కల్పించారు. తీర్పు వెలువడిన 90 రోజుల్లోపు హైకో ర్టులో అప్పీల్ చేసుకోవచ్చు. గరిష్టంగా 180 రోజుల వరకు ఈ గడువును పొడిగించే అవకాశం కూడా ఉంది. ఈ ప్రత్యేక కోర్టులలో కేసుల విచారణ చేపట్టడానికి ఏడేళ్ల అనుభవం కలిగిన న్యాయవాదులను నియమిస్తారు. ఇది కేసుల నిర్వహణలో నైపుణ్యాన్ని పెంచుతుంది.

పౌరహక్కుల చట్టం-1955లోని సెక్షన్ 10ఏ ప్రకారం.. అల్లర్లు జరిగే ఉన్న ప్రాంతాలను గుర్తించి, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టవచ్చు.



అంతేకాకుండా, సమూహంగా జరిమానాలు విధించే అధికారం కూడా వారికి ఉంటుంది. ఈ చట్టం ఇతర చట్టాల కంటే ఎక్కువ ప్రాధాన్యతను కలిగి ఉంటుంది. మంచి ఉద్దేశంతో అధికారులు తీసుకునే ఏ చర్యకైనా చట్టపరమైన రక్షణ ఉంటుంది. ఒకవేళ ఫిర్యాదులను స్వీకరించడంలో నిర్లక్ష్యం చేస్తే, సంబంధిత అధికారులకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ముఖ్యంగా, బీసీ (బలహీన వర్గాల) వ్యక్తులపై అభియోగాలు వచ్చినప్పుడు, వారికి మరణశిక్ష లేదా జీవిత ఖైదు పడేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సాక్ష్యాలను సృష్టించిన వారికి కఠిన శిక్షలు ఉంటాయి. అలాంటి వారికి జీవిత ఖైదుతో పాటు జరిమానా కూడా విధిస్తారు. బీసీలపై జరిగే నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేయడం, ఎఫ్ఐఆర్‌లను అందించడం, 60 రోజుల్లో ఛార్జిషీట్‌ను దాఖలు చేయడం వంటి ప్రక్రియల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తే, వారికి కనీసం 6 నెలల నుంచి గరిష్ఠంగా ఏడాది పాటు జైలు శిక్షతో పాటు జరిమానా విధించేలా కొత్త ముసాయిదా చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా సాక్షులకు ప్రభుత్వ రక్షణ కూడా కల్పిస్తారు.

(మిగతా రేపటి సంచికలోబి)

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## సూక్ష్మవిత్తానికి నూతన హామీ పథకం ఆహ్వానం




భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూక్ష్మవిత్త సంస్థల రుణ హామీ పథకం ద్వారా నిధుల కొరత సమస్యను తగ్గించి చిన్న, మధ్య స్థాయి సంస్థలకు రుణ ప్రవాహాన్ని పెంచే ప్రయత్నం ప్రారంభమైంది. గత కాలంలో బ్యాంకుల నుంచి నిధుల తగ్గుదల వల్ల రంగం ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం రుణాల నాణ్యత మెరుగుపడింది. అయినప్పటికీ నిధుల కొరత కారణంగా అనేక మంది రుణగ్రహీతలు అధికారిక రుణాల నుంచి దూరమయ్యారు. ఈ కొత్త పథకం ద్వారా రుణదాతల నమ్మకం పెరిగి, నిధుల అందుబాటు మెరుగుపడి, తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు సరసమైన రుణాలు అందేలా సహకారం లభిస్తుందని భావిస్తున్నారు.

## తెలంగాణలో విద్యార్థులకు డిజిటల్ విద్య వినియోగం

సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ నిర్వహించిన భారత్ ఎడ్‌టెక్ సర్వే ప్రకారం తెలంగాణలో తక్కువ ఆదాయం గల కుటుంబాల్లో డిజిటల్ విద్య వినియోగం గణనీయంగా పెరిగింది. సుమారు 76% కుటుంబాలకు స్మార్ట్‌ఫోన్ ఉండగా, 68% మంది పిల్లలకు వాటి ద్వారా విద్య అందుతోంది. ఎక్కువ మంది విద్యార్థులు రోజూ మొబైల్ ద్వారా ఇంటర్నెట్ వినియోగిస్తూ యూట్యూబ్, గూగుల్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను చదువుకోసం ఉపయోగిస్తున్నారు. ఉపాధ్యాయులంతా కూడా టెక్నాలజీని బోధనలో వినియోగిస్తున్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) పై అవగాహన కూడా ఎక్కువగా ఉండి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు దానిని రోజువారీ విద్యా కార్యక్రమాల్లో ఉపయోగిస్తున్నారు. ఈ నివేదిక ద్వారా విద్యలో టెక్నాలజీ పాత్ర మరింత బలపడుతున్నదని మరియు భవిష్యత్తులో అభ్యాసాన్ని మెరుగుపరచడంలో ఇది కీలకంగా మారనుందని స్పష్టమవుతోంది.

## హైదరాబాద్‌లో ఫంకీ మంకీస్ ప్లే సెంటర్ ప్రారంభం



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఫంకీ మంకీస్ ఇండోర్ ప్లే సెంటర్ ప్రారంభమైంది. 1 నుండి 12 సంవత్సరాల పిల్లల కోసం రూపొందించిన ఈ కేంద్రం సుమారు 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. ఇందులో టాడ్లర్ జోన్, జూనియర్ జోన్‌లతో పాటు సురక్షితమైన మరియు వినోదాత్మక ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లలు ఆడుతూ నేర్చుకునే విధంగా ఈ కేంద్రాన్ని రూపొందించగా, తల్లిదండ్రులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించారు. అలాగే పుట్టినరోజు వేడుకలు, ప్లేడేట్స్, స్కూల్ అవుటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. వారంలో అన్ని రోజులు అందుబాటులో ఉండే ఈ కేంద్రం కుటుంబాలకు కొత్త వినోద అనుభవాన్ని అందిస్తోంది.

## డిజిటల్ మార్పులకు టీసీఎస్-అమాడియస్ భాగస్వామ్యం

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మరియు అమాడియస్ సంస్థలు ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా విమాన రంగంలో డిజిటల్ పరివర్తనను వేగవంతం చేసి, కస్టమర్‌కు మెరుగైన మరియు వ్యక్తిగతీకరించిన సేవలను అందించడం లక్ష్యం. ఇందులో భాగంగా టీసీఎస్ 'నెవియో సర్వీస్ సెంటర్' అనే ఆధునిక సాంకేతిక వేదికను అభివృద్ధి చేయనుంది, ఇది కృత్రిమ మేధస్సు మరియు క్లౌడ్ ఆధారంగా పనిచేస్తుంది. ఈ వేదిక ద్వారా ఎయిర్‌లైన్ సేవలు సులభతరం కావడంతో పాటు, ఖర్చులు తగ్గి, సేవల వేగం మరియు నాణ్యత పెరుగుతాయి. అంతేకాకుండా, ఈ భాగస్వామ్యం భవిష్యత్తులో విమానాశ్రయాలు మరియు ఇతర ప్రయాణ సేవల రంగాలకు కూడా విస్తరించే అవకాశముంది.

## పాఠశాల 3.0తో పేద పిల్లలకు విద్య ఉపాధి అవకాశాలు




హైదరాబాద్‌లో లిటరసీ ఇండియా నిర్వహిస్తున్న 'పాఠశాల 3.0' కార్యక్రమం పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లలు, యువతకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి నైపుణ్యాలను అందిస్తూ మార్పు తీసుకొస్తోంది. బోవెన్‌పల్లి కమ్యూనిటీ సెంటర్‌లో డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్స్, యాక్టివిటీ ఆధారిత బోధన, స్టెమ్ ప్రయోగాలు, కోడింగ్ వంటి ఆధునిక విధానాల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, అభ్యాస నైపుణ్యాలు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 245 మందికి పైగా విద్యార్థులు లబ్ధి పొందగా, మహిళలు, యువతకు టైలరింగ్, బ్యూటీ, డిజిటల్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. కమ్యూనిటీ అవుట్‌రీచ్ ద్వారా మరింత మంది అవసరమైన వారికి ఈ సేవలను చేరవేస్తూ, విద్యతో పాటు స్వయం ఉపాధికి దారితీసే సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది.

## టర్కిష్ ఎయిర్లైన్స్ లండన్ స్టాన్స్టెడ్ రూట్ ప్రారంభం




టర్కిష్ ఎయిర్లైన్స్ లండన్‌లో తన ఉనికిని విస్తరించగా, లండన్ స్టాన్స్టెడ్ ఎయిర్‌పోర్ట్‌కు 15 వారంలో ఫ్లైట్లను ప్రారంభించింది. హీత్రో, గ్యాట్విక్ తర్వాత ఇది తృతీయ లండన్ గేట్‌వే. యూకేలో 6వ గమ్యస్థానంగా, డబ్లిన్‌తో కలిపితే మొత్తం వారానికి 168 ఫ్లైట్లు ఉంటాయి. ఈ కొత్త రూట్ ద్వారా ప్రయాణికులు ఇస్తాంబుల్ మరియు టర్కిష్ ఎయిర్లైన్స్' 350o గ్లోబల్ డెస్టినేషన్స్‌కి సులభంగా చేరగలరు. స్టాన్స్టెడ్ ఎయిర్‌పోర్ట్ కోసం ఇది ప్రధాన మైలురాయి, అలాగే వాణిజ్యం, టూరిజం రంగాల్లో ప్రయోజనాన్ని అందిస్తుంది.

## ఇండియాలో త్వరలో సామ్‌సంగ్ గెలాక్సీ ఏ57, ఏ37




సామ్‌సంగ్ తన కొత్త జెనరేషన్ గెలాక్సీ ఏ సిరీస్ స్మార్ట్‌ఫోన్లు – గెలాక్సీ ఏ57 5+ మరియు ఏ37 5+ –వచ్చే వారంలో భారతంలో విడుదల చేయనుంది. కొత్త ఫోన్ల ప్రత్యేకతల్లో మెరుగైన లో–లైట్ కెమెరా పనితీరు, "ఆసమ్ ఇంటెలిజెన్స్" ఏఐ ఫీచర్లు ఉంటాయి. ఐపి68 దస్తు, వాటర్ ప్రొటెక్షన్, సెక్యూరిటీ అప్‌డేట్స్, నిర్వహణ వ్యవస్థ అప్‌గ్రేడ్లు, సామ్‌సంగ్ నాక్స్ వాల్ట్ సురక్షత, అప్‌గ్రేడ్ ప్రాసెసర్లు, వై–ఫై 6 ఇ, బ్లూటూత్ 6 వంటి ఫీచర్లతో ఇవి అత్యాధునికతను సరసమైన ధరలో అందిస్తాయి. ఏ సిరీస్ భారత్‌లో అత్యంత ప్రాచుర్యం పొందిన ఫోన్లలో ఒకటి, సుమారు 1 కోటి యూనిట్ల విక్రయాలు సాధించింది.

## రూపాయి పతనం.. లాభాల నుంచి తగ్గిన సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు చివరికి స్వల్ప లాభాలతో ముగిశాయి. నిన్న భారీ నష్టాల నుంచి కోలుకుని ఉదయం ప్రారంభంలోనే మంచి లాభాలు నమోదు చేసిన సూచీలు, మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడితో ఆ లాభాలను ఎక్కువగా కోల్పోయాయి. అయినప్పటికీ, రోజును లాభాల పరిధిలోనే ముగించడం గమనార్హం.

సెన్సెక్స్ ఉదయం 74,559.38 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఇంట్రాడేలో గరిష్ఠంగా 75,286.39 పాయింట్లను తాకింది. అయితే, తరువాతి సమయంలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో చివరికి 325.72 పాయింట్ల లాభంతో 74,532.96 వద్ద ముగిసింది. అదే విధంగా నిఫ్టీ కూడా 112.35 పాయింట్లు పెరిగి 23,114.50 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ట్రెంట్, రిలయన్స్ వంటి షేర్లు లాభాలు నమోదు చేయగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండిగో షేర్లు నష్టాలను చవిచూశాయి. మార్కెట్‌లో కొనుగోలు మరియు అమ్మకాల మధ్య సమతుల్యత లేకపోవడం ఈ పరిస్థితికి కారణమైంది.

ఇక రూపాయి విలువలో గణనీయమైన పతనం నమోదైంది. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 86 పైసలు తగ్గి 93.75 వద్ద నిలిచింది. ఇది ఇప్పటివరకు నమోదైన కనిష్ఠ స్థాయి కావడం ఆర్థిక వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగి బ్యారెల్‌కు 110 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో బంగారం ధరలు కూడా పెరుగుదల దిశగా సాగి ఔన్సుకు 4665 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. ఈ పరిస్థితులు దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచ మార్కెట్ల అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, మరియు డాలర్ బలపడటం వంటి కారణాలు రూపాయి పతనానికి దారితీస్తున్నాయి. రాబోయే రోజుల్లో కూడా మార్కెట్లలో అస్తవ్యస్తత కొనసాగవచ్చని, పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

మరోవైపు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మార్కెట్ నుంచి నిధులను ఉపసంహరించుకోవడం కూడా సూచీలపై ప్రభావం చూపుతోంది. డాలర్ బలపడటంతో పెట్టుబడులు అభివృద్ధి చెందిన దేశాల వైపు మళ్లుతున్నాయి. ఈ కారణంగా దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో ఒత్తిడి పెరిగి, మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు ఎక్కువయ్యాయి.

అదేవిధంగా, పెరుగుతున్న ద్రవ్యోల్బణ భయం మరియు వడ్డీ రేట్లపై అనిశ్చితి పెట్టుబడిదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో తక్షణ లాభాల కోసం కొంతమంది పెట్టుబడిదారులు అమ్మకాల వైపు మొగ్గుచూపుతున్నారు. దీని ప్రభావంగా మార్కెట్‌లో స్థిరత్వం తగ్గి, రాబోయే రోజుల్లో కూడా హెచ్చుతగ్గులు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భర్త మహాశయులకు విజ్ఞప్తి హాస్య కుటుంబ చిత్రం ప్రదర్శన ప్రత్యేకం




ఈ ఆదివారం సాయంత్రం వినోదాన్ని పంచేందుకు ప్రముఖ తెలుగు వినోద ఛానల్‌పై భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్రం మొదటిసారిగా ప్రసారం కానుంది. హాస్యం, భావోద్వేగం, కుటుంబ అనుబంధాలతో నిండిన ఈ చిత్రం ప్రేక్షకులకు నవ్వులు పంచేలా రూపొందించబడింది. ప్రముఖ నటుడు రవితేజ ప్రధాన పాత్రలో నటించగా, ఆశికా రంగనాథ్, డింపుల్ హయతి కీలక పాత్రల్లో మెప్పించనున్నారు. సాయంత్రం ఆరు గంటలకు ప్రసారం కానున్న ఈ చిత్రం కుటుంబమంతా కలిసి చూడదగ్గ వినోదాన్ని అందిస్తుంది.

ఈ కథలో రామ్ సత్యనారాయణ అనే వ్యక్తి తన తయారీ చేసిన ద్రాక్షారస బ్రాండ్‌కు గుర్తింపు పొందేందుకు విదేశాలకు వెళ్తాడు. అక్కడ ఒక సంస్థ యజమానురాలు మనసాతో పరిచయం ఏర్పడి ప్రేమగా మారుతుంది. అయితే తిరిగి భారత్‌కు వచ్చిన తర్వాత అతనికి ఇప్పటికే ఉన్న భార్య బాలమణి అతని జీవితంలో ప్రధాన స్థానంలో ఉండటం వల్ల పరిస్థితులు క్లిష్టమవుతాయి.

ఇద్దరి మధ్య చిక్కుకున్న రామ్ తన జీవితాన్ని ఎలా సమతుల్యం చేస్తాడన్నదే కథలో ప్రధాన అంశం. మనసా భారతదేశానికి రావడం వల్ల రామ్ జీవితంలో సమస్యలు మరింత పెరుగుతాయి. ప్రేమ, బాధ్యత, నమ్మకం మధ్య తడబడే అతని పరిస్థితులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. భార్యాభర్తల మధ్య జరిగే భావోద్వేగ సంఘటనలు, హాస్యభరిత సన్నివేశాలు, ఆకస్మిక మలుపులు ఈ చిత్రాన్ని ఆసక్తికరంగా నిలబెడతాయి.

కథనం సరదాగా సాగుతూనే జీవిత విలువలను ప్రతిబింబిస్తుంది.

ప్రతిభావంతుడైన దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించగా, నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో నాణ్యతను నిలబెట్టారు. ప్రేమ, హాస్యం, కుటుంబ భావాలు సమన్వయంతో కూడిన ఈ చిత్రం ఆదివారం సాయంత్రాన్ని ప్రత్యేకంగా మార్చనుంది. అందరూ కలిసి ఆస్వాదించదగ్గ ఈ వినోదభరిత చిత్రాన్ని తప్పకుండా వీక్షించండి.

## డిమాండ్ మ్యాచ్ వ్యవస్థతో విద్యుత్ ఆదా పరిశ్రమలకు కొత్త దిశ




కాకినాడలో నిర్వహించిన కస్టమర్ నెట్‌వర్కింగ్ సమావేశంలో ప్రముఖ గాలి కంప్రెసర్ తయారీ సంస్థ ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ తన వినూత్న డిమాండ్ మ్యాచ్ వ్యవస్థను పరిచయం చేసింది. ఈ కార్యక్రమంలో అగ్రి ఆహార, వేగంగా వినియోగించే వినియోగ వస్తువుల రంగాలకు చెందిన కస్టమర్లు పాల్గొని వ్యవస్థ ప్రయోజనాలను తెలుసుకున్నారు. గాలి అవసరాల్లో వచ్చే మార్పులను గుర్తించి యంత్రాల పనితీరును తక్షణం సర్దుబాటు చేసే ఈ సాంకేతికత పరిశ్రమలలో సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా స్థిర వేగంతో పనిచేసే కంప్రెసర్లు గాలి డిమాండ్ తగ్గినా కూడా ఒకే స్థాయిలో ఉత్పత్తి కొనసాగిస్తాయి. దీనివల్ల విద్యుత్ వృథా కావడం, ఒత్తిడి పెరగడం, యంత్ర భాగాలపై అదనపు భారం పడటం వంటి సమస్యలు తలెత్తుతాయి. కానీ ఈ కొత్త వ్యవస్థ రియల్ టైమ్ అవసరాలను గుర్తించి గాలి సరఫరాను సర్దుబాటు చేస్తుంది. అంతర్గత గాలి ప్రవాహాన్ని తెలివిగా తిరిగి వినియోగించడం ద్వారా ఒత్తిడిని సమతుల్యం చేస్తుంది. ఈ విధానం ద్వారా పరిశ్రమలు గరిష్టంగా పదిహేడు శాతం వరకు విద్యుత్తును ఆదా చేసుకోవచ్చు. యంత్రాలపై ఒత్తిడి తగ్గడం వల్ల వాటి జీవితకాలం పెరుగుతుంది. అదనపు పెట్టుబడులు అవసరం లేకుండానే పనితీరు మెరుగుపడుతుంది. అలాగే కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుంది. యంత్రాల విశ్వసనీయత పెరగడం వల్ల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. ఈ వ్యవస్థను ఈజీ మరియు ఈక్యూ సిరీస్ కంప్రెసర్లలో అమలు చేయవచ్చు. దీని ద్వారా పరిశ్రమలు తక్కువ వ్యయంతో అధిక సామర్థ్యాన్ని సాధించగలవు. సాధారణ ఇంజినీరింగ్, ఆహార ప్రాసెసింగ్, ధాన్య వర్గీకరణ, వస్త్ర తయారీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ వంటి పలు రంగాల్లో దీని వినియోగం విస్తరించనుంది. పరిశ్రమలకు సులభంగా అందుబాటులో ఉండే ఈ సాంకేతికత భవిష్యత్తులో శక్తి ఆదాలో కొత్త మార్గాన్ని చూపనుంది.

## మహిళల పెట్టుబడి స్వతంత్ర నిర్ణయాలు పెరుగుతున్న కొత్త ధోరణి

డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ సంస్థ విడుదల చేసిన విన్వెస్టర్ పల్స్ అధ్యయనం భారత పెట్టుబడి రంగంలో కీలక మార్పులను వెలుగులోకి తీసుకువచ్చింది. ముఖ్యంగా మహిళలు ఆర్థిక నిర్ణయాల్లో ముందుకు వస్తున్నట్టు స్పష్టమైంది. 2022లో 44 శాతంగా ఉన్న మహిళల స్వతంత్ర పెట్టుబడి నిర్ణయాలు ప్రస్తుతం 56 శాతానికి పెరగడం ఈ మార్పుకు ప్రధాన సూచికగా నిలిచింది. ఇది తాత్కాలిక పరిణామం కాకుండా వ్యవస్థాత్మక మార్పుగా పరిశోధకులు భావిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక అవగాహన పెరుగుతుండటంతో మహిళలు పెట్టుబడుల్లో మరింత చురుకుగా పాల్గొంటున్నారు. పెట్టుబడిదారుల్లో 84 శాతం మంది తమకు తాము నిర్ణయాలు తీసుకునే నమ్మకం ఉన్నప్పటికీ, స్పష్టమైన లక్ష్యం మరియు ప్రణాళిక కలిగిన వారు కేవలం 33 శాతం మాత్రమే ఉండటం ఆసక్తికర విరుద్ధ పరిస్థితిని చూపిస్తోంది. దీర్ఘకాల పెట్టుబడిపై అవగాహన కూడా పూర్తిగా బలపడలేదు. దాదాపు సగం మంది మూడు సంవత్సరాల లోపే దీర్ఘకాలంగా భావిస్తున్నారు. అయినప్పటికీ పెట్టుబడులపై ఆసక్తి, పాల్గొనడం, నేర్చుకోవడం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

మహిళలు పెట్టుబడి నిర్ణయాల సమయంలో కుటుంబ సహకారాన్ని ముఖ్యంగా పరిగణిస్తున్నారు.

పురుషులతో పోలిస్తే జీవిత భాగస్వామి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. అదే సమయంలో స్వయంగా నేర్చుకుని పెట్టుబడులు ప్రారంభించే మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రొఫెషనల్ సలహాదారులను సంప్రదించే మహిళల సంఖ్య పెరుగుతుండగా, ఆ సేవలను వినియోగించే వారిలో సంతృప్తి స్థాయి చాలా ఎక్కువగా ఉంది.

అయితే వ్యక్తిగత ఆర్థిక వివరాల గోప్యతపై ఆందోళన కారణంగా కొంతమంది ఇంకా సలహా సేవలను వినియోగించడంలేదు.

డబ్బుపై మహిళల దృక్పథంలో కూడా మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

డబ్బును 'స్వేచ్ఛ'గా భావించే వారి శాతం పెరగడం ఆర్థిక స్వాతంత్ర్యం వైపు ఉన్న దృష్టిని తెలియజేస్తోంది. జీవన లక్ష్యాల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా యువ మహిళలు ఇంటి కొనుగోలుకంటే ప్రయాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పెట్టుబడి ప్రపంచంలో మహిళల పాత్ర విస్తరిస్తుండగా, భవిష్యత్తులో దీర్ఘకాల ప్రణాళిక, స్పష్టత, విశ్వాసం వంటి అంశాలు మరింత బలపడాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం సూచిస్తోంది.

## తెలంగాణలో గోల్డ్ లోన్ బ్రాంచ్‌లతో ఏయూ బ్యాంక్ విస్తరణ




ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తెలంగాణలో తన సేవలను విస్తరించుకుంటూ హుజూరాబాద్, ఖమ్మం, వేములవాడ ప్రాంతాల్లో ప్రత్యేక గోల్డ్ లోన్ బ్రాంచ్‌లను ప్రారంభించింది. దక్షిణ భారతదేశంలో సెక్యూర్డ్ రుణాల విభాగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ విస్తరణ చేపట్టబడింది. గుజరాత్‌లోని జామ్నగర్, జూనాగఢ్‌లలో ఇటీవల ప్రారంభించిన బ్రాంచ్‌ల అనంతరం తెలంగాణపై దృష్టి సారించడం బ్యాంక్ వ్యూహాత్మక అడుగుగా నిలిచింది. తెలంగాణలో బంగారం వినియోగం అధికంగా ఉండటం, స్థానిక ఆర్థిక వ్యవస్థ చురుకుదనం కారణంగా ఈ మార్కెట్‌కు ప్రాధాన్యం పెరిగింది.

ప్రస్తుతం దేశంలో గోల్డ్ లోన్ రంగం భారీ స్థాయిలో విస్తరించింది. తాజా నివేదికల ప్రకారం గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇందులో తెలంగాణ వంటి ప్రధాన రాష్ట్రాలు కీలక వాటాను కలిగి ఉన్నాయి. హుజూరాబాద్‌లో వ్యవసాయం, వాణిజ్య కార్యకలాపాలు బలంగా ఉండగా, వేములవాడలో యాత్రికుల రద్దీ కారణంగా బంగారం వినియోగం అధికంగా ఉంది. ఖమ్మం ప్రాంతంలో వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు బలంగా ఉండటం వల్ల గోల్డ్ లోన్‌కు స్థిరమైన డిమాండ్ ఉంది. త్వరలో పరకాలలో మరో బ్రాంచ్ ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. ఈ ప్రత్యేక బ్రాంచ్‌లు గ్రామీణ కుటుంబాలు, చిన్న వ్యాపారులు, వ్యవసాయ రంగానికి చెందినవారు, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు సేవలు అందించనున్నాయి. పోటీ వడ్డీ రేట్లు, వేగవంతమైన రుణ మంజూరు, ఉన్నత ప్రమాణాల భద్రత వంటి లక్షణాలతో కస్టమర్లకు సులభంగా నిధులు అందేలా చేస్తాయి. బంగారం ఆధారంగా రుణాలు పొందడం వల్ల తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడంలో వినియోగదారులకు అనుకూలత కలుగుతుంది.

ప్రపంచ ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో బంగారం స్థిరమైన ఆర్థిక భద్రతగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బ్యాంక్ అందిస్తున్న గోల్డ్ లోన్ సేవలు విశ్వసనీయత, పారదర్శకత, సులభతర విధానాలతో ప్రత్యేకతను సాధిస్తున్నాయి. తెలంగాణలో విస్తరణతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించేందుకు బ్యాంక్ ప్రణాళికలు రూపొందిస్తోంది. దీంతో భవిష్యత్తులో గోల్డ్ లోన్ రంగంలో మరింత వృద్ధి సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఉగాది గుడి పాడ్వా సందర్భంగా క్రోమా భారీ తగ్గింపు

ఉగాది మరియు గుడి పాడ్వా పండుగలను పురస్కరించుకుని క్రోమా సంస్థ వినియోగదారులకు భారీ తగ్గింపు ఆఫర్లను ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆఫర్లలో భాగంగా ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్లు మరియు ఇతర గృహోపకరణాలపై గరిష్టంగా డెబ్బై శాతం వరకు ధరలు తగ్గించబడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని దుకాణాల్లో ఈ ఆఫర్లు ఈ నెల చివరి వరకు అందుబాటులో ఉంటాయి. ప్రత్యేకంగా ల్యాప్‌టాప్‌లపై వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నారు. గేమింగ్ మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత పరికరాలపై ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లు మరియు సులభ వాయిదా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

## హ్యుందాయి క్యాంపైన్ తో కొత్త వెర్నా ప్రమోషన్





హ్యుందాయి మోటార్ ఇండియా కొత్త హ్యుందాయి వెర్నా కోసం 'యువతను గౌరవించండి' బ్రాండ్ క్యాంపైన్ ప్రారంభించింది. ఈ క్యాంపైన్ నూతన, ధైర్యవంతమైన, ఆత్మవిశ్వాసం గల తరం – ప్రత్యేకంగా జెన్ జెడ్ – ఆశయాలను, వ్యక్తిత్వాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. టీవీ సీపీ లో యువత స్ఫూర్తిదాయక క్షణాలు, ధైర్యం, సమర్పణ ద్వారా గౌరవాన్ని సంపాదించడాన్ని చూపిస్తూ వెర్నా యొక్క ఆధునిక డిజైన్, టెక్నాలజీ, ప్రదర్శనను ప్రతిబింబిస్తుంది. క్యాంపైన్ డిజిటల్, సోషల్, ఓటిటి, సినిమా మరియు సీటీవీ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయబడుతుంది. ఈ విధంగా, కొత్త వెర్నా యువతలో ఆకర్షణ, గౌరవం మరియు ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది.

## ఐటీ, ఏఐ, ఇంజనీరింగ్ రంగంలో టిసిఎస్-ఎబిబి భాగస్వామ్యం




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) మరియు ఎబిబి మధ్య మేమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ సంతకం అయ్యింది, ఇది ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్స్, డిజిటల్ మరియు ఇండస్ట్రియల్ ఏఐ, ఇంజనీరింగ్ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరిచే విధంగా ఉంటుంది. భాగస్వామ్యం ద్వారా ఎబిబి యొక్క ఇలెక్ట్రిఫికేషన్, ఆటోమేషన్ లీడర్‌షిప్ మరియు టిసిఎస్ యొక్క ఏఐ, డేటా, ఇంజనీరింగ్ సామర్థ్యాలను కలిపి తదుపరి తరం ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్, ఫ్యాక్టరీ మోడర్నైజేషన్, డిజిటల్ ట్విన్స్, ఓటీ–ఐటీ కన్వర్జెన్స్ రంగాల్లో అభివృద్ధి సాధించబడుతుంది. ఈ భాగస్వామ్యం భారతదేశంలో టిసిఎస్ డేటా సెంటర్ విస్తరణకు మరియు ఎబిబి గ్లోబల్ ఇన్నోవేషన్స్ వేగవంతం చేయడానికి కీలకం అవుతుంది.

## ఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా ఉగాది ఆఫర్లు




ఈ ఉగాదిని (లేదా యుగాది) ఫ్లిప్‌కార్ట్‌తో మరింత సంతోషంగా చేసుకోండి. పండుగ అవసరాలకు ప్రత్యేక ఆఫర్లు, "ఉగాది" లేదా "యుగాది" అని విష్ చేయడం ద్వారా వెంటనే అన్‌లాక్ అవుతాయి. వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్‌లో గేమ్ ఆడి అదనపు ఆఫర్లు మరియు డిస్కౌంట్లను కూడా గెలుచుకోవచ్చు. పండుగ సీజన్ కోసం ఆసక్తికరమైన ఆన్‌లైన్ ఎక్స్‌పీరియన్స్ ఈ లింక్ ద్వారా పొందవచ్చు: https://ugadivsyugadideals.com/

## హైదరాబాద్ గృహ విక్రయాలు ఫిబ్రవరిలో వృద్ధి



ఫిబ్రవరి నెలలో హైదరాబాద్ నగరంలో గృహాల నమోదులు గత నెలతో పోలిస్తే గణనీయంగా పెరిగి మొత్తం 6,179 యూనిట్లు నమోదు అయ్యాయి, వీటి విలువ సుమారు 4,139 కోట్ల రూపాయలు కాగా, ప్రీమియం గృహాల డిమాండ్ ఇంకా బలంగా కొనసాగుతోంది. ఒక కోటి రూపాయలకంటే ఎక్కువ విలువ కలిగిన ఇళ్లు మొత్తం నమోదుల్లో 18 శాతం ఉండగా, మొత్తం విలువలో దాదాపు సగం వాటా పొందాయి. తక్కువ ధర గల ఇళ్లలో కూడా కొంత వృద్ధి కనిపించినప్పటికీ మధ్యస్థ ధర గల గృహాల డిమాండ్ తగ్గింది. ముఖ్యంగా గచ్చిబౌలి, నర్సింగి వంటి ఐటి ప్రాంతాలు ప్రీమియం గృహాలకు కేంద్రాలుగా నిలిచాయి. మొత్తం మార్కెట్‌లో ధరలు సుమారు 2 శాతం పెరిగి, కొనుగోలుదారులు పెద్ద పరిమాణం మరియు అధిక సౌకర్యాల గల ఇళ్లవైపు ఆకర్షితులవుతున్నారు.

## మహీంద్ర హెచ్‌పీసీఎల్ ఒప్పందం విద్యుత్ వాహన మౌలిక వసతులు

మహీంద్ర సంస్థకు చెందిన చార్జ్ ఇన్ మరియు హెచ్‌పీసీఎల్ కలిసి దేశవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ పంపుల్లో విద్యుత్ వాహన ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హెచ్‌పీసీఎల్ విస్తృత పంప్ నెట్‌వర్క్‌ను వినియోగించి వేగవంతమైన ఛార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయబడతాయి, దీని వల్ల వినియోగదారులకు సులభమైన మరియు నమ్మదగిన సేవలు అందుతాయి. ముఖ్యంగా అధిక సామర్థ్యం గల ఛార్జర్లు ఉపయోగించడం ద్వారా నాలుగు చక్రాల విద్యుత్ వాహనాల ఛార్జింగ్ సమయం తగ్గించబడుతుంది. ఈ చర్య దేశంలో పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించడమే కాకుండా విద్యుత్ వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది.

## హ్యుందాయ్ కళాకారులకు గ్రాంట్లు సామాజిక మార్పు




హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన 'ఆర్ట్ ఫర్ హోప్' కార్యక్రమం ఐదవ సీజన్‌లో దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎంపికైన 50 మంది కళాకారులు మరియు కళా సమూహాలకు మొత్తం 60 లక్షల రూపాయల గ్రాంట్లు అందజేయగా, మొత్తం ఐదు సీజన్లలో 200 మంది కళాకారులకు 2.3 కోట్ల రూపాయలకు పైగా సహాయం అందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా 25,000 మందికి పైగా కళాకారులు లాభపడి, గ్రామీణ కళాకారులు నుండి డిజిటల్ సృష్టికర్తల వరకు విభిన్న ప్రతిభలకు ప్రోత్సాహం లభించింది. న్యూఢిల్లీ లోని ట్రావణ్కోర్ ప్యాలెస్‌లో మార్చి 20 నుండి 22 వరకు జరిగే ప్రదర్శనలో విజేతల కళా ప్రదర్శనలు, వర్క్‌షాపులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంచబడ్డాయి, ఈ కార్యక్రమం సామాజిక మార్పు మరియు సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడుతోంది.

## వన్‌ప్లస్ నార్డ్ బడ్స్ నాలుగు ప్రో విడుదల




వన్‌ప్లస్ సంస్థ నార్డ్ బడ్స్ నాలుగు ప్రో అనే కొత్త వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసింది, ఇవి శక్తివంతమైన శబ్ద నియంత్రణతో పాటు గంభీరమైన బాస్‌ను అందించేందుకు రూపొందించబడ్డాయి. ఈ పరికరంలో అధునాతన శబ్ద నిరోధక సాంకేతికతతో బయట శబ్దాన్ని గణనీయంగా తగ్గించి వినియోగదారులకు నిశ్శబ్ద అనుభవాన్ని ఇస్తుంది. అలాగే మెరుగైన డ్రైవర్‌లు మరియు ప్రత్యేక శబ్ద వ్యవస్థతో సంగీతం మరింత స్పష్టంగా, బలంగా వినిపిస్తుంది. తేలికపాటి రూపకల్పన, దీర్ఘకాల బ్యాటరీ సామర్థ్యం, వేగవంతమైన చార్జింగ్ వంటి లక్షణాలతో ఇది వినియోగదారులకు సౌకర్యవంతమైన ఉపయోగాన్ని అందిస్తుంది. అదనంగా అనేక స్మార్ట్ నియంత్రణలు మరియు ఆధునిక కనెక్టివిటీ సదుపాయాలతో ఈ పరికరం రోజువారీ వినియోగానికి అనుకూలంగా ఉంటుంది. ధర సుమారు నాలుగు వేల రూపాయలుగా నిర్ణయించబడింది మరియు ప్రారంభ ఆఫర్‌తో కొంత తక్కువ ధరలో లభిస్తుంది. వన్‌ప్లస్ నార్డ్ బడ్స్ 4 ప్రో మార్చి 23న అమ్మకానికి అందుబాటులోకి రానున్నాయి. దీని అసలు ధర రూ. 3,999 కాగా, పరిమిత కాల లాంచ్ ఆఫర్‌లో భాగంగా ఈ ఇయర్‌బడ్స్ ప్రత్యేక ప్రారంభ ధర అయిన రూ. 3,799కే లభిస్తాయి. ఇవి వన్‌ప్లస్.ఇన్, వన్‌ప్లస్ స్టోర్ యాప్, వన్‌ప్లస్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్స్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మరియు మింత్రా లలో అందుబాటులో ఉంటాయి. మరిన్ని వివరాల కోసం, వన్‌ప్లస్.ఇన్ ను సందర్శించండి.





# పిరికిపందలారా- అన్నీ గుర్తుపెట్టుకుంటాం'

■ నాటో దేశాలపై ట్రంప్ ఘాటు విమర్శలు ■ ఇరాన్ యుద్ధంలో చేరనందుకు నాటో మిత్రదేశాలపై ఆగ్రహం ■ పిరికివాళ్లను గుర్తుపెట్టుకుంటామంటూ హెచ్చరించిన ట్రంప్ ■ హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు నాటో దేశాలు రాకపోవడంపై ట్రంప్ అసహనం



వాషింగ్టన్ : ఇరాన్‌పై యుద్ధంలో తమకు సైనిక సాయం చేసేందుకు నో చెప్పిన నాటో కూటమి మిత్రదేశాలను పిరికిపందలుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్ పరిధిలోని హర్మూజ్ జలసంధి మార్గాన్ని సురక్షితంగా మార్చేందుకు సహకరించనందుకు నాటో దేశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పిరికిపందలను తాము గుర్తుంచుకుంటామంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. నాటో దేశాలు ముడి చమురు ధరలు పెరుగుతున్నాయని ఫిర్యాదులు చేయడానికి తప్ప, హర్మూజ్ జలసంధిని తెరిపించడానికి ముందుకు రావడం లేదన్నారు. గతంలో నాటోకు తామెన్నో సహాయాలు చేశామని, అయినా ఇరాన్ అణ్వస్త్రాన్ని తయారు చేయకుండా అడ్డుకునే తమ ఆపరేషన్‌కు సైనిక సాయం చేయడం లేదని ట్రంప్ పేర్కొన్నారు.

# 300 బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్స్‌పై నిషేధం



దిల్లీ: అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్స్‌పై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. 300 బెట్టింగ్ వెబ్‌సైట్లు, యాప్స్‌పై నిషేధం విధించింది. వీటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్, బెట్టింగ్ ఎక్స్ఛేంజీలు, సట్టా/మట్కా గ్యాంబ్లింగ్ నెట్‌వర్క్‌లు, రియల్‌మనీ కార్డ్-కెసినో గేమ్ యాప్స్ ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు ఇలాంటి 8,400 వెబ్‌సైట్లు, యాప్స్‌ను నిషేధించింది. బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం కారణంగా యువత పెడదోవ పట్టడం, ఆర్థికంగా చితికిపోతున్నట్లు గ్రహించిన కేంద్ర ప్రభుత్వం.. గతేడాది అక్టోబర్‌లో ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025ను తీసుకొచ్చింది. నగదుతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించింది. ఈ చట్టం అమల్లోకి వచ్చాక 4900 వెబ్‌సైట్లు/యాప్‌లపై చర్యలు చేపట్టింది.

# బ్రిటన్ వీసా ఛార్జీల పెంపు..

## ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి





న్యూఢిల్లీ : పర్యాటకులతో పాటు ఉన్నత చదువుల కోసం బ్రిటన్‌కు వెళ్లే విద్యార్థులపైనా ఇకపై మరింత ఆర్థిక భారం పడనుంది. స్టూడెంట్, విజిటర్ సహా అన్ని కేటగిరీల వీసా ఫీజులను పెంచుతున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించింది. వీసా, సెటిల్మెంట్, స్పాన్సర్ లైసెన్స్ ఫీజుల కొత్త ఛార్జీలు ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు హోమ్ ఆఫీస్ ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తుల రుసుములు సుమారు ఆరు నుంచి ఏడు శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపింది. కొత్త విధానం ప్రకారం.. మూడేళ్ల స్కిల్డ్ వర్కర్ (కార్మిక) వీసా దరఖాస్తు రుసుము 769 పౌండ్ల నుంచి 819 (రూ.1,02,470) పౌండ్లకు పెరగనుంది. మూడేళ్లకు పైగా ఉండే దరఖాస్తుల రుసుము 1519 నుంచి 1618 (రూ.2,02,437) పౌండ్లకు పెరగనుంది. విద్యార్థి వీసాల పైనా ఈ పెరుగుదల ప్రభావం కనిపించనుంది. విద్యార్థి వీసా రుసుములు 524 పౌండ్ల నుంచి 558 (రూ.69,814) పౌండ్లకు పెరగనున్నాయి. ఆరు నెలల విజిటర్ వీసా ఛార్జీ 127 పౌండ్ల నుంచి 135 (రూ.16,890) పౌండ్లకు పెరుగుతుంది. స్పాన్సర్ లైసెన్స్, ఈటీఏ(జూరా) ఛార్జీలు సవరించినట్లు బ్రిటన్ వెల్లడించింది.

# హర్మూజ్‌కు ప్రత్యామ్నాయం లేదా..?

## ఎర్ర సముద్రం వైపు చూస్తున్న గల్ఫ్ దేశాలు

## ఈ మార్గమూ పరిష్కారం కాదంటున్న నిపుణులు




న్యూఢిల్లీ: పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మూతపడటంతో సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాలు తమ చమురు, సహజవాయువుల ఎగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలపై తీవ్రంగా అధ్యయనం చేస్తున్నాయి. అందులో ఎర్ర సముద్ర మార్గం కూడా ఉంది. అయితే ఇది హర్మూజ్‌కు ప్రత్యామ్నాయం కాదంటున్నారు నిపుణులు.

హర్మూజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 నుంచి 21 మిలియన్ బ్యారెళ్ల చమురు అంతర్జాతీయ మార్కెట్లకు అందుతోంది. యుద్ధం కారణంగా అందులో చాలా భాగం ఆగిపోయింది. ఒక్క చమురే కాదు.. ప్రస్తుత దాడుల కారణంగా ప్రపంచానికి ఈ ప్రాంతం నుంచి సరఫరా అయ్యే ఐదో వంతు సహజవాయువు రవాణా కూడా నిలిచిపోయింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గల్ఫ్‌లోని కొన్ని దేశాలు ఎర్ర సముద్రం వైపు చూస్తున్నాయి.

సౌదీ అరేబియా: తన దేశం గుండా వెళ్లే 'ఈస్ట్-వెస్ట్ పైప్‌లైన్' ద్వారా చమురును పర్షియన్ గల్ఫ్ నుంచి ఎర్ర సముద్రం తీరానికి తరలిస్తోంది. అయితే ఈ పైపులైన్ సామర్థ్యం రోజుకు 5-7 మిలియన్ బ్యారెళ్లు మాత్రమే. హర్మూజ్ ద్వారా వెళ్లే చమురులో ఇది కేవలం మూడో వంతు. మిగిలిన చమురును తరలించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అంతగా లేవు.

యూఏఈ: 'హబ్షాన్-ఫుజైరా పైప్‌లైన్' ద్వారా హర్మూజ్ జలసంధిని తాకకుండా నేరుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్‌కు చమురును పంపుతోంది. ఫుజైరాకు చేరుకున్న చమురును హిందూ మహా సముద్రం ద్వారా భారత్, చైనా, జపాన్‌కు పంపించొచ్చు. ఈ పైప్‌లైన్ సామర్థ్యం కూడా 1.5 నుంచి 1.8 మిలియన్ల బ్యారెళ్లు మాత్రమే.

ఇరాక్: ఈ దేశం కూడా ప్రస్తుత సంక్షోభం నుంచి బయటపడటానికి మార్గాలను అన్వేషిస్తోంది. ఎర్ర సముద్రం చేరడానికి ఈ దేశానికి మార్గాలు లేవు. దేశ ఉత్తర ప్రాంతంలోని కిర్కుక్-సిహాన్ పైపులైన్‌ను పునరుద్ధరించి తుర్కియేకు చమురును పంపాలని ఇరాక్ భావిస్తోంది. అయితే దీని ద్వారా తరలివెళ్లేది కూడా చాలా తక్కువే.

పైప్‌లైన్లు: గల్ఫ్ దేశాలైన కువైట్, ఖతార్, ఇరాక్ (దక్షిణ ప్రాంతం) తమ చమురును ఎగుమతి చేయడానికి పూర్తిగా హర్మూజ్ జలసంధిపైనే ఆధారపడి ఉన్నాయి. ఎర్ర సముద్రానికి అనుసంధానించే పైప్‌లైన్లు ఈ దేశాలకు లేవు.

అంత సురక్షితమూ కాదు: హర్మూజ్ జలసంధి ప్రస్తుతం తీవ్ర దాడులతో సతమతమవుతోంది. ఎర్ర సముద్రం పరిస్థితి కూడా దాదాపు అంతే. ప్రస్తుతం దాడులు జరగకపోయినా గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో జరిగిన దాడులు ప్రపంచ చమురు వాణిజ్యాన్ని అతలాకుతలం చేశాయి. గాజాలో పాలస్తీనియన్లకు మద్దతుగా ఎర్ర సముద్రంలో పయనించే వాణిజ్య నౌకలపై యెమెన్‌లోని హూతీలు దాడులు చేశారు. హూతీ తిరుగుబాటుదారులు ఇరాన్‌కు గట్టి మద్దతుదారులు. ప్రస్తుత పరిస్థితుల్లో వారు వ్యూహాత్మకంగా మౌనంగా ఉన్నారు. హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయంగా ఎర్ర సముద్రాన్ని వినియోగించేందుకు గల్ఫ్ దేశాలు ప్రయత్నిస్తే.. హూతీలు ప్రస్తుత మౌనం వీడి ఇరాన్‌కు మద్దతుగా రంగంలోకి దిగే అవకాశాలను కొట్టి పారేయలేం. అదే జరిగితే ఎర్ర సముద్రంలోనూ చమురు మంటలు ఎగసిపడే అవకాశం ఉంది. అది ప్రస్తుత సంక్షోభాన్ని మరింత తీవ్రస్థాయికి తీసుకెళుతుందంటున్నారు.

# తెరుచుకోనున్న లిపులేఖ్ పాస్

■ భారత్, చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం షురూ ■ ఇండియా-చైనా బోర్డర్ ట్రేడ్ ఓపెన్ పునర్‌ప్రారంభం ■ జూన్‌లో- వాణిజ్యం ప్రారంభమయ్యే ఛాన్స్ ■ ఇరుదేశాల అధికారులు నిరంతర సమీక్షలు



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని సరిహద్దు జిల్లా పిథోర్‌గడ్‌లో ఉన్న లిపులేఖ్ కనుమను భారత్- చైనా సరిహద్దు వాణిజ్యం కోసం త్వరలో తెరవనున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత 2026లో ఈ సంప్రదాయ సరిహద్దు వాణిజ్యాన్ని పునర్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ అంశంపై పిథోర్‌గడ్ జిల్లా కలెక్టర్ ఆశిశ్ కుమార్ భట్గైన్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రాబోయే వాణిజ్య సీజన్ కోసం జరుగుతున్న సన్నాహాలను సమీక్షించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు భారత్-చైనా సరిహద్దు వాణిజ్యం కోసం కార్యాచరణ ప్రణాళికను అధికారులు ఖరారు చేస్తున్నారు.

సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ఈ వాణిజ్యం చాలా కీలకం

ఈ వాణిజ్యం కేవలం ఆర్థిక కార్యకలాపం మాత్రమే కాదని, సరిహద్దు ప్రాంతాల ప్రజల సామాజిక, సాంస్కృతిక జీవితంతో ఇది గాఢంగా ముడిపడి ఉందని అధికారులు తెలిపారు. భారత్- చైనాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం లిపులేఖ్ కనుమ ద్వారా వాణిజ్యం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరగాల్సి ఉందని పేర్కొన్నారు. అయితే, హిమాలయ ప్రాంతంలోని కఠినమైన భూభాగం, వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ కాలపరిమితి మారే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే ఈ బోర్డర్ ట్రేడ్‌లో పాల్గొనే వ్యాపారులకు వాణిజ్య పాస్‌లు జారీ చేసే ఏర్పాట్లపై కూడా సమావేశంలో చర్చించామని స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే 2026లో కూడా వ్యాపారులకు వాణిజ్య పాస్‌లు జారీ చేస్తామని చెప్పారు. గతేడాది సుమారు 265 మంది వ్యాపారులకు పాస్‌లు మంజూరు చేశామని వివరించారు. వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడం పట్ల పెరిగిన ఉత్సాహం కారణంగా ఈ ఏడాది దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే, వాణిజ్య కాలాన్ని పొడిగించాలని పిథోర్‌గడ్ జిల్లా కలెక్టర్ ఆశిశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. తద్వారా ఎక్కువ మంది వ్యాపారులు లబ్ధి పొందగలరని, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువ కాలం కొనసాగగలవని ఆశిశ్ కుమార్ అభిప్రాయపడ్డారు. మరోవైపు, వాణిజ్య కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు బ్యాంకింగ్, కస్టమ్స్ ఏర్పాట్ల గురించి కూడా అధికారులు చర్చించారు. ధార్చులా ప్రాంతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నగదు, కరెన్సీ మార్పిడి సౌకర్యాలను అందిస్తుందని పిథోర్‌గడ్ జిల్లా అడిషనల్ కలెక్టర్ యోగేంద్ర సింగ్ తెలిపారు.

**ఎగుమతులు, దిగుమతులు ఏయే వస్తువులంటే?**

లిపులేఖ్ కనుమ ద్వారా చైనా నుంచి ఉన్ని, పష్మినా, ఉప్పు, బోరాక్స్, పట్టు, వెన్న, యాక్ హెయిర్, తోలు వంటివాటిని భారత్ దిగుమతి చేసుకుంటుంది. చైనాకు వస్త్రాలు, దుప్పట్లు, సుగంధ ద్రవ్యాలు, డ్రై ఫ్రూట్స్, కూరగాయలు, రాగి ఉత్పత్తులు, వ్యవసాయ పనిముట్లు, స్టేషనరీ, పాదరక్షలు, వంట నూనెలు వంటి వస్తువులను ఎగుమతి చేస్తుంది. ఈ వాణిజ్యం స్థానిక ఉపాధి అవకాశాలను పెంచుతుంది. అంతేకాకుండా సరిహద్దు ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తుంది.

అలాగే లిపులేఖ్ కనుమ ద్వారా భారత్- చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం జరగనున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిశ్ కుమార్ నొక్కి చెప్పారు. వ్యాపారులు, అధికారుల మధ్య సమన్వయం ఉండేలా చూసేందుకు సరిహద్దు ప్రాంతాలలో నెట్‌వర్క్ కనెక్టివిటీని బలోపేతం చేయాలని బీఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, వసతి, తాగునీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక సౌకర్యాల కోసం సకాలంలో ఏర్పాట్లు జరిగేలా చూడాలని కూడా సంబంధిత శాఖలను కోరారు. గుంజి ప్రాంతంలో మరుగుదొడ్లు, ప్రాథమిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని జిల్లా పంచాయతీ, పర్యాటక శాఖను ఆదేశించారు.

**'ఈ వాణిజ్యం సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి చోదకం'**

భారత్-చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం పునర్‌ప్రారంభం కేవలం వస్తువుల మార్పిడికి మాత్రమే పరిమితం కాదని, ఇది సరిహద్దు ప్రాంతాల అభివృద్ధికి కూడా కీలక చోదకమని అధికారులు తెలిపారు. ఇది స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తుందని, పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందన్నారు. మరోవైపు, 2026 వాణిజ్య సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**అసలేంటి లిపులేఖ్ పాస్?**

లిపులేఖ్ పాస్‌కు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. 1962 భారత్-చైనా యుద్ధం తర్వాత దీనిని మూసివేశారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు భారత్- చైనా సరిహద్దు వాణిజ్యం నిలిచిపోయింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం తర్వాత 1991లో లిపులేఖ్ కనుమ ద్వారా వాణిజ్యం తిరిగి ప్రారంభమైంది. అయితే, 2020లో కొవిడ్ విజృంభణ, ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కారణంగా ఈ కనుమ ద్వారా జరుగుతున్న సరిహద్దు వాణిజ్యం ప్రభావితం అయ్యింది. ఆ తర్వాత 2024లో లిపులేఖ్ పాస్ గుండా పరిమిత స్థాయిలో సరిహద్దు వాణిజ్య కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి.

# బంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు'

■ తృణమూల్‌మేనిఫెస్టోను విడుదల చేసిన మమతా బెనర్జీ
■ బంగాల్‌లోకి కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవడం, బంగాల్ ఉనికిని కాపాడటం లక్ష్యం




కోల్‌కతా : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ మేనిఫెస్టోను సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. 'బంగాల్ ప్రజలకు దీదీ 10 హామీలు' శీర్షికన ఈ మేనిఫెస్టో బుక్‌లెట్‌ను రూపొందించారు. ఈసందర్భంగా శుక్రవారం కోల్‌కతాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మేనిఫెస్టో ప్రజా కేంద్రకంగా ఉంటుందని ప్రకటించారు. బంగాల్‌లోకి కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని అడ్డుకోవడం, బంగాల్ ఉనికిని కాపాడటం తమ పార్టీ లక్ష్యాలని ఆమె వెల్లడించారు. బంగాల్ ఎన్నికల తర్వాత నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్ (ఎన్‌ఆర్‌సీ), జన గణన పేర్లతో ప్రజల పౌరసత్వాలను లాక్కునే యత్నాన్ని కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దీదీ ఆరోపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను ఆమె కోరారు.

**టీఎంసీ మేనిఫెస్టోలోని 10 హామీలివే!**

లక్ష్మీర్ భండార్ స్కీం ద్వారా మహిళలకు ప్రతినెలా అందించే ఆర్థిక సహాయం మరో రూ.500 పెంపు. ఈ ఎన్నికల్లో టీఎంసీ గెలిస్తే, లక్ష్మీర్ భండార్ స్కీం ద్వారా జనరల్ కేటగిరీ మహిళలకు ప్రతినెలా రూ.1,500, ఎస్సీ,ఎస్టీ మహిళలకు ప్రతినెలా రూ.1,700 సాయం.

నిరుద్యోగ యువతకు బంగ్లార్ యుబ సాథీ స్కీం ద్వారా ప్రతినెలా రూ.1,500 భత్యాన్ని అందించడాన్ని కొనసాగిస్తారు.

రైతులు, కౌలు రైతులకు చేయూతను అందించడానికి రూ.30వేల కోట్లతో వ్యవసాయ బడ్జెట్

ప్రతీ కుటుంబానికి పక్కా ఇళ్ల నిర్మాణం

అన్ని ఇళ్లకు పైప్‌లైన్ల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా

ఆరోగ్య సంరక్షణ సేవలను ఇంటింటికి తీసుకెళ్లేందుకు ప్రతి ఏటా దువారే చికిత్సా క్యాంపుల నిర్వహణ

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన

తూర్పు భారతదేశంలో ట్రేడ్ హబ్‌గా బంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం, ఇందుకోసం ఆధునిక రవాణా వసతుల కల్పన, గ్లోబల్ ట్రేడ్ సెంటర్ నిర్మాణం.

వృద్ధాప్య పెన్షన్లను ఇవ్వడాన్ని కొనసాగిస్తూనే, వాటిని మరింత మందికి మంజూరు చేయడం.

బంగాల్ రాష్ట్రంలో ఏడు కొత్త జిల్లాల ఏర్పాటు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో విస్తరణ చేయడం.

సంతోషపు వెలుగులు ప్రతీ ఇంటికి చేరాలి!

"నేను బంగాల్ ప్రజలకు 10 హామీలను ఇస్తున్నాను. తప్పకుండా వీటిని రాబోయే ఐదేళ్ల పాటు అమలు చేస్తాను. రాష్ట్రంలోని గడపగడపకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను చేరుస్తాను. ఇందుకోసం ప్రతీ బ్లాక్ పరిధిలో దువారే చికిత్సా క్యాంపులను ఏర్పాటు చేస్తాం. బంగాల్ రాష్ట్ర అభివృద్ధి చక్రాలు ఎలాంటి అంతరాయం లేకుండా తిరిగేందుకు దోహదం చేసేలా మా మేనిఫెస్టోను రూపొందించాం. సంతోషపు వెలుగులు బంగాల్‌లోని ప్రతీ ఇంటికి చేరాలి అనేది మా లక్ష్యం" అని ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో సీఎం మమతా బెనర్జీ తెలిపారు.

**బంగాల్‌లో అనధికారిక రాష్ట్రపతి పాలన**

"ఈ ఎన్నికల్లో బీజేపీకి అనుకూల వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బదిలీ ప్రక్రియను ఈసీ చేస్తోంది. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోకి డబ్బు, ఆయుధాలను తరలించేందుకు, బీజేపీ సూచనల మేరకు అధికారులను ఈసీ బదిలీ చేస్తోంది. ఈసీ చర్యలన్నీ చూస్తుంటే, బంగాల్‌లో అనధికారిక రాష్ట్రపతి పాలనను అమలు చేస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఈసీ, కేంద్ర ప్రభుత్వం కలిసి ఈ పరిస్థితిని సృష్టించాయి. ఎన్నికల్లో ఓటమి తప్పదనే విషయాన్ని గ్రహించబట్టే బీజేపీ ఇవన్నీ చేయిస్తోంది. ఇలా చేయడం సిగ్గుచేటు. అధికారుల బదిలీలకు ఒక పరిమితి అనేది ఉంటుంది. కానీ ఈసారి అన్ని శాఖల ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇలాంటప్పుడు ఒకవేళ ప్రజలకు రేషన్ సరుకులు అందకుంటే, వాళ్లు ఎవరి దగ్గరకు వెళ్లాలి? ఇప్పుడు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన వాళ్లకు ఈ రాష్ట్రం కానీ, క్షేత్రస్థాయి పరిస్థితులు కానీ తెలియవు" అని సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు.

**10 లక్షల మంది పేర్లు ఓటర్ల జాబితాల నుంచి తొలగింపు**

"ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రత్యేకించి ఒక నిర్దిష్ట సామాజిక వర్గం ప్రజలను వివక్షాపూరితంగా టార్గెట్ చేస్తున్నారు. దాదాపు 60 లక్షల మంది ఎస్ఐఆర్ దరఖాస్తులపై విచారణ జరపగా, 22 లక్షల దరఖాస్తులనే ఆమోదించారని నేను విన్నాను. ఇంచుమించు 10 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగించారట. ఈ గణాంకాలను క్రాస్ చెక్ చేయాల్సి ఉంది" అని సీఎం మమతా బెనర్జీ చెప్పారు.

**బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా 'పునర్విభజన'**

"వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా, రాష్ట్రంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కుట్రపన్నాయి. ఈ ఎన్నికల తర్వాతే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను మొదలుపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ ప్రక్రియ జరిగితే రాజకీయ ప్రాతినిధ్య గణాంకాలు మారిపోతాయి. వచ్చే ఎన్నికల్లో బీజేపీని కేంద్రంలో అధికారంలోకి రానివ్వం. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపర్చడం, పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాలను చేకూర్చడాన్నే బీజేపీ పనిగా పెట్టుకుంది. రైల్వేలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే ప్రక్రియను మొదలుపెట్టింది. భారతదేశాన్ని లూటీ చేసి విదేశాలకు పారిపోయిన వాళ్లకూ ప్రభుత్వరంగ సంస్థలను అప్పగించే యత్నాలు జరుగుతున్నాయి. బీజేపీ రాజకీయ టార్గెట్‌లో బంగాల్ ఉంది. దేశంలో బలమైన రాష్ట్రంగా బంగాల్ ఉండాలని ఆ పార్టీ కోరుకోవడం లేదు. బీజేపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ఈ ఎన్నికలే సరైన సమయం. ఈ దేశాన్ని మనం మోదీ నుంచి కాపాడాలి. బంగాల్ ప్రజలు తప్పకుండా బీజేపీకి ధీటైన సమాధానాన్ని ఇస్తారు" అని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తెలిపారు.

సీఎం లెటర్ హెడ్‌ను వాడినందుకు మమతపై చర్యలు తీసుకోవాలి : సువేందు

రాజకీయ ప్రత్యుత్తరాల కోసం సీఎం లెటర్ హెడ్‌ను వినియోగించడం ద్వారా ఎన్నికల కోడ్‌ను సీఎం మమతా బెనర్జీ ఉల్లంఘించారని విపక్ష నేత (బీజేపీ) సువేందు అధికారి ఆరోపించారు. ఆమెపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం పూర్వ మెదినీపూర్ పరిధిలోని మహిసాదళ్ పట్టణంలో విలేకరుల సమావేశంలో సువేందు అధికారి మాట్లాడారు. గురువారం రోజు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు సీఎం లెటర్ హెడ్‌తో మమతా బెనర్జీ రాసిన లేఖపై ఆయన మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ప్రభుత్వ పాలనాపరమైన విధులు, పార్టీ రాజకీయాలను ఏకకాలంలో వినియోగించడం కుదరదన్నారు. సీఎం లెటర్ హెడ్‌ను కూడా వినియోగించకూడదని సువేందు అధికారి తెలిపారు. కావాలంటే టీఎంసీ పార్టీ లెటర్ హెడ్‌పై మమతా బెనర్జీ ఏదైనా, ఎంతైనా రాసుకోవచ్చని సూచించారు.

**ఈసీకి సువేందు ప్రశ్నలు**

రాష్ట్రంలోని బహిరంగ ప్రదేశాల్లో మమతా బెనర్జీ ఫొటోలతో ఉన్న ప్రభుత్వ హోర్డింగ్‌లు, ఫొటోగ్రాఫ్‌లు, బిల్ బోర్డ్‌లను తొలగించాలని ఎన్నికల సంఘాన్ని సువేందు అధికారి కోరారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా, చాలాచోట్ల అవి అలాగే ఉన్నాయన్నారు. ఇంకా వాటిని ఎందుకు తొలగించలేదని, ఏ భయంతో మమతా బెనర్జీకి ఈసీ ఈ అవకాశాలన్నీ ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. టీఎంసీ అభ్యర్థుల జాబితాలో రేప్ అభియోగాలు ఉన్నవారు, ఏళ్లతరబడి జైలుకు వెళ్లొచ్చిన వారి పేర్లు ఉన్నాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలాంటి అభ్యర్థుల జాబితాను ఏ పార్టీ కూడా విడుదల చేయలేదని సువేందు విమర్శించారు. అభ్యర్థుల ఎంపికపై టీఎంసీలో అంతర్గత అసమ్మతి ఉందన్నారు. బీజేపీ అభ్యర్థుల్లో 50 శాతం మంది క్షేత్రస్థాయి కార్యకర్తలే అని ఆయన తెలిపారు.

# కువైట్‌లోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రంపై ఇరాన్ దాడి

■ శత్రువుల భద్రతను దెబ్బతీయాలని ఖమేనీ పిలుపు ■ ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఘాటు హెచ్చరికలు ■ కువైట్, బహ్రెయిన్, సౌదీపై డ్రోన్ దాడులు- టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు ■ అమెరికా అదనపు మెరైన్లు, యుద్ధనౌకల మోహరింపు



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఘర్షణలు ఇప్పుడు గల్ఫ్ దేశాల వరకు కూడా విస్తరించాయి. డ్రోన్ దాడులు, వైమానిక దాడులు, సైనిక కదలికలు ఒకదాని వెంట ఒకటి జరుగుతుండటంతో పరిస్థితి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ శత్రు దేశాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శత్రువుల భద్రతను దెబ్బతీయాలని పిలుపునిస్తూ ఆయన పేరుతో ఒక ప్రకటన విడుదలైంది. ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌ను ఇజ్రాయెల్ హతమార్చిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఘర్షణలో మొదటి రోజే ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందినట్లు సమాచారం. అనంతరం ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన ఇప్పటివరకు ప్రజల ముందుకు రాలేదు. దాడుల్లో గాయపడి ఉండవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆయన సందేశాలు ప్రకటనల రూపంలోనే వెలువడుతున్నట్లు భావిస్తున్నారు.

ఇక గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. కువైట్‌లోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం మినా అల్-అహ్మదీపై ఇరాన్ వరుసగా డ్రోన్ దాడులు చేసింది. రంజాన్ సందర్భంగా జరిగిన ఈ దాడుల్లో భారీ అగ్నిప్రమాదం సంభవించినప్పటికీ ప్రాణనష్టం జరగలేదని కువైట్ అధికారులు తెలిపారు. అదే సమయంలో కువైట్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పైనా ఇరాన్ దాడులు చేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో జరిగిన నష్టంపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడ కాలేదు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన మౌలిక సదుపాయాలన్నీ తమ లక్ష్యమని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ స్పష్టం చేసింది.

ఇరాన్ దాడుల ప్రభావం బహ్రెయిన్ వరకు కనిపించింది. అక్కడ ఓ గిడ్డంగి డ్రోన్ దాడితో అగ్నికి ఆహుతైంది. అయితే ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. మరోవైపు సౌదీ అరేబియా తమ గగనతలంలోకి వచ్చిన నాలుగు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రకటించింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇరాన్ ప్రజలు నౌరూజ్ పండుగను జరుపుకుంటున్న వేళ రాజధాని టెహ్రాన్‌పై భారీ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో పలువురు మృతిచెందినట్లు సమాచారం. ఇరాన్ మిలిటరీ కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేశామని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి.

మరోవైపు అమెరికా కూడా పరిస్థితిని దగ్గరగా గమనిస్తూ సైనిక బలగాలను మోహరించేందుకు సిద్ధమైంది. ఇరాన్‌పై చర్యల కోసం అదనంగా 4వేల మంది మెరైన్లు, నావికులను పంపే యోచనలో ఉంది. అలాగే పలు యుద్ధనౌకలను పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా పశ్చిమ తీరంలో నుంచి బయలుదేరిన బాక్సర్ యాంఫిబియస్ రెడీ గ్రూప్‌లో ఆధునిక ఆయుధాలతో కూడిన యుద్ధ సామగ్రి ఉంది. ఇందులో ఎఫ్-35 యుద్ధవిమానాలు, క్షిపణులు, యాంఫిబియస్ వాహనాలు ఉన్నాయి. ఇప్పటికే 2500 మంది మెరైన్లు, యుఎస్‌ఎస్ ట్రిపోలీ యుద్ధనౌకను పశ్చిమాసియాకు పంపింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు మరింత తీవ్రతరం అవుతున్నాయి. తాజా దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌కు చెందిన అధికార ప్రతినిధి జనరల్ అలీ మొహమ్మద్ నైనీ మృతి చెందినట్లు ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో ఐఆర్‌జీసీ మరోసారి ఘాటు హెచ్చరికలు జారీ చేసింది. శత్రువులు పూర్తిగా అలసిపోయే వరకు యుద్ధం కొనసాగుతుందని ప్రకటించింది. మొత్తంగా ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలు ఇప్పుడు ప్రాంతీయ యుద్ధానికి దారి తీసేలా మారుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గల్ఫ్ దేశాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఈసీ నియామక చట్టంపై పిటిషన్లు

## విచారణ నుంచి తప్పుకున్న సీజేఐ సూర్యకాంత్

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియమించే నియామక ప్యానెల్ నుంచి సీజేఐని తొలగిస్తూ తీసుకొచ్చిన ( ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023) చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్ల విచారణ నుంచి సీజేఐ సూర్యకాంత్ శుక్రవారం తప్పుకున్నారు. ఈ పిటిషన్లపై విచారణలో పాల్గొంటే తనపై ప్రయోజన వైరుధ్యం ఆరోపణలు వస్తాయని ఈ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు.

**సీజేఐ ఏమన్నారంటే?** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్ల (ఈసీ) (నియామకాలు, సర్వీసుల కండీషన్లు, పదవీ కాలం) చట్టం 2023లోని కొన్ని నిబంధనల చెల్లుబాటును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటిని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం విచారిస్తోంది. ఈ క్రమంలో ఈ పిటిషన్లపై విచారణ నుంచి తాను వైదొలుగుతున్నట్లు సీజేఐ సూర్యకాంత్ ప్రకటించారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశం లేని న్యాయమూర్తులు ఉన్న ధర్మాసనం ఈ కేసును విచారించడం సముచితమని అభిప్రాయపడ్డారు. అయితే పిటిషనర్లలో ఒకరి తరఫున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సీజేఐ సూర్యకాంత్ అభిప్రాయాన్ని సమర్థించారు. పక్షపాత భావనలు రాకుండా ఉండేందుకు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రేసులో లేని న్యాయమూర్తులు ఉన్న ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరపాలని అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ సూచనను అంగీకరిస్తూ ఏప్రిల్ 7న ఈ పిటిషన్‌ను మరో ధర్మాసనం ముందు జాబితా చేయాలని సీజేఐ సూర్యకాంత్ ఆదేశించారు. కొత్త ధర్మాసనంలో సీజేఐ పదవిని చేపట్టే రేసులో లేని న్యాయమూర్తులు ఉంటారని స్పష్టం చేశారు.

**అసలేంటి చట్టం? :** సీఈసీ, ఈసీల చట్టం 2023 రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సీజేఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉండేవారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి అవకాశం ఇచ్చారు. సీఈసీ, ఈసీల నియామక ప్యానెల్ నుంచి సీజేఐని మినహాయించడం నియామక ప్రక్రియ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తుందని సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్, అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌తో సహా పలువురు పిటిషనర్లు ఈ చట్టాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్ల విచారణ నుంచి సీజేఐ సూర్యకాంత్ తప్పుకున్నారు.

**ఎన్‌సీఈఆర్‌టీ వివాదం వేళ కేంద్రం కీలక కమిటీ :** కాగా, న్యాయవ్యవస్థలో అవినీతికి సంబంధించిన అంశాలు ఉన్న ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో అధ్యాయాన్ని సమీక్షించడానికి ఇద్దరు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు, ఒక మాజీ అటార్నీ జనరల్‌తో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్రం శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ఈ కమిటీలో సీనియర్ న్యాయవాది, మాజీ అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఇందు మల్హోత్రా, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రస్తుత జాతీయ న్యాయ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అనిరుద్ధ బోస్‌తో పాటు ఒక వైస్ ఛాన్సలర్ కూడా ఉన్నారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సీజేఐ సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చీ, విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనానికి తెలియజేశారు. "ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యపుస్తకంలో ఉన్న అధ్యాయాన్ని సమీక్షించడానికి కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో కేకే వేణుగోపాల్ సభ్యుడిగా ఉన్నారు. జస్టిస్ ఇందు మల్హోత్రా కూడా ఈ కమిటీలో ఉన్నారు. నేషనల్ జ్యుడీషియల్ అకాడమీకి చెందిన జస్టిస్ అనిరుద్ధ బోస్‌ను కూడా ఈ కమిటీలో భాగమే" అని సుప్రీంకోర్టు ధర్మాసనానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు.

# బడ్జెట్ సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి



● 20 26 వార్షిక బడ్జెట్ సమర్పణ ● అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్నాం ● ఆర్థిక క్రమ శిక్షణను పాటిస్తున్నాం ● మేం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నాం ● గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసింది ● అసెంబ్లీలో స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర శాసనసభకు 2026-27వార్షిక బడ్జెట్ ను శుక్రవారం సమర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రజా ప్రభుత్వంలో వరుసగా నాల్గవసారి 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ను ప్రవేశపెట్టే అవకాశం తనకు కల్పించిన తెలంగాణ ప్రజానీకానికి,ప్రభుత్వానికి, కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని పేర్కొన్నారు. డా.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ మా పాలన సాగిస్తున్నాం, తాము పాలకులం కాదు, ప్రజలకు సేవకులం అని అన్నారు. ప్రజలు మాకు అప్పగించిన ఈ అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి, ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకుపోతున్నాం అని అన్నారు. మనల్ని మనం తెలుసుకునే ఉత్తమ మార్గం ఏమిటంటే, ఇతరులకు సేవ చేయడంలో మనల్ని మనం మరిచిపోవడం అని ఆనాడు మహాత్మాగాంధీ చెప్పిన విషయాలను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఈ రెండేళ్ళ పాలనలో ప్రజలకు మేమిచ్చిన వాగ్దానాలను, వారు మాపై పెట్టుకున్న ఆశలను సంతృప్తికరమైన స్థాయిలో నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక వ్యవస్థల విధ్వంసాన్ని సరిచేస్తూ, పాత అప్పులను, వాటి వడ్డీలను కట్టుకుంటూనే పాలనను గాడిలో పెట్టామని, ఆర్థిక క్రమ శిక్షణను పాటిస్తూనే, ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలన్నదే మా లక్ష్యం. అందుకోసమే అహర్నిశలు శ్రమిస్తున్నాం అని అన్నారు. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ధీరోదాత్తుడు ఎన్నడూ తనకెదురైన అవరోధాలకు బెదరడు. అవరోధాలనే అవకాశాలుగా మలచుకొని ముందుకు సాగుతాడు. మేమెంచుకున్న లక్ష్యాలవైపు అడుగులేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయక ముందుకు సాగుతున్నాం అని స్పష్టం చేశారు.

ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం. ప్రతిపైసకు మేం కాపలాదారులుగా ఉంటున్నాం అని అన్నారు. ఆదర్శవంతమైన పాలనలో రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలబెడుతున్నాం అని తెలిపారు. సుస్థిర రాజకీయ వ్యవస్థ, పటిష్ఠమైన ప్రణాళిక, దూరదృష్టి, ప్రజలకు మేలుచేయాలనే పట్టుదల మమ్మల్ని నడిపిస్తున్నాయి. ప్రపంచ పరిస్థితులు ఏ విధంగా ఉన్నా... తెలంగాణ ప్రజానీకం పట్ల, వారి అభ్యున్నతి పట్ల అత్యున్నతమైన చిత్తశుద్ధితో ఈ బడ్జెట్ ను రూపకల్పన చేశామన్నారు. బడ్జెట్ అంటే సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు, ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు. బడ్జెట్ ప్రజల జీవనస్థితిగతుల మార్పుకు దోహదపడే లెక్కలు అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలను నిజం చేసే సంకల్ప పత్రమే ఈ బడ్జెట్. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అద్దం పట్టేలా దీన్ని రూపొందించాము. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, పారదర్శకతతో పాలన సాగిస్తున్నామన్నారు. గొప్పల కోసం మేం అబద్ధాలు చెప్పం. ఈ ప్రభుత్వం వాస్తవాల పునాదుల మీద పని చేస్తుందన్నారు. మభ్యపెట్టే మాయమాటలు చెప్పడం ప్రశ్నించిన వారిని దూషించడం మా నైజం కాదు. బాధ్యతతో ఎవరు ప్రశ్నించినా బాధ్యతతోనే వారికి సమాధానం చెబుతాం. అది ప్రజల పట్ల,ప్రజాస్వామ్యం పట్ల మాకున్న చిత్తశుద్ధి అని అన్నారు. అనేక సవాళ్ళు ఆర్థిక ఒత్తిడులను ఎదుర్కొన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం "బూడిదలో నుంచి ఫీనిక్స్ పక్షి మళ్ళీ లేచినట్లు" అభివృద్ధి దిశగా వడివడిగాముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంకల్పం, ప్రభుత్వ దృఢ నిశ్చయంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పకడ్బందీగాపునాదులు చేస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ లో రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య,ఆరోగ్యం, విద్యార్థులకు పౌష్టికాహారం,మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, తెలంగాణను సుస్థిరమైన అభివృద్ధి వైపుకి నడిపించేదిగా రూపొందించామని సగర్వంగా తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు.

# బడ్జెట్ అంకెల సంఖ్యలు కాదు

● ఆధ్యాత్మిక పర్యాటక రంగాల అభివృద్ధి ● యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి ● నూతన క్రీడా విధానానికి శ్రీకారం ● ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అక్షరాలు మాత్రమే కాదు... మన జీవితం. మన భవిష్యత్తు.కలలు కనే యువతకు భవిష్యత్తుపై ఆశ కల్పించడం ఆసరా కోసం చూసే బలహీనులను ఆదుకోవడం నీడలేని వారికి నీడకల్పించడం... పంటపొలాలకు నీళు పారించడం... ఫలసాయం పెంచడం కష్టపడే వారికి పని కల్పించడం ఇష్టపడేలా పాలన అందించడం ఒక్క మాటలో చెప్పాలంటే నేను ప్రతిపాదిస్తున్న ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశా దీపం అని పేర్కొన్నారు. అభివృద్ధికి,సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్భాటాలకు పోకుండా ఆర్థికక్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ప్రతిరూపం. పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇస్తున్న భరోసా అని అన్నారు. ఒకవైపు ఆర్థికపరమైన ఒడిదుడుకులు ఎన్ని ఎదురైనా, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఏమాత్రం నిధుల కొరత రాకుండా ఈ బడ్జెట్‌ను సమతుల్యంగా రూపొందించాం. పన్నుల భారంతో సామాన్యుడి పైన భారం మోపకుండా, ఉన్న వనరులను సద్వినియోగం చేస్తూ, కొత్త సంపదను సృష్టించి దానిని ప్రజలకు పంచడమే మా ప్రజా ప్రభుత్వ ఆర్థిక విధానం అని తెలిపారు. "పేదవాడి కన్నీరు తుడిచిన నాడే నిజమైన అభివృద్ధి"అన్న మహాత్మా గాంధీ మాటలనుఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఈ రెండేళ్ల మా పాలన, పదేళ్ల విధ్వంసాన్ని సరిదిద్దే పునాదిఈ బడ్జెట్. ఆ పునాదిపై ఒక సుందరమైన, సుసంపన్నమైన, ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించే బ్లూ ప్రింట్. ప్రతిపక్షాలు కేవలం విమర్శలకే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధికి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడంతో పాటుభక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధానలక్ష్యం. రాష్ట్ర దేవాదాయశాఖ తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థతో కలిసి రాష్ట్రంలో తొమ్మిది కొత్త పవిత్రయాత్రా సర్క్యూట్లను ప్రారంభించింది. ఈ యాత్రా సర్క్యూట్ ద్వారా భక్తులకు వసతి సదుపాయాలు, ప్రత్యేక దర్శనం, పర్యాటక సౌకర్యాలు అందించబడుతున్నాయి. యువతే రాష్ట్ర భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులు. వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, పారదర్శకనియామక ప్రక్రియద్వారా ఉపాధిఅవకాశాలను పెంపొందించారు. గత ఏడాది డిసెంబర్ 13, 2025 ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదిక అయింది. ప్రపంచ ఫుట్ బాల్ దిగ్గజం 'లియోన్ లేస్సి' హైదరాబాద్ గడ్డపైకి తీసుకురావడం ప్రభుత్వ దర్శన్ కథకు క్రీడల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి దోహదపడింది. ఈ చారిత్రాత్మక ప్రదర్శన మ్యాచ్ లో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది యువతలో అపూర్వమైన క్రీడాస్ఫూర్తిని రగిలించింది. అట్టడుగు స్థాయి నుండి ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఎంపికచేసిన లేదా ప్రతిభవంతులైన పిల్లలకు లియోన్ మెస్సి బృందంతో ప్రత్యేక ఫుట్ బాల్ లీక్ ను ఏర్పాటు చేశారు. ప్రపంచ స్థాయి ఆటగాళ్ల చేతుల మీదుగా ఆపిల్లలు శిక్షణపొందడం రేపటి తెలంగాణ క్రీడా భవిష్యత్తుకు వేసి నబలమైనపునాది. రాష్ట్రాన్ని 2047నాటికి దేశానికి స్పోర్ట్స్ క్యాపిటల్ గా మార్చేందుకు ఈ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. తెలంగాణ స్పోర్ట్స్ ఇంట్లో రాష్ట్ర నూతన క్రీడా విధానాన్ని ప్రభుత్వం ఆవిష్కరించింది. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికోసం 9 కీలక ఎంఓయూలు చేసుకున్న విషయాన్ని వెల్లడించారు. వివిధ క్రీడల్లో ప్రత్యేక శిక్షణతో పాటు క్రీడాకారులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. గురుకులాల్లోని విద్యార్థులను జల్లెడపట్టి ప్రతిభావంతులను ఎంపిక చేసి ప్రత్యేకంగా శిక్షణ అందించాలని మా ప్రభుత్వంనిర్ణయించింది అని తెలిపారు. రాష్ట్ర యువత క్రీడా రంగంలో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వీలుగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిజి.ఎం.సి. బాలయోగి హాకీ మైదానంలోప్రతిష్టాత్మక'మహిళలహాకీవరల్డ్కప్క్వాలిఫయర్స్'కుఆతిథ్యంఇవ్వడంతెలంగాణరాష్ట్రానికి దక్కిన అరుదైన గౌరవం. ఎనిమిది దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ టోర్నమెంట్ వేదిక కానున్నట్లు వెల్లడించారు. భారత మహిళలు హాకీ టీం ప్రపంచకప్ కి అర్హత సాధించింది. చిన్నవయసులోనేఅట్టడుగుస్థాయి (గ్రాస్‌రూట్) నుండి. ప్రతిభావంతులను గుర్తించి, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేలక్ష్యంగా పనిచేస్తోంది. ఇందులో భాగంగా, గత రెండేళుగా పారా స్పోర్ట్స్‌తో సహా 40 క్రీడావిభాగాల్లోసీఎంకప్ టోర్నమెంట్లను ప్రవేశపెట్టడం జరిగింది. విజేతలకునగదుబహుమతులుప్రదానంచేస్తున్నాం. అలాగే, విశేష ప్రతిభ కనబరిచిన పిల్లలనుగుర్తించి, వారికి ఉన్నతస్థాయి శిక్షణనుఅందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్నిసమగ్రంగా అభివృద్ధిచేయడానికి మా ప్రభుత్వం తెలంగాణ టూరిజం పాలసీ 2025--2030ను ప్రకటించి అమలు చేస్తున్నది. ఈ పర్యాటక విధానం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాలను విస్తరించడంమరియు స్థానిక కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈవిధానానికిప్రైవేటురంగంనుండివిశేషస్పందనలభించింది. తద్వారా 25,000 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు ప్రతిపాదనలదశలో ఉన్నాయి. చరిత్రలో మొదటిసారిగా హైదరాబాద్‌లో మిస్ వరల్డ్పోటీలు నిర్వహించడంతో ప్రపంచం దృష్టిని హైదరాబాద్ ను ఆకర్షించిందన్నారు. ఈ బడ్జెట్ లో పర్యాటక రంగానికి 1,224 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. పన్నెండేళ్లకు ఒకసారి అత్యంత పవిత్రంగా జరుపుకునే గోదావరి పుష్కరాలు తెలంగాణ రాష్ట్రంలో 2027 జూన్ 26 నుండి జూలై 7 వరకు జరగనున్నాయి. ఈ పవిత్ర దినాల్లో సుమారు 8 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా 'కుంభమేళా' తరహాలో ఈ పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పుష్కరాల నిర్వహణ మరియు రోడ్ల విస్తరణ, కొత్త ఘాట్ల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మంత్రి వర్యులు డి. శ్రీధర్ బాబు నేతృత్వంలో ఒక ప్రత్యేక క్యాబినెట్ సబ్-కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భక్తులకు సౌకర్యవంతమైనదర్శనం, భద్రత, రద్దీ నియంత్రణకోసం ఆధునికసాంకేతికతనువినియోగించేచర్యలు తీసుకుంటోంది. ఈ గోదావరి పుష్కరాల నిర్వహణ కొరకు ఈ బడ్జెట్ లో 500 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు.

# బీసీలు ఎక్కడ ఈ బడ్జెట్ ఎవరి కోసం?

● కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకెంతకాలం బీసీలను మోసం చేస్తాయి ● కామారెడ్డి డిక్లరేషన్ హామీనా? మోసమా? ● బీసీలు సంఘటితమై పోరాడితేనే ప్రభుత్వాలు దిగివస్తాయి ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన రూ.3,24,234 కోట్ల బడ్జెట్ బీసీలను పూర్తిగా నిరాశపరిచిందని బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ఆరోపించారు. తెలంగాణలో బీసీలు 56% జనాభా (ప్రభుత్వ కుల సర్వే ప్రకారం) అయినా ఈ బడ్జెట్‌లో వారి అభివృద్ధికి కేటాయింపులు చాలా తక్కువ అని అన్నారు. బీసీ శాఖకు కేటాయింపు: రూ.12,511 కోట్లు మాత్రమే?? మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.85% మాత్రమే!?(గత ఏడాది రూ.11,405 కోట్లు --- ఇప్పుడు కొంచెం పెరిగినా, జనాభా ప్రాతిపదికంగా ఇది ఏమాత్రం సరిపోదు.) ఆ కేటాయింపులనైనా పూర్తిగా ఖర్చు చేస్తారా? అది కూడా లేదన్నారు. బీసీ సబ్-ప్లాన్ లేదు, జనాభా ప్రాతిపా దికంగా వాటా లేదు, కుల గణన ఆధారంగా ప్రత్యేక కేటాయింపులు లేవు. ఇది సామాజిక న్యాయమా? బీసీలను పట్టించుకోకుండా బడ్జెట్ తయారు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ -హామీనా? లేక ఎన్నికల మోసమా? ప్రతి ఏడాది రూ.20,000 కోట్లు బీసీల కోసం ఖర్చు చేస్తామని చెప్పారు. కానీ రెండేళ్లలో రూ.5,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదు! ఇది అమలు లోపమా? లేక బీసీలంటే లెక్క లేని తనమా? సంక్షేమం అంటున్నారు --- ఫ్రీ బస్సులు, గ్యాస్, కరెంట్, పెన్షన్లు నిజమే. కానీ ఒక ప్రశ్న: ఎంతకాలం సబ్సిడీల మీదే బతకాలి? ఎప్పుడు బీసీలను సాధికారులుగా, స్వావలంబన పొందేవారిగా చేస్తారు? వృద్ధి అంటున్నారు --- ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు, కారిడార్లు... ఇవి ఎవరి కోసం అని ప్రశ్నించారు. బీసీలకు ఇండస్ట్రీలో వాటా లేదు, వ్యాపారంలో స్థానం లేదు, భూమి లేదు, ఆస్తి లేదు. ప్రభుత్వ ఉచితాల మీద ఆధారపడి బ్రతకడం తప్ప మరేమీ లేదు. కుల వృత్తులు ల వారు కనిపించరా అని ప్రశ్నించారు. కౌలు రైతులు, చిన్న రైతులు ఎక్కువగా బీసీలే. కానీ పాలసీలో "అందరూ రైతులే ఒకటే" అని చెప్పి, భూమి ఎక్కువ ఉన్న అగ్ర కులాల వారికి ఎక్కువ సబ్సిడీలు ఇస్తున్నారు. సంపదను వారికి దోచి పెడుతున్నారు కానీ ఎలాంటి భూమి లేని 50 లక్షల నిరుపేద బీసీ కుటుంబాలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు. విద్య, ఉద్యోగాలు --- మాటల్లోనే? బీసీ విద్యార్థులకు స్పెషల్ సపోర్ట్ లేదు, స్కాలర్‌షిప్ బకాయిలు (సుమారు రూ.15,000 కోట్లు అని చెబుతున్నారు) చెల్లించలేదు, వేరే రాష్ట్రాల్లో చదివితే ట్యూషన్ ఫీ చెల్లింపు లేదు, ఉద్యోగ రిక్రూట్‌మెంట్‌లో 42% రిజర్వేషన్ అమలు లేదు, స్వయం ఉపాధికి కార్పొరేషన్లకు తగిన కేటాయింపులు లేవు విద్య లేకుండా, ఉద్యోగం లేకుండా, ఆర్థిక సహాయం లేకుండా బీసీలు ఎలా ఎదుగుతారు అని ప్రశ్నించారు. నిజంగా చెప్పాలంటే మాటల్లో అంబేద్కర్ చేతల్లో బీసీలు కనిపించరు, 78 ఏళ్లుగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు మోసం చేస్తున్నాయన్నారు. బీసీలు మేల్కొని, ఐక్యంగా పోరాడకపోతే ఈ మోసాలు ఎప్పటికీ ఆగవు అని అన్నారు.
ఈ బడ్జెట్ బీసీ మెజారిటీ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదు --- ఇది కొందరికి మాత్రమే అవకాశాలు ఇచ్చే బడ్జెట్ అవుతుందని విమర్శించారు.

# ప్రజా పాలన ప్రభుత్వం బడ్జెట్‌లో బడుగులకు పెద్దపీట

● అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ● ఇది ప్రజా సంక్షేమ బడ్జెట్ ● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కు 2025-26 బడ్జెట్ కంటే అదనంగా దాదాపు వెయ్యి కోట్లు ప్రతిపాదించి ఈసారి 2026-27 బడ్జెట్ లో 12511 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం రాగానే 48 గంటల్లో ఆర్టీసీ మహిళలకు వచ్చిన బస్సు ప్రయాణం ప్రారంభించామని మహిళలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం బడ్జెట్ నిధులు కేటాయించిందన్నారు.2026-27 లో మహా లక్ష్మీ పథకం కింద 4305 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. పేదలు ,బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ లో కొత్త పథకాలు ప్రారంభించారని తెలిపారు.
2026-27వార్షిక బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నూతన పథకాలు
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం కొరకు సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి, ధనిక అని తేడా చూడకుండా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకుప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా అందించే విధంగా జూన్, 02, 2026 నుండి "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" ను ప్రారంభించబోతుంది. ఈ పథకానికి బడ్జెట్ లో రూ.4,000 కోట్లు ప్రతిపాదించారు. చాలా సంవత్సరాలు ఎదురు చూస్తున్న వృద్ధులకు , వికలాంగులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. చేయూత పథకానికి అర్హులైన వారికి 2 లక్షల నూతన పెన్షన్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పథకం మొత్తానికి బడ్జెట్ లో రూ.14,861 కోట్లు ప్రతిపాదించారు. కొత్త పెన్షన్లు ప్రకటించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులకు వికలాంగులకు తదితరులు ఎంతో లబ్ధి చేకురుతుందని పొన్నం ప్రభాకర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎంపిక చేసిన ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, డిజిటల్ సదుపాయాలు, ప్రత్యేక రవాణా వ్యవస్థలతో అన్ని వనరులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు గా మార్పు చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారు. ఈ స్కూళ్లలో ప్రీ ప్రైమరీ నుండి 12 వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు విద్య అందించబడుతుందనీ ఈ పథకం మొత్తానికి బడ్జెట్ లో రూ.500 కోట్లు ప్రతిపాదించడం అభినందనీయమని జపాలన ప్రభుత్వం విద్య కు ప్రాధాన్యత కల్పిస్తుందని పేర్కొన్నారు.
2026--27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించబోతుందని. ఈ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు మరియు మిగతా మూడు రోజులు రాగి జావ అందించనున్నారు. ఈ పథకం మొత్తానికి బడ్జెట్ లో రూ.800 కోట్లు ప్రతిపాదించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ అభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ పథకం మొత్తానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు ప్రతిపాదించారూ. ఉద్యోగస్తులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ దాదాపు 23 లక్షల 51 వేల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తాం. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 421 ఎంపానెల్ ప్రయివేట్ ఆసుపత్రులలో 1,998 వ్యాధులకు ఈ పథకం



ద్వారా చికిత్సను పొందవచ్చు ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు అందించనుంది.ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు.. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే 1 కోటి 20 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుంది, 60 ఏండ్ల వరకు 10 లక్షల రూపాయాల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే 2కోట్ల రూపాయలు అదనపుకవరేజి లభించే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేశార ని ఈ పథకం 7 లక్షల 57 వేల ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వర్తిస్తుంది. ఈ రెండు పథకాల మొత్తానికి బడ్జెట్ లో రూ.1,056 కోట్లు ప్రతిపాదించారు.
రాష్ట్ర యువతకు వివిధ రంగాలలో తగిన నైపుణ్య శిక్షణను మరియు వారికి ఉపాధి లభించిన ఆయా దేశాలకు సంబంధించిన భాషా జ్ఞానంలో శిక్షణ ఇప్పించడం, వారికివీసా మార్గదర్శకత మరియు విదేశీ ప్రయాణానికి కావలసిన రక్షణను ఇచ్చి విదేశాలలో ఆరోగ్య సేవలు, హస్పిటాలిటీ, నిర్మాణపు పనులు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం "సి.ఎం.ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం"ను ప్రారంభిస్తున్నట్లూ ప్రభుత్వం ప్రకటించింది.




# బడ్జెట్‌లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

● టీ యూ డబ్ల్యూ జే ● సంక్షేమ నిధి ఊసే లేదు, ఇళ్ల స్థలాల ప్రస్తావనే లేదు ● హెల్త్ స్కీమ్ ముచ్చట అసలే లేదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఈ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి చూపించారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో కంటే తాము అధికంగా సంక్షేమం కోసం నిధులు కేటాస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్ లో జర్నలిస్టుల ఊసే లేదు అని,గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్తాని చెప్పి ప్రస్తుత బడ్జెట్ లో కూడా చిల్లి గవ్వ కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇళ్ల స్థలాల ప్రస్తావన చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని బట్టి చూస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను ఈ ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసిందా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ గా తాము భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్ పై తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టి యు డబ్ల్యూ జె కోశాధికారి యోగానంద్ లు సైతం పెదవి విరిచారు.

# తీవ్ర నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్

**ఎమ్మెల్సీ ఎల్. రమణ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు నిరుద్యోగులు, మహిళలు, వృద్ధుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. తెలంగాణ అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ శాసనమండలి సభ్యులు ఎల్. రమణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదు. ముదిరాజులు, మున్నూరు కాపులు, గొల్ల కుర్మలు, చేనేత మరియు గీత కార్మికులతో పాటు ఇతర బీసీ కులాలకు మొండిచేయి చూపింది" అని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రకటించిన 'ఆరు గ్యారెంటీలు' బడ్జెట్‌లో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హమని, వాటికి తగిన నిధుల కేటాయింపులు చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. గత బడ్జెట్‌లో రూ. 56 వేల కోట్లు కేటాయించి, ఈసారి దానిని రూ. 50 వేల కోట్లకు తగ్గించడం దారుణమని పేర్కొన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత రంగంపై కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన "నేతన్న బీమా", "నేతన్నకు చేయూత", "చేనేత మిత్ర", "నేతన్నలకు భరోసా" వంటి పథకాలు చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయని తెలిపారు. చేనేత కార్మికులకు రూ. 1 లక్ష వరకు రుణమాఫీ చేయడంతో పాటు పావలా వడ్డీకే రుణాలు అందించిన విషయం గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం చేనేత రుణమాఫీ పేరుతో అరకొర నిధులు విడుదల చేసి, మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేవలం పట్టణ ప్రాంత చేనేత కార్మికులకు మాత్రమే లబ్ధి చేకూర్చి, గ్రామీణ నేతన్నలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ కోసం ఇంకా రూ. 16 కోట్ల విడుదలకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ, నేటి వరకు నిధులు విడుదల కాలేదని తెలిపారు. అదేవిధంగా "నేతన్నలకు భరోసా" పథకం కింద జియో ట్యాగ్ చేసిన మగ్గాలపై పనిచేసే కార్మికులకు ఏటా రూ.18,000, అనుబంధ కార్మికులకు రూ.6,000 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినా, ఇప్పటికీ అమలు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేద వర్గాలకు, చేనేత కార్మికులకు, బీసీలకు న్యాయం చేయకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని శ్రీ ఎల్. రమణ గారు హెచ్చరించారు.

# బీసీలకు న్యాయం చేయని బడ్జెట్

● గుజ్జ సత్యం ఆగ్రహం ● 3 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు న్యాయం ఎక్కడ? ● బీసీల అభివృద్ధి లేకుండా రాష్ట్ర అభివృద్ధి అసంభవం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన రూ.3,24,234 కోట్ల తెలంగాణ బడ్జెట్ 2026--27 బీసీ సమాజాన్ని తీవ్రంగా నిరాశపరిచిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బీసీ జేఏసీ కో-ఆర్డినేటర్ గుజ్జ సత్యం విమర్శించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో మెజారిటీ అయిన బీసీలకు బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని పేర్కొన్నారు.ప్రభుత్వ కుల సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు సుమారు 56% జనాభా ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో వారి అభివృద్ధికి కేటాయించిన నిధులు అత్యంత తక్కువగా ఉన్నాయని గుజ్జ సత్యం తెలిపారు.
రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం 3.85% మాత్రమే
ఈ ఏడాది బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖకు కేటాయింపు రూ 12,511 కోట్లు మాత్రమే, అంటే మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.85% మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది రూ 11,405 కోట్లు కేటాయించినప్పటికీ, జనాభా ప్రాతిపదికన చూస్తే ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవని గుజ్జ సత్యం విమర్శించారు.కే టాయించిన నిధులు కూడా పూర్తిగా ఖర్చు కావడం లేదుబడ్జెట్‌లో కేటాయించిన నిధులు కూడా పూర్తిగా ఖర్చు చేయకపోవడం మరింత ఆందోళనకరమని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాల గణాంకాలు దీనికి ఉదాహరణ అని వివరించారు.2024--25: కేటాయింపు రూ 9,200 కోట్లు ? ఖర్చు రూ 2,080 కోట్లు మాత్రమే
2025--26: కేటాయింపు రూ 11,400 కోట్లు ? ఖర్చు సుమారు రూ 3,000 కోట్లు మాత్రమే ఈ పరిస్థితి చూస్తే 2026--27 బడ్జెట్‌లో కూడా అదే పరిస్థితి పునరావృతమవుతుందనే అనుమానం ఉందని ఆయన పేర్కొన్నారు.



# ఆధ్యాత్మిక చింతన - ఆనందాల ప్రతీక

# రంజాన్

**ప్రతి మతంలో కొన్ని ఆచార వ్యవహారాలు ఉంటాయి. ఈ ఆచార వ్యవహారాలకు ఆ మతగ్రంథం ప్రామాణికం అవుతుంది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు పవిత్ర మూల గ్రంథం ఖురాన్! ఈ గ్రంథమే వారికి మార్గదర్శకం. ఇంతటి పవిత్ర గ్రంథం ఆవిష్కృతమైన సందర్భంగానే ముస్లిం సోదరులు రంజాన్ పండుగగా జరుపుకుంటారు. నెల రోజులపాటు కఠిన ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నిష్టగా గడిచిన తర్వాత నెలవంక దర్శనంతో రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ విశిష్టత ఏమిటి? రంజాన్ ఎలా జరుపుకోవాలి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.**

రంజాన్ పర్వదినం అంటే శుభవేళ, ఉత్సవ సమయం అని అర్థం. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి. అన్ని మతాల పండుగల వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామిక్ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' ముస్లింల పవిత్ర గ్రంథం ఈ మాసంలో అవిర్భవించిదని ముస్లిం ప్రవక్తలు చెబుతుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని అంటారు. ముస్లింలు పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే రంజాన్ పండుగ. దీనిని ఈద్-ఉల్-ఫితర్ అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ. ముస్లింలు ఉపవాసం ఉండడానికి వీల్లేని షవ్వల్ మాసంలో మొదటి రోజు, అంతేకాక ఏకైక రోజు కూడా. ఈద్ షవ్వల్ మాసం తొలిరోజు అవుతుంది.

## మత గ్రంథం మూలాధారం



ప్రతి మతంలో కొన్ని ఆచారవ్యవహారాలు ఉంటాయి. వాటి అమలుకు సంబంధించి మత గ్రంథం మూలాధారం అవుతుంది. అలాగే ప్రపంచంలోని ముస్లింలందరికీ పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైంది. తమ జీవనాన్ని నిర్దేశించే ఈ ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే రంజాన్. ఈ రోజును ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

రంజాన్మాసంలో . మంచిపనులతో అల్లాను మెప్పించేందుకు ప్రయత్నిస్తారు. ఎలాంటి చెడు తలపులూ మనసులోకి కూడా రానివ్వకూడదని నమ్ముతారు. కల్మా తయ్యిబా చదవటం, పాపాల గురించి పశ్చాత్తాపం, స్వర్గప్రాప్తి కావాలనే కోరిక, నరకాగ్ని నుంచి కాపాడమనే విన్నపం చేస్తూ అల్లాను వేడుకుంటారు. పవిత్ర ఖురాన్ పఠనం ఏడాది పొడుగునా చేసేదే అయినా రంజాన్ మాసంలో మరింత భక్తిశ్రద్ధలతో పఠిస్తారు. అలాగే ఈమాన్ (విశ్వాసం), నమాజ్, రోజా (ఉపవాసం), జకాత్, హజ్ యాత్ర ఈ నెలలో తప్పనిసరిగా పాటిస్తారు.

**ఈమాన్ :** 'లాయిలాహ ఇల్లల్లాహ్, ముహమ్మద్ రసూల్ అల్లాహ్' (అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు, ముహమ్మద్ స.అ.స. ఆయన ప్రవక్త) అని విశ్వసించడమే ఈమాన్. సృష్టిలోని సకల చరాచర జీవులు, నిర్జీవులు, లోకంలోని అన్నింటికీ అధిపతి అల్లాహ్ ఒకడే, ఆయన పంపిన ప్రవక్త ముహమ్మద్ (స.అ.స) అని ముస్లింలంతా నమ్ముతారు.

**నమాజ్ :** ముస్లింలంతా ఆడ-మగ, పెద్ద-చిన్న అనే భేదాలు లేకుండా ప్రతిరోజూ ఐదు పూటలా నమాజ్ చేయాలనేది ఇస్లాం ఆదేశం. ఇక రంజాన్మాసంలో ఉపవాసదీక్ష పాటించేవారు విధిగా ఐదుపూటలా నమాజ్ చదువుతారు. దీనితో పాటు ప్రత్యేకంగా రాత్రిపూట తరావీ నమాజ్లకూ హాజరవుతారు. మూడు రోజుల నుంచి ముప్పై రోజుల పాటు కొనసాగే తరావీ నమాజ్లలో ఖురాన్లోని మొత్తం 30 పర్వాలనూ మసీదుల ఇమాంలు చదివిస్తారు.

**ఉపవాసం:** రంజాన్ మాసంలో ఆరోగ్యంగా ఉన్న ముస్లింలంతా కఠోర ఉపవాసం ఉండాలని ఇస్లాం బోధిస్తుంది. ఈ నియమాన్ని అనుసరించి తెల్లవారుజామున సహర్ చేసి సూర్యాస్తమయం వరకు సుమారు 14 గంటలపాటు పచ్చి మంచి నీళ్లు కూడా తాగకుండా ఉపవాసం పాటిస్తారు. సూర్యాస్తమయం వేళ ఇఫ్తార్ సమయంలో ఉపవాసం విరమిస్తారు. సూర్యుడి గమనాన్ని బట్టి వివిధ దేశాల్లో ఉపవాస సమయాలు మారతాయి.:

**జకాత్ :** ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతభాగాన్ని పేదలకోసం ఖర్చుచేయడాన్ని జకాత్ అంటారు. రంజాన్మాసంలో ముస్లింలు తమ ఆదాయంలో రెండున్నర శాతం ధనాన్ని తప్పనిసరిగా పేదలకోసం ఖర్చుపెట్టాలని చెబుతుంది ఖురాన్. అలా సమకూరిన ధనంతో ఆయా సంస్థలు పేదలకు ఆహారం, దుస్తులు, విద్య, వైద్యం అందిస్తాయి. నిరుపేదలు సైతం రంజాన్ పండుగను జరుపుకునేందుకు జకాత్ ఉపయోగపడుతుంది.

**హజ్ :** ఇక మక్కా యాత్రను ముస్లిం సోదరులు పరమ పవిత్రంగా భావిస్తారు. సౌదీ అరేబియాలోని మక్కాను దర్శించుకోవాలని ఇస్లాం బోధిస్తుంది. ఈ మాసంలో చాలామంది మక్కాను సందర్శించి ఉమ్రా చేస్తారు. రంజాన్ నెలలో మక్కాయాత్ర చేస్తున్నవారు కూడా నమాజ్, ఖురాన్ పఠనం, అవకాశం ఉన్నంత మేరకు దానధర్మాలు చేస్తారు.

చాంద్రమాన హిజ్రీ నెల తేదీలు స్థానికంగా చంద్రోదయంపై ఆధారపడివుండడంతో, స్థానిక మతాధిపతులు నెలవంక కనిపించడంపై ఈ పండుగను ప్రకటిస్తారు. దాంతో ఈద్-ఉల్-ఫితర్ ప్రాంతాలవారీగా వేర్వేరు రోజుల్లో జరుపుకుంటారు. మన దేశంలో ఈ సంవత్సరం ఈద్-ఉల్-ఫితర్ ఏప్రిల్ 11 , గురువారం జరుపుకుంటున్నారు. ఈద్-ఉల్-ఫితర్ నాడు ప్రత్యేకమైన సలాత్ (ఇస్లామీయ ప్రార్థన) చేస్తారు. సాధారణంగా బహిరంగ స్థలంలో కానీ, భారీ హాలులో కానీ ఈ ప్రార్థన చేస్తారు. ఈ ప్రార్థనను కేవలం సమూహంగానే (జమాత్) చేస్తారు. అందరూ కలిసి అల్లా గొప్పదనాన్ని ఘనంగా కీర్తిస్తారు. ఈదుల్ ఫిత్ర్ పండుగ మానవుల్లో అత్యున్నత మానవీయ విలువలను, పరస్పర ప్రేమానురాగాలను పెంపొదిస్తుంది. పరోపకార గుణాన్ని, సహనం , త్యాగం, కరుణ, సానుభూతి భావాలను ... సమాజంలో సమానత్వం, సోదరభావం, సామరస్య వాతావరణాన్ని సూచిస్తుంది. విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుంది. అందరూ ఒకచోట గుమిగూడి రోజావ్రతం ఆచరించే మహాభాగ్యం కలగజేసి, మానవుల మార్గదర్శనం కోసం, సమాజంలో విలువల విస్తృతి కోసం పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరింప జేసినందుకు దైవానికి కృతజ్ఞతలు సమర్పించుకుంటూ నమాజ్ చేస్తారు. తరువాత ఇమామ్ ఖురాన్, హదీసుల వెలుగులో నైతిక, ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తారు.



### స్వర్గానికి తెరుచుకునే ద్వారాలు

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ నెలలో, ముస్లింలు 30 రోజుల పాటు ఉపవాస దీక్షలతో కొనసాగించి చివరగా నెలవంక దర్శనం అయిన మరుసటి రోజును రంజాన్ పండుగగా జరుపుకుంటారు. ముస్లిం సోదరులకు ఇది ప్రధాన పండుగ. రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భవించిందని విశ్వాసం. అందుకే ఈ మాసం వారికి అత్యంత పవిత్రమైనది. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసం నెల రోజులు నరక ద్వారాలు మూసి ఉంటాయని అంటారు. అందుకే ఈ మాసంలో మరణించిన వారు స్వర్గానికి చేరుకుంటారని విశ్వాసం.

### రంజాన్ ఎలా జరుపుకుంటారు?

రంజాన్ పండుగను ఈద్-ఉల్-ఫితర్ అని అంటారు. నెల రోజుల ఉపవాస దీక్షల తర్వాత తిరిగి నెల పొడుపు చంద్ర దర్శనం అయిన మరుసటి రోజు ఉదయం రంజాన్ పండుగ జరుపుకుంటారు. ఈ రోజు మసీదుల్లో ప్రత్యేక నమాజులు చేసిన తర్వాత ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహాభావం పెంపొందించుకొనుటకు 'అలయ్ బలయ్, ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకొంటారు.

### నోరూరించే మధుర పదార్థాలు

పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండుతారు. బంధు మిత్రులను కలుసుకోవడం ఈ రోజు ఆనవాయితీ. రంజాన్ పండుగ రోజు ప్రత్యేక వంటకాలు తయారు చేసి ఆత్మీయులతో కలిసి భోజనం చేయడంలోనే అసలైన సంతోషం ఉందని నమ్ముతారు.

### శనివారం రంజాన్ పండుగ

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగ తేదీ ఖరారైంది. ఇవాళ ఆకాశంలో శవ్వాల్ మాసపు నెలవంక ఎక్కడా కనిపించలేదు. దీనితో ముస్లింలు రేపు ఉపవాస ప్రక్రిను పూర్తి చేయనున్నారు. ఈ క్రమంలో ఎల్లుండి రంజాన్ పండుగను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకోనున్నట్లు రుహిత్-ఎ-హిలాల్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్తో పాటు ఢిల్లీ, లక్నో వంటి ప్రధాన నగరాల్లో ఇవాళ నెలవంక కనిపించలేదు. దీంతో రంజాన్ మాసం 30 రోజులు పూర్తి కానుంది. పండుగను పురస్కరించుకుని శనివారం ఉదయం 10 గంటలకు వివిధ ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఇక హైదరాబాద్లోని చారిత్రాత్మక మక్కా మసీదు, పబ్లిక్ గార్డెన్స్ ఈద్గా వద్ద భారీ ఎత్తున ప్రార్థనలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్రాఫిక్ ఆంక్షలు, భద్రతా చర్యలపై పోలీసులు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సౌదీ అరేబియా సహా పలు గల్ఫ్ దేశాల్లో రేపు రంజాన్ పండుగ జరుపుకుంటుండగా, భారత్లో మాత్రం నెలవంక కనిపించని కారణంగా శనివారం వేడుకలు జరగనున్నాయి. ఈ పండుగతో నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు ముగిసి, శవ్వాల్ మాసం ప్రారంభం కానుంది.

### సెలవు నేడు... పరీక్ష తేదీలోనూ మార్పు

శుక్రవారం నెలవంక కనిపించని కారణంగా వక్ఫ్ బోర్డు ముఖ్య కార్య నిర్వహణాధికారి విజ్ఞప్తి మేరకు రంజాన్ సాధారణ సెలవును 20వ తేది శుక్రవారానికి బదులు 21వ తేదీ శనివారానికి మార్చినట్టు ప్రభుత్వ కార్యదర్శి వెల్లడించారు. అదే విధంగా షాపులు, ఇతర ఎస్టాబ్లిష్మెంట్లకు సంబంధించి నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్ యాక్ట్ 1881కు అనుగుణంగా రంజాన్ సాధారణ సెలవును 20వ తేది శుక్రవారానికి బదులుగా 21వ తేది శనివారానికి మారుస్తూ జీఓఆర్టి సంఖ్య:613 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రంజాన్ సెలవు మార్పు కావడంతో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ కూడా మారింది. ఈ నెల 21వ తేదీన జరగాల్సిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేశారు. మట్నదట ఈ నెల 20వ తేదీ శుక్రవారం షెడ్యూల్ ప్రకారం జరగాలి. కానీ ఈనెల 20వ తేదీన రంజాన్ సెలవుగా నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ నెల 21వ తేదీ శనివారానికి మార్చారు. కానీ ప్రభుత్వం మార్చి 21ని సెలవు దినంగా మార్చడంతో పరీక్షలు అన్ని ముగిసిన తర్వాత.. ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించనున్నారు.

**వెంకటేశ్వరదాస్, సూర్య కల్చరల్ రిపోర్టర్**
**విశాఖపట్నం - 99892 65111**

## దానధర్మాలు

హిందూ మతంతో పాటు ఇతర మాటలు కూడా దానధర్మాలు చేయమని చెబుతుంది. అలాగే ఇస్లాం మతం కూడా దానధర్మాలకు విశేషమైన ప్రాధాన్యం ఇస్తుంది. దానిని అనుసరించి రంజాన్ పండుగ రోజు ముస్లిం సోదరులు విరివిగా దానధర్మాలు చేస్తారు. ఖురాన్ ప్రకారం రంజాన్ పండుగ రోజు చేసే దానధర్మాలు వలన నరకబాధలు ఉండవని స్వర్గలోక ప్రాప్తి ఉంటుందని విశ్వాసం. మానవతావాదం తో చూస్తే పండుగ పూట ఎవరూ పస్తులు ఉండకూడదని, అందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలనే ఒక సత్సంప్రదాయం కనిపిస్తుంది. సంపదను పెంచుకోవడం కాకుండా ఉన్నదాన్ని అందరితో కలిసి పంచుకోవడంలోనే ఆనందం ఉందన్న గొప్ప సందేశం రంజాన్ పండుగ మానవాళికి అందిస్తుంది. ఫిత్రా దానంలో రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్ని గానీ పంచిపెట్టాలి. ఈ దానం కుటుంబంలోని సభ్యులందరి తరపున పేదలకు అందజేయాలి. దీనివలన సర్వపాపాలు హరించబడి, పుణ్యం దక్కుతుందనే నమ్మకం ఉంది. దైవ ప్రవక్త ఫిత్రాధానాన్ని విధిగా నిర్ణయించడానికి కారణం - ఉపవాస వ్రత నియమాన్ని పాటించే సమయంలో హృదయంలో కలిగే చెడు తలంపులు, ఆలోచనలు, నోటినుంచి వెలువడే అసత్యాలు, పనికిమాలిన మాటలు వంటి పొరపాట్లు జరుగుతూ వుంటాయి. ఇలాంటి అనాలోచిత పొరపాట్లు అన్నీ ఫిత్రాదానం వల్ల క్షమించబడతాయి '






# ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే షాక్

**- స్టార్ ప్లేయర్లు దూరం- ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సీజన్‌కు దూరమే-**

**ఢిల్లీ క్యాపిటల్స్‌కు బ్రేక్ ఇవ్వనున్న ఆస్ట్రేలియా స్టార్ పేసర్- సన్ రైజర్స్ నుంచి తప్పుకున్న మరో ఇంగ్లీష్ ప్లేయర్**




క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 రసవత్తర పోరుకు సమయం దగ్గరపడింది. మార్చి 28 నుంచి పండగ మొదలుకావాల్సి ఉండగా, టోర్నీ ప్రారంభానికి ముందే పలు జట్లకు ఊహించని షాకులు తగులుతున్నాయి. తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని భావించిన స్టార్ ప్లేయర్లు గాయాల బారిన పడి దూరం కావడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ వంటి జట్లు తమ ప్రధాన అస్త్రాలను కోల్పోయి ఇప్పుడు ప్రత్యామ్నాయాల వేటలో పడ్డాయి. సీజన్ ఆరంభానికి ముందే ఐపీఎల్ గ్లామర్‌ను తగ్గించేలా వం-సగా ఆటగాళ్లు తప్పుకుంటున్న ఈ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**రాజస్థాన్ రాయల్స్‌కు కోలుకోలేని దెబ్బ :** రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సీజన్ మొదలవ్వక ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ట్రేడ్ ద్వారా రాజస్థాన్‌లోకి వచ్చిన ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ సామ్ కరన్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే అవకాశం ఉంది. మార్చి 5న భారత్ తో జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ తర్వాత ఆయన ఎటువంటి మ్యాచ్ ఆడలేదు. కరన్ లేకపోవడం వల్ల ఆల్ రౌండర్ల విభాగంలో రాజస్థాన్ బలహీనపడనుంది. ప్రస్తుతం ఆ జట్టులో రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా వంటి ఆల్ రౌండర్లు ఉన్నప్పటికీ, కరన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం రాయల్స్ తీవ్రంగా అన్వేషిస్తోంది.

**రాజస్థాన్ కెప్టెన్సీలో మార్పు:** ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సరికొత్త సారథి రాబోతున్నాడు. యువ ఆటగాడు రియాన్ పరాగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ జట్టును నడిపించనున్నాడు. మార్చి 30న గౌహతి వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే పోరుతో రాజస్థాన్ తన ఆటను ప్రారంభించనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 4న అహ్మదాబాద్ లో గుజరాత్‌తో, ఏప్రిల్ 7, 10 తేదీల్లో గౌహతిలోనే ముంబై, బెంగళూరు జట్లతో తలపడనుంది. సామ్ కరన్ లేని లోటును రియాన్ పరాగ్ తన కెప్టెన్సీలో ఎలా అధిగమిస్తాడో చూడాలి.

**ఢిల్లీ క్యాపిటల్స్‌కు మిచెల్ స్టార్క్ షాక్ :** ల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా తన ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ సేవలను ఆరంభ మ్యాచుల్లో కోల్పోనుంది. గతేడాది వేలంలో రూ. 11.75 కోట్లకు ఢిల్లీ సొంతం చేసుకున్న ఈ ఆసీస్ స్పీడ్ గన్, టోర్నీ మొదట్లో అందు బాటులో ఉండడు. రాబోయే అంతర్జాతీయ షెడ్యూల్ దృష్టిలో ఉంచుకుని స్టార్క్ కు విశ్రాంతి అవసరమని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. పవర్ ప్లే ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట అయిన స్టార్క్ లేకపోవడం వల్ల ఢిల్లీ బౌలింగ్ విభాగంలో పట్టు కోల్పోయే ప్రమాదం ఉంది. ఆయన మళ్లీ ఎప్పుడు జట్టులో చేరుతాడనేది రాబోయే వారాల్లో రిటర్న్ టు ప్లే ప్రోటోకాల్స్ బట్టి తెలుస్తుంది.

**సన్ రైజర్స్ హైదరాబాద్‌కు వరుస కష్టాలు :** సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పరిస్థితి కూడా ఏమీ బాగోలేదు. ఆ జట్టు ఆల్ రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ పాదానికి గాయం కావడంతో ఐపీఎల్ 2026 నుంచి పూర్తిగా తప్పుకున్నాడు. రూ. 3 కోట్లకు కొనుగోలు చేసిన ఎడ్వర్డ్స్, తన ఐపీఎల్ అరంగేట్రం కోసం ఇంకా వేచి చూడాల్సిందే. బిగ్ బాష్ లీగ్‌లో 19 వికెట్లు తీసి మంచి ఫామ్‌లో ఉన్న ఎడ్వర్డ్స్ దూరం కావడం ఎస్ఆర్‌హెచ్‌కు పెద్ద లోటే. ఇప్పటికే కమిన్స్ గాయం వల్ల ఆందోళనలో ఉన్న హైదరాబాద్ కు ఇది అదనపు భారం.

**ఇషాన్ కిషన్ చేతికి హైదరాబాద్ పగ్గాలు :** సన్ రైజర్స్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి కారణంగా సీజన్ ఆరంభ మ్యాచులకు దూరం కావడంతో, ఇషాన్ కిషన్ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. కమిన్స్ కోలుకునే వరకు ఇషాన్ నాయకత్వంలోనే హైదరాబాద్ బరిలోకి దిగనుంది. మార్చి 28న బెంగళూరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో జరిగే తొలి మ్యాచ్ లోనే ఇషాన్ తన కెప్టెన్సీ సత్తాను నిరూపించుకోవాల్సి ఉంది. కొత్త కెప్టెన్, కీలక బౌలర్ల గైర్హాజరీలో సన్ రైజర్స్ ప్రయాణం ఎలా సాగుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

కేవలం స్టార్క్, కమిన్స్ మాత్రమే కాకుండా జోష్ హేజిల్‌వుడ్, నాథన్ ఎల్లిస్ వంటి ఇతర ఆస్ట్రేలియా పేసర్లు కూడా గాయాల కారణంగా ఆరంభ మ్యాచులకు దూరం కానున్నారు. హేజిల్‌వుడ్ ఆర్‌సీబీకి, కమిన్స్ ఎస్ఆర్‌హెచ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాన పేసర్లందరూ ఒకేసారి గాయాల బారిన పడటం, విశ్రాంతి తీసుకోవడం వల్ల ఆయా జట్ల బౌలింగ్ విభాగాలు బలహీనమయ్యాయి. ఈ కీలక బౌలర్లు లేని సమయంలో దేశీయ బౌలర్లు ఎంతవరకు రాణిస్తారో చూడాలి.

### స్ ఐపీఎల్ 2026 సన్నాహాల మధ్య

## టీమిండియా కొత్త టీ20 సిరీస్ ప్రకటన




టీమిండియా క్రికెటర్స్ ప్రస్తుతం ఐపీఎల్ 2026 సీజన్ కోసం పూర్తిగా సన్నద్ధమవుతున్నారు. అయితే ఈ హడావిడి మధ్యలో ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్ కు తోడుగా కొత్తగా మరో సిరీస్ విష్యం బయటకు వచ్చింది. తాజాగా టీమిండియా ఐర్లాండ్ తో ఆడబోయే కొత్త టీ20 సిరీస్‌కు సంబంధించి ప్రకటన వెలువడింది. ఈ సిరీస్‌లో భాగంగా భారత జట్టు మూడు మ్యాచ్‌ల ౨20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్ జూన్ నెల చివరి వారంలో జరగనుండగా, ఖచ్చితమైన తేదీలను త్వరలో బీసీసీఐ ప్రకటించనుంది. ముఖ్యంగా ఈ సిరీస్ ఇంగ్లండ్ పర్యటనకు ముందు జరగడం వల్ల టీమిండియాకు మంచి ప్రాక్టీస్ కానుంది.

ఈ సిరీస్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు ఐర్లాండ్ ను ఎదుర్కొననుంది. ఇప్పటివరకు ఐర్లాండ్‌లో టీమిండియా 6 టీ20 మ్యాచ్ లు ఆడి అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మొత్తంగా చూస్తే భారత్, ఐర్లాండ్‌పై ఆడిన 8 మ్యాచ్ లలోనూ గెలిచింది. ఈ మ్యాచ్‌లు చాలా వరకు డబ్లిన్ లోని మలహైడ్ వేదికగా జరిగాయి. ఐర్లాండ్ సిరీస్ ముగిసిన వెంటనే భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ జూలై 1 నుంచి టీ20 సిరీస్ ప్రారంభమవుతుంది. మొత్తం 5 మ్యాచ్‌లు జూలై 1, 4, 7, 9, 11 తేదీల్లో జరగనున్నాయి. అనంతరం వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. మొదటి వన్డే జూలై 14న, రెండోది 16న, మూడోది 19న నిర్వహించనున్నారు.

# భారత్‌లో 2028 ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్



ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యమివ్వనున్న భారత్- ఖరారు చేసిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ 2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. పోలాండ్‌లోని టోరూన్ నగరంలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2028 సంవత్సరానికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులను భారత్‌కు అప్పగించామని వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ అదిల్లే సుమరివాలా ప్రకటించారు.

**ఈ ఏడాది పోలాండ్ వేదికగా మెగా ఈవెంట్**

ఈ ఏడాదికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోలాండ్ నగరంలో మార్చి 20-22 వరకు జరగనుంది. ఈ ఈవెంట్ ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ 2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇచ్చే బాధ్యతకు భారత్‌కు అప్పగించింది. ఈ క్రమంలో ఈ మెగా ఈవెంట్ ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని కళింగ ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగనుంది. కాగా, 2028 ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కోసం తమ బిడ్‌ను ఈ ఏడాది ప్రారంభంలోనే భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) వేసింది. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యుల బృందం ఈ ఏడాది జనవరిలో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో ఉన్న అత్యాధునిక ఇండోర్ సదుపాయాన్ని పరిశీలించింది. ఈ క్రమంలో తాజా నిర్ణయం వెలువడింది.

**హర్షం వ్యక్తం చేసిన ఏఎఫ్ఐ అధ్యక్షుడు సగూ**

కాగా, 2028లో జరగబోయే ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంపై ఏఎఫ్ఐ అధ్యక్షుడు బహదూర్ సింగ్ సగూ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుతోందనడానికి ఈ పరిణామం ఒక సూచిక అని పేర్కొన్నారు. "ప్రపంచ అథ్లెటిక్స్ 2028 ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌ను నిర్వహించే బాధ్యతను భారత్‌కు అప్పగించింది. ఇది భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుదలకు నిదర్శనం. ప్రముఖ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరుసగా ఒలింపిక్, ప్రపంచ పతకాలు గెలిచినప్పటి నుంచి భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది." అని బహదూర్ సింగ్ సగూ వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి న్యూజిలాండ్ కూడా గతంలో ఆసక్తిని వ్యక్తం చేసింది. అయినప్పటికీ 2028లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించే అవకాశం భారత్‌కు దక్కింది. భారత్ పోటీలో ఉన్నందున ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే నిర్ణయం తీసుకున్నప్పుడు తమను లోపలికి అనుమతించలేదన్నారు సాంకేతిక కమిటీ ఛైర్మన్, ఏఎఫ్ఐ మాజీ కార్యదర్శి రవీందర్ చౌదరి. ఆ తర్వాత ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని భారత్‌కు ఇచ్చినట్లు వరల్డ్ అథ్లెటిక్స్ కౌన్సిల్స్ ప్రకటించిందని తెలిపారు.

**3రోజులపాటు ఈవెంట్లు**

ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్‌లో సాధారణంగా మూడు రోజుల పాటు 26 ఈవెంట్‌లు (పురుషులకు, మహిళలకు చెరో 13) జరుగుతాయి. పోలాండ్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌లో 4ఇ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేను మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఆ 13 ఈవెంట్లలో 60 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500మీటర్లు, 3000 మీటర్లు, 60 మీటర్లు హర్డిల్స్, 4ఇ400 మీటర్లు రిలే, హై జంప్, పోల్ వాల్ట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, హెప్టాథ్లాన్ (మహిళలకు పెంటాథ్లాన్) ఉన్నాయి.

భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో 2024లో ప్రారంభమైంది. అక్కడి అత్యాధునిక ఇండోర్ ఫెసిలిటీలో 2028 ఏషియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ కూడా బిడ్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఏషియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు చెందిన ఇద్దరు సభ్యుల ప్రతినిధి బృందం ఈ ఏడాది కళింగ స్టేడియం కాంప్లెక్స్‌ను పరిశీలించింది. కాగా, భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలోని ఇండోర్ ఫెసిలిటీలో మార్చి 24-25 వరకు తొలి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది.

ఈ ఇండోర్ అథ్లెటిక్స్ సెంటర్‌లో 200 మీటర్ల సింథటిక్ ట్రాక్, 80 మీటర్లు ప్లస్ 20 మీటర్ల రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, పోల్ వాల్ట్, షాట్ పుట్ కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయి. పూర్తికాల కోచింగ్ తీసుకుంటున్న వారి కోసం ఈ ఫెసిలిటీలో 60 ట్విన్ షేరింగ్ రూమ్స్ ఉన్నాయి. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలన్న దేశ ఆకాంక్షకు అనుగుణంగా, భారత్ అనేక ప్రతిష్టాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ ఈవెంట్‌ల కోసం బిడ్లు దాఖలు చేసింది. అహ్మదాబాద్‌లో జరగనున్న 2028 ప్రపంచ అండర్-20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌తో పాటు 2031 ప్రపంచ (సీనియర్) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ కోసం కూడా భారత్ బిడ్ దాఖలు చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ 2030లో జరగబోయే కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది.

### సంజు విషయంలో

## గంభీర్ మాటే నిజమైంది

**కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్**



అవకాశాల కోసం ఎదురుచూస్తున్నప్పుడు భారత క్రికెటర్ సంజు శాంసన్‌కు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మద్దతుగా నిలిచారు. టీమ్ఇండియా మేనేజ్‌మెంట్‌పై విమర్శలూ చేశారు. టీ20 ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన సంజుశాంసన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సంజుశాంసన్ గురించి ఆసక్తికర విషయాలను శశిథరూర్ వెల్లడించారు. సంజుకు 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడే తనని కలిశానని.. అప్పుడే 'మరో ధోని'గా అభివర్ణించినట్లు గుర్తుచేశాడు. ఇటీవల ఇదే మాటను ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు చెబితే.. సంజుశాంసన్ ఒకేఒక్కడుగా నిలుస్తాడని అన్నాడు. ఇప్పుడా మాటలు గుర్తుచేసుకుంటే నిజమేనని అనిపిస్తోందని థరూర్ వెల్లడించారు.

**ఐపీఎల్‌కు మూడో ర్యాంకు.. డబ్ల్యూసీఏపై తీవ్ర విమర్శలు**

"ఓ రకంగా నేను సంజు విషయంలో మామయ్యలా వ్యవహరించానని అనుకుంటా. అతడికి 14 ఏళ్లు ఉన్నప్పుడే నేను కలిశా. అప్పట్నుంచే చాలా ప్రోత్సహించా. అలా చెప్పేందుకు నేనేమీ క్రికెట్‌కు గొప్ప అభిమానిని కాదు కానీ.. పద్నాలుగేళ్ల వయసులోనే సంజు ఏదో సాధిస్తాడని భావించా. మరో ధోని అవుతాడని ఊహించా. అతడికీ అదే మాట చెప్పా. కొన్నేళ్ల తర్వాత ఇదే మాటలను నా మిత్రుడు గౌతమ్ గంభీర్ వద్ద గుర్తుచేసినప్పుడు.. 'సంజు మరెవరికీ ప్రతిరూపం కావాల్సిన అవసరం లేదు. అతడిని అతడిలానే ఉండనిద్దాం. 'సంజు శాంసన్'లా ప్రత్యేకంగా నిలుస్తాడు' అని అన్నాడు. ఇప్పుడు అదే జరిగింది. ప్రశాంతంగా కేవలం ఆట పైనే దృష్టిపెట్టే సంజుశాంసన్‌కు ముున్ముందూ మరిన్ని అవకాశాలు ఇవ్వాలి. తప్పకుండా వన్డేల్లోనూ ఆడించాలి. అతడి గత చివరి వన్డేలో సెంచరీ చేశాడు. ఆ తర్వాత అతడిని తప్పించారు" అని శశిథరూర్ వెల్లడించారు.

### ఐపీఎల్ ప్రారంభ సీజన్‌లో

## షాన్‌మార్ష్

**క్రిస్ గేల్ వరుసగా రెండు సీజన్లలో ఆరెంజ్ క్యాప్**

**డేవిడ్ వార్నర్ ఈ అవార్డును మూడు సార్లు గెలిచి ప్రత్యేక రికార్డు..**




ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెట్ లీగ్ ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభానికి రంగం సిద్ధమైంది. మార్చి 28న తొలి మ్యాచ్ తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఐపీఎల్ లీగ్ ద్వారా అనేక మంది ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఇకపోతే ఈ టోర్నీ చరిత్రలో చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడికి "ఆరెంజ్ క్యాప్" అందిస్తారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్ వంటి స్టార్ బ్యాట్స్‌మెన్ భారీగా పరుగులు చేసినప్పటికీ.. ఈ అవార్డును అత్యధికసార్లు గెలిచిన ఆటగాడు మాత్రం వేరే ఉన్నారు. అతడు మరెవరో కాదు ఆస్ట్రేలియా బ్యాట్సుమెన్ "డేవిడ్ వార్నర్".ఐపీఎల్ తొలి సీజన్ (2008)లో షాన్ మార్ష్ 616 పరుగులతో మొదటి ఆరెంజ్ క్యాప్ గెలిచాడు. 2009లో మాథ్యూ హెడెన్ 572 పరుగులతో ఈ అవార్డును దక్కించుకున్నాడు. 2010లో సచిన్ టెండూల్కర్ 618 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సాధించాడు.ఆ తర్వాత 2011, 2012 సీజన్లలో క్రిస్ గేల్ వరుసగా 608, 733 పరుగులతో రెండు సార్లు గెలిచి కొత్త రికార్డు సృష్టించాడు. ఆపై 2013లో మైఖేల్ హస్సి 733 పరుగులతో టాప్ లో నిలిచాడు. 2014లో రాబిన్ ఉతప్ప 660 పరుగులతో ఆరెంజ్ క్యాప్ గెలిచాడు. ఇక 2015లో డేవిడ్ వార్నర్ మొదటిసారి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నారు. ఆ తర్వాత 2016లో విరాట్ కోహ్లీ 973 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగుల రికార్డు సృష్టించాడు. ఈ రికార్డు ఇప్పటికీ ఎవరూ చెరిపివేయలేకపోయారు. 2017లో మళ్లీ డేవిడ్ వార్నర్ 641 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సాధించాడు. 2018లో కేన్ విలియంసన్ 735 పరుగులతో టాప్‌లో నిలిచాడు. 2019లో మరోసారి వార్నర్ 692 పరుగులతో మరోసారి ఆరెంజ్ క్యాప్ గెలిచి ముచ్చటగా మూడు సార్లు ఈ అవార్డును గెలిచిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు.

## 23 ఏళ్లుగా బీసీసీఐ విస్మరించింది..



బీసీసీఐపై టీమ్ఇండియా మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ తీవ్ర ఆరోపణలు చేశారు. బీసీసీఐ కామెంటేటర్ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వరుసగా పోస్టులు పెట్టిన ఆయన.. 23 ఏళ్లుగా బీసీసీఐ తనను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. తన పాత్రను పరిమితం చేసేలా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాడ్‌కాస్టింగ్‌తో సుదీర్ఘ సంబంధాలు ఉన్నప్పటికీ.. ఒక్కసారి కూడా తనకు కీలక బాధ్యతలు అప్పగించలేదన్నారు."నేను బీసీసీఐ కామెంటేటర్ బాధ్యతలకు రాజీనామా చేస్తున్నా. గత 23 ఏళ్లుగా నన్ను పెద్ద మ్యాచులకు టాస్ వేయడం, అవార్డు ప్రజెంటేషన్ వంటి వాటికి వినియోగించలేదు. నా తర్వాత వచ్చిన వారికి కూడా అవకాశాలు వస్తున్నాయి. రవిశాస్త్రి కోచ్‌గా ఉన్నప్పుడూ కొత్త వాళ్లతోనే పిచ్ రిపోర్ట్ ప్రజెంటేషన్ చేయించింది. నన్ను పక్కన పెట్టి.. అలా చేయడానికి కారణాలు ఏంటో అర్థం కావడం లేదు. అయితే, ఆత్మ గౌరవాన్ని త్యాగం చేసి ఎవరికీ దాసోహం కాలేను. అలా ఎప్పటికీ ఉండలేను. ఈ నిర్ణయం ఒక కథకు ఆరంభం మాత్రమే. సాధారణ ప్రజలు, క్రికెట్ అభిమానులు ప్రతి ఒక్కరూ షాక్ అవుతారని తెలుసు. అలాగే నన్ను ద్వేషించేవారు సంతోషిస్తున్నందుకు ఆనందంగా ఉంది. కనీసం నేను మంచి వాడినని భావించినవారికి ధన్యవాదాలు" అని వరుస పోస్టులతో లక్ష్మణ్ శివరామకృష్ణన్ విమర్శించారు. దీనిపై రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. 'వద్దు' అంటూ రిప్లయ్ ఇచ్చాడు.భారత్ ఆడే పెద్ద మ్యాచులకు ఎక్కువగా రవి శాస్త్రి, హర్షా భోగ్లే టాస్, ప్రజెంటేషన్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మిగతా వాటిని మరికొందరు కామెంటేటర్లు పనిచేస్తుంటారు. చాన్నాళ్లుగా ఇలాంటి బాధ్యతలు అప్పగించడంలో నిర్లక్ష్యానికి గురికావడంతో శివరామకృష్ణన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

